RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 || సంచిక : 08 || గుంటూరు || సోమవారం, మే 12, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# న్యాయం చేయండి సర్..

## ఆర్మీ జవాన్ ఆవేదనపై స్పందించిన సీఎం..

అన్నమయ్య జిల్లా జవాన్ మోహన్ సమస్యకు పరిష్కారం లభించింది. తన భూమిని కబ్జాచేశారంటూ జవాన్ మోహన్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీంతో ఆర్మీ జవాన్ మోహన్ సమస్యపై సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారా లోకేష్ జవాన్ మోహన్ తండ్రి బయప్పగారి కృష్ణప్పతో ఫోన్లో మాట్లాడారు. అలాగే జవాన్ మోహన్ భూమి సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాను చంద్రబాబు ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాలతో జవాన్ తండ్రి కృష్ణప్పతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా.. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చిట్టెమవారిపల్లెకు మోహన్ ఆర్మీలో పనిచేస్తున్నారు. అయితే మోహన్ కుటుంబానికి చెందిన భూమిని కొంతమంది కబ్జా చేశారు. తన భూమితో పాటుగా ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేశారని జవాన్ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను అభ్యర్తిస్తూ సోషల్ మీడియాలో వీడియో పోస్టు చేశారు. తన భూమి కబ్జా విషయమై అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని.. అన్ని పత్రాలు సరిగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని జవాన్ మోహన్ అందులో వాపోయారు. భూమిని కబ్జా చేశారంటూ ప్రశ్నించినందుకు తన కుటుంబసభ్యులపై దాడులు చేశారని.. పోలీసులను ఆశ్రయిస్తే వారు కూడా పట్టించుకోలేదంటూ జవాన్ మోహన్ వాపోయారు. చేసేదేమీ లేక హైకోర్టును ఆశ్రయించానని. కేసులో పిల్ వేసినప్పటికీ కబ్జా భూమిపై ఆక్రమణదారులు పెత్తనం చేస్తున్నారంటూ గోడు వెళ్లబోసుకున్నారు. జవాన్ మోహన్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లింది. దీంతో స్పందించిన నారా లోకేష్.. తన టీమ్ ఈ విషయంలో తగిన సహాయం చేస్తారని బదులిచ్చారు. తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కూడా జవాన్ సమస్యపై స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి నారా లోకేష్, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాలను ఆదేశించారు. దీంతో వారిద్దరూ జవాన్ తండ్రి కృష్ణప్పతో ఫోన్‌లో మాట్లాడారు. భూ కబ్జా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మరోవైపు దేశం కోసం పోరాడుతున్న జవాన్ భూమిని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలని వీడియో చూసిన నెటిజనం కామెంట్ చేస్తున్నారు.

# కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు




ఏపీలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. మే 8వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మే 15వ తేదీ నుంచి మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వీలు కల్పించనున్నారు. మరోవైపు కొత్త కార్డులతో పాటుగా.. పాత కార్డులు ఉన్నవారికి కూడా ఏపీ ప్రభుత్వం జూన్ నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు అందించనుంది. ఈ నేపథ్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల జారీపై ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం కీలక విషయాలు వెల్లడించారు. కొత్తగా జారీ చేయనున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఉచితంగానే ఇస్తామని తెలిపారు. అలాగే రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. రేషన్ కార్డు ఈకేవైసీ విషయంలో కొన్ని మినహాయింపులు ఉన్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏడాది లోపు పిల్లలకు, 80 ఏళ్లు దాటిన వృద్ధులు రేషన్ కార్డు ఈకేవైసీ నుంచి మినహాయింపు ఉంటుందని వివరించారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్తే పాత బియ్యం కార్డు స్థానంలో కొత్త కార్డు అందిస్తారని తెలిపారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో 72,519 మంది రైస్ కార్డ్ సేవలు వినియోగించుకున్నట్లు మంత్రి వివరించారు. కొత్త రేషన్ కార్డుల జారీతో పాటుగా మొత్తం ఆరు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని.. మే 15 నుంచి 95523 00009 నంబర్‌కు హాలో అని మెసేజ్ చేయడం ద్వారా కూడా ఇంటి నుంచే సేవలు పొందవచ్చని తెలిపారు. 2024 ఎన్నికల నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల జారీని నిలిపివేయాలని ఎన్నికల సంఘం గత ఏడాది మార్చిలో ఆదేశాలు జారీచేసిందన్న మంత్రి నాదెండ్ల మనోహర్.. ఆ తర్వాత ఈకేవైసీని తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించటంతో కొత్త రేషన్ కార్డుల జారీ ఆలస్యమైందన్నారు. అయితే ఇప్పటి వరకు 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయినట్లు మంత్రి తెలిపారు. ఒంటరిగా ఉన్న వారికి కూడా రేషన్ కార్డు ఇవ్వనున్నట్లు చెప్పారు. 50 ఏళ్లు దాటిన పెళ్లికాని వారు, భార్యాభర్తల్లో విడిపోయిన వారు, ఒంటరి వారు, అనాధాశ్రమంలో నివసించే వృద్ధులకు కూడా కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నట్లు వివరించారు. తొలిసారిగా లింగమార్పిడి చేయించుకున్న వారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్ అందుకుంటున్న కళాకారులు, కొండ ప్రాంతాల్లో నివసించే చెంచులు యానాదులు వంటి 12 కులాలకు చెందిన వారికి ప్రత్యేకంగా అంత్యోదయ అన్నయోజన కార్డులు అందించనున్నట్లు మంత్రి తెలిపారు, ఈ కార్డుల ద్వారా వారికి 35 కిలోల బియ్యం అందిస్తామని వివరించారు.

# సౌదీ అరేబియాలో ఘనంగా జరిగిన "ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు"

**"తెలుగు వారి ఆత్మగౌరవం"**
**తెలుగుజాతి ఐక్యతను ఆకాంక్షించిన తెలుగోడు !**
**తెలుగు వారి గోడు విని తీరాల్సిందే అని రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు !**
**మన, జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన కథా నాయకుడు, మహా నాయకుడు మన అన్న నందమూరి తారక రామారావు.**



హైదరాబాద్ : ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ వేడుకలు సౌదీ అరేబియాలో "సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య"ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నందమూరి తారకరామారావు గారి తనయులు శ్రీ నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్, ప్రముఖ సినీ నటి ప్రభ, నందమూరి బెనర్జీ, నందమూరి బిజిలి గారు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అతిథులను ఈ కార్యక్రమంలో శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య అధ్యక్షులు కోనేరు ఉమా మహేశ్వరరావు, మరియు ఈవెంట్ చైర్ కందిబేడల వరప్రసాద్,మరియు "సౌది అరేబియ తెలుగు సమాఖ్య" కార్య వర్గ సభ్యులు మరియు ఇతర తెలుగు సంస్థలు సహాయ సహకారాలతో మరియు తదితరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ – మన అన్నగారి శతజయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నాం. ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రతి దేశంలో జరుపుకుంటున్నాం. రాజకీయ, సినీ రంగాల్లో చెరగని ముద్ర వేశారు అన్నగారు. మనకు రాముడు, కృష్ణుడు తెలుసు, అలాగే శరవన శకం తెలుసు, శాలివాహన రాజులు తెలుసు. ఆ తర్వాత తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకునేది, గుండెల్లో పెట్టుకునేది ఎన్టీఆర్ నే. ఆయన తన సినిమాల ద్వారా మంచి సందేశాన్ని సమాజానికి అందించారు. ఎన్టీఆర్ గారు సినిమాల్లో నటించేవారు అనేకన్నా జీవించారు అని చెప్పడం కరెక్ట్. రాజకీయాల్లో ఆయన ఏం చెప్పారో అదే చేశారు. ప్రజా నాయకుడిగా మనసులు గెల్చుకున్నారు. అన్నారు నందమూరి బెనర్జీ మాట్లాడుతూ – ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. సినీరంగంలో ఎన్టీఆర్ ఖ్యాతిని మరో నటుడు అందుకోలేరు. ఆయన తను నటించే పాత్రల్లో జీవించేవారు. ఆ క్యారెక్టర్స్ ను అర్థం చేసుకునేవారు. ఒక్కో సినిమాలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి కూడా ప్రేక్షకుల్ని మెప్పించారు. మరో నటుడికి సాధ్యం కాని ఎన్నో ఘనతలు ఎన్టీఆర్ వెండితెరపై సుసాధ్యం చేశారు. అన్నారు. ప్రముఖ నటి ప్రభ మాట్లాడుతూ – ఎన్టీఆర్ హీరోయిన్ ను అయినంత మాత్రాన నాపై ఇంత ప్రేమ, గౌరవం చూపిస్తున్న ఎన్టీఆర్ అభిమానులు అందరికీ కృతజ్ఞతలు. టి.డి.జనార్ధన్ గారు నన్ను గుర్తుపెట్టుకుని ఈ కార్యక్రమానికి పిలిచారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. ఎన్టీఆర్ గారి జీవితంలోని ఎన్నో విశేషాలతో తారకరామం అనే పుస్తకం రాయడం అభినందనీయం. ఎన్టీఆర్ గారు నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రలతో ప్రేక్షకుల్లో మనసుల్లో చిరస్మరణీయులు అయ్యారు. ఆయన రాముడిగా, కృష్ణుడిగా, రావణాసురుడిగా, దుర్యోధనుడిగా..ఇలా ఎన్నెన్నో పౌరాణిక పాత్రలతో గుర్తుండిపోయారు. ఎన్టీఆర్ పిల్లలు కూడా ఆయన వారసత్వాన్ని ఘనంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

పురంధేశ్వరి గారు ఢిల్లీ రాజకీయాల్లో గొప్ప స్థాయిలో ఉండటం మనందరికీ గర్వకారణం. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. అన్నారు. ఎన్టీఆర్ తనయులు నందమూరి రామకృష్ణ ప్రసంగిస్తూ – మా నందమూరి కుటుంబంపై మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కడుపు నిండిపోతోంది. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఇతరులకు ధన్యవాదాలు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను దేశదేశాల్లో ముందుండి నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్‌కు కృతజ్ఞతలు. తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనది అన్నట్లు మన తెలుగు వారు ఏ దేశంలో ఉన్నా మన తెలుగు తేజం, తెలుగు గౌరవం, ప్రత్యేకత చాటుకుంటాం. ఎన్టీఆర్ గారు నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రల్లో అద్వితీయ నటన చూపించారు. ఆయన తను పోషించి ప్రతి పాత్రకు ఒక డిక్షనరీగా మారారు. అన్నారు. అలాంటి మహనీయుడు శ్రీ నందమూరి తారక రామా రావు గారి సినీ వజ్రోత్సవం ఖండ ఖండాంతరాలు దాటి సౌది అరేబియాలో నిర్వహించటం ఒక గొప్ప సంచలనం. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య అధ్యక్షులు శ్రీ కోనేరు ఉమా మహేశ్వర రావు గారి ఆధ్వర్యంలో, శ్రీ కందిబేడల వర ప్రసాద్ గారి శ్రీ కారం చుట్టిన ఈ కార్యక్రమానికి ఇతర కార్య వర్గ సభ్యులైన ,శ్రీ నాగ శేఖర్ చందగాని , శ్రీ శర్మ చివుకుల , శ్రీ. కె వి ఎన్ రాజు శ్రీ దిలీప్ నాట్యం , శ్రీ రోహిత్ నంద , శ్రీ కిషోర్ అద్దంకి , శ్రీ సలింషేఖ్ ,శ్రీ హరి కిషన్ ,శ్రీ ఎన్ వి బి కె కిషోర్ , శ్రీ మాజీద్ శ్రీ పాపారావు జుజ్జవరపు, శ్రీ శివ సిరిగిన , శ్రీ శ్రీనివాస్ గుబ్బాల , శ్రీ మనోహర్ ప్రసాద్ , శ్రీ విజయ్ కుమార్ సుంకవల్లి శ్రీమతి అనిత చెందగాని, శ్రీమతి రాజ్యలక్ష్మి , శ్రీమతి భ్రమర , శ్రీమతి శారద ,శ్రీమతి కాశ్మీరాసహకారంతో జయప్రదంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఆర్.ఐ.వింగ్ గ్లోబల్ నెట్వర్క్ వైస్ చైర్మన్ అశ్విన్ అట్లూరి పర్యవేక్షణలో ఘనంగా ఏర్పాట్లు జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు వేలాదిగా పాల్గొన్న వీక్షకులను అలరించాయి.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ధరకే నాణ్యమైన మందులు

### జనఔషధి కేంద్రాల ఏర్పాటు

నేటి కాలంలో వైద్యం ఎంత ఖర్చుతో కూడుకున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన సర్వీసులు లభించవు.. సిబ్బంది, మందుల కొరత ఉంటుంది. పైగా నాణ్యమైన మందులు లభించవు. ఈ సమస్యకు పరిష్కారం చూపించేందుకు రెడీ అవుతోంది ఏపీ ప్రభుత్వం. ఇకపై సర్కార్ ఆస్పత్రుల్లోనే తక్కువ ధరకే నాణ్యమైన మందులు ఇచ్చేందుకు రెడీ అవుతోంది. అందుకోసం అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో జన ఔషధి మెడికల్ షాపులు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకొచ్చే రోగుల ప్రయోజనార్థం నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ ధరలకే అందించడానికి అన్ని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఇందుకోసం జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇవి లాభాపేక్ష లేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఇవి నడుస్తాయని తెలిపారు. జీజీహెచ్‌లలో ప్రస్తుతం జనరిక్ మెడికల్ షాపుల నిర్వాహకులు కొన్ని సందర్భాల్లో 50 నుండి 600 శాతం మేరకు లాభాలతో ఈ మందుల్ని విక్రయిస్తున్నారు అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం 16 జీజీహెచ్‌లలో 23 ప్రైవేట్ జనరిక్ మెడిసిన్ స్టోర్లు ఉన్నాయని అయితే నంద్యాల జీజీహెచ్‌లో ఇలాంటి స్టోర్ లేదన్నారు సత్యకుమార్ యాదవ్. ప్రభుత్వాసుపత్రుల్లో జనరిక్ మందుల షాపుల్ని నిర్వహించడానికి లాభాపేక్షలేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపామన్నారు. అలానే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలను నిరోధించడం తప్పనిసరి అని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 23 జనరిక్ దుకాణాలను స్వయం సహాయక బృందాలు, ఇతర సంఘాలకు కేటాయించారు. అయితే ప్రైవేట్ వ్యక్తులు వాటిని భారీ లాభాలతో నడుపుతున్నట్లు తెలుస్తోందనిసత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. అంతేకాక కండరీ ఆసుపత్రుల్లో కూడా జన ఔషధి కేంద్రాలను ప్రవేశపెట్టాలని ఆయన ఆదేశించారు. 17 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో జన ఔషధి కేంద్రాల్ని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. అలానే రోగులకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఏరియా, జిల్లా ఆసుపత్రులలో కూడా వాటిని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ప్రవేశపెట్టబోయే ఈ జన ఔషధి కేంద్రాలకు సంబంధించి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తగు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా స్థాయి బ్రాంచ్‌లకు కలెక్టర్లు చైర్మన్లుగా ఉంటారు.

# సంపాదకీయం

## సమాజాభివృద్ధిలో సాంకేతికత కీలకం

పోక్రాన్‌లో 1998లో జయప్రదంగా జరిపిన అణు పరీక్షలు నిర్వహించిన మే 11వ తేదీనే ప్రతి సంవత్సరం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సూచనలతో మన దేశంలో 'జాతీయ సాంకేతికత (%ఉఎష్ట్రఅశీశ్రీశీస్త్రం%)దినోత్సవం (నేషనల్ టెక్నాలజీ డే) గా జరుపుకుంటారు. ఆదిమానవుడి నుంచి నేటి ఆధునిక మానవుడుగా అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం 'చదువు'. పూర్వకాలంలో ముఖ్యంగా మన దేశంలో చదువు కొందరికి మాత్రమే అందుబాటులో ఉండే పరిస్థితి. ముఖ్యంగా జ్యోతి రావు పూలే, సావిత్రి బాయ్ పూలే, అంబేద్కర్ వంటి ఎందరో సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా ముఖ్యంగా భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు ద్వారా అందరికీ కనీసం పదవ తరగతి వరకూ చదువుకునే అవకాశం లభించింది. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అవుతున్నా అందరికీ సమానమైన, నాణ్యమైన ఉన్నత, సాంకేతిక విద్య అందరికీ అందుబాటులో లేదు అనే విషయాన్ని మరువకూడదు. ఇక ఏమిటి, ఎందుకు, ఎలా? అనే ప్రశ్నలు ఉద్భవించడం ద్వారానే నేడు ఈ సమాజం ఇంత అందంగా, ఆకర్షణీయంగా, సౌకర్యవంతంగా మారింది అని గ్రహించాలి. ముఖ్యంగా దేశంలో చదువు ద్వారానే సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను దూరం చేయడం జరుగుతున్నది. కుల మత వర్గ లింగ వివక్షలు అణచివేతకు చదువు సాధనంగా మారింది. అయినప్పటికీ నేటికీ వివిధ రకాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయి అనే విషయాన్ని మరువకూడదు. ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక విప్లవం సంభవించిన తరువాత అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రజల్లో సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పులు చోటు చేసుకున్నాయి. ఉన్నత చదువులు, పరిశోధనలు ఊపందుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం, మెడిసిన్ పరిశోధనలు, అంతరిక్ష పరిశోధన వంటివి రోజురోజుకు కొత్తపుంతలు తొక్కుతున్నాయి. ముఖ్యంగా దేశంలో స్వాతంత్ర్యం అనంతరం వ్యవసాయ, పారిశ్రామిక, అంతరిక్ష, అణుశక్తి, మెడిసిన్ వంటి రంగాల్లో అభివృద్ధి, పరిశోధనలు పుంజుకున్నాయి. హరిత విప్లవంద్వారా ఆహార ఉత్పత్తులు పెరిగాయి. నూతన సాంకేతికతను ఉపయోగించి అనేక నిర్మాణాలు, డ్యాంలు, భవనాలు, ఆనకట్టలు, రైల్వేలైన్లు ముఖ్యంగా ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్ లో పర్వతాలు మధ్య నిర్మించిన అతి ఎత్తైనా రైల్వే వంతెన, అలాగే రామేశ్వరంలో సముద్రంలో నిర్మించిన వంతెన భారతీయ సాంకేతికతలో సాధించిన అద్భుతమైన విజయాలుగా చెప్పుకోవచ్చు. అలాగే ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన 'కరోనా వైరస్' నియంత్రణకు మన దేశంలో అతి తక్కువ సమయంలో కనుగొన్న 'వ్యాక్సిన్' భారతదేశం మెడిసిన్ రంగంలో సాధించిన మరో అద్భుతమైన విజయంగా చెప్పవచ్చు. ఇక అంతరిక్షంలో 'ఇస్రో' చరిత్ర సృష్టిస్తుంది. చంద్రయాన్, ఆదిత్య వంటి ప్రాజెక్టులు విజయ దుందుభి మోగిస్తున్నాయి. అంతేకాకుండా ఇతర దేశాల రాకెట్లు కూడా మన దేశంలో నుంచే ప్రయోగిస్తూ విదేశీ మారకద్రవ్యం ఆర్జించడం జరుగుతున్నది. అయితే ఇటీవల పాలకులు విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ, చరిత్రను తిరగరాసే ప్రయత్నాలు, విద్యా రంగంలో కాషాయీకరణ, మతక్రతువులు, కుంభమేళా వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఆందోళన కలిగిస్తోంది. అలాగే ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ నియామకాల్లో మత సంబంధమైన వ్యక్తులను నియమించడం జరుగుతున్నది. నిష్ణాతులైన, నిపుణులైన అధ్యాపకులను 21వ శతాబ్దానికి అవసరమైన విద్య, వైజ్ఞానిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సిలబస్ ప్రవేశపెట్టాలి. పరిశోధనలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. మౌలిక సదుపాయాలు, గ్రంథాలయాలు, లేబరేటరీ వంటి సదుపాయాలు అన్ని పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటు చేయాలి. ఖాళీగాఉన్న పోస్టులను, అధ్యాపకులను వెంటనే నియమించాలి. మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలు పెంచే సిలబస్, విధానాలు విడనాడాలి. త్వరలో దేశం నుంచి 'నోబెల్ బహుమతి' అందుకునే విధంగా పరిశోధకులు మారాలి. పరిశోధనలు, పేటెంట్ రైట్స్ సాధించాలి. అనేక శతాబ్దాలుగా, భారతదేశంలో ఉన్న అనేక వివక్షలు కనుమరుగు అవడానికి కారణం చదువు, సాంకేతిక పరిజ్ఞానం. ఈ రోజు మన దేశం నుంచే లక్షల మంది 'సాఫ్ట్ వేర్' ఇంజినర్లు విదేశాల్లో అనేక అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారు. సుందర్ పిచాయ్ వంటి ఎందరో అంతర్జాతీయ సంస్థలకు సిఇఒలుగా పని చేయడం జరుగుతున్నది. సునీత విలియమ్స్ వ్యోమగామి దేశమూలాలకు చెందిన వారే అని గ్రహించాలి. ఇటీవల కాలంలో దేశంలో తిరోగమన విధానాలు అమలులోకి వస్తున్నాయి. ఈ విషయాలు ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ ప్రమేయం పెరుగుతుంది. యుజిసి, అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో రాజకీయ, మతపరమైన అంశాలు పెరుగుతున్నాయి. ఇటువంటి ధోరణులు శ్రేయోస్కరం కాదు. ఆరు అంగుళాల సెల్ ఫోన్‌తో మొత్తం ప్రపంచం అంతా మన చేతుల్లోనే ఉంటుంది. టివి, కంప్యూటర్, లాప్‌టాప్, టాబ్లెట్ వంటి అనేక పనిముట్లు, గాడ్జెట్లు అందుబాటులోకి రావడం మానవ జీవితంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. సౌకర్యవంతమైన జీవితం లభిస్తుంది అంటే కారణం సాంకేతికత. మన దేశంలో దాదాపు జనాభాకు అనుగుణంగా సెల్ ఫోన్లు ఉన్నాయి అంటే అతిశయోక్తికాదు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అన్నింటా డిజిటల్ రూపం సంతరించుకొంది. ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆర్థిక లావాదేవీలు పుంజుకున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలు, అమేజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సంస్థలు ద్వారా ఇంటి వద్ద నుండే అనేక సౌకర్యాలు లభిస్తున్నాయి అంటే కారణం సాంకేతికత అనే విషయాన్ని మరువకూడదు. వైద్య రంగంలో రోబోటిక్స్ పాత్ర పెరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యంగా భారత్‌లో అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందరికీ అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. దేశంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో అందరూ, సమానంగా అభివృద్ధి సాధించాలంటే అందరికీ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# అంతఃకారణ లేని బోధనలు...

# ఆత్మశుద్ధిలేని కర్మలు వృధా

గౌతమ బుద్ధుడు లేదా సిద్ధార్థుడు ప్రపంచంలో గొప్ప ఆధ్యాత్మిక వేత్త, నేపాల్ కి చెందిన గౌతమ బుద్ధుడు ప్రారంభించిన బౌద్ధ మతం (బుద్ధిజం) ప్రపంచంలోని పలు ప్రాంతాలకు పాకింది.. అలాగే అనేకమందికి స్ఫూర్తినిచ్చింది. గౌతమ బుద్ధుడు ఆత్మ జ్ఞానాన్ని ప్రబోధించాడు. మహా బుద్ధుడిగా కీర్తింపబడే బుద్ధుని జనన మరణాల కాలం స్పష్టంగా తెలియ రావడం లేదు. 20వ శతాబ్దపు చారిత్ర కారులు క్రీ.పూ 563 నుండి 483 మధ్యలో జననం అని, 410 నుండి 400 మధ్యలో మరణం ఉండవచ్చు అని భావిస్తున్నారు. సిద్ధార్థుడు కపిలవస్తు దేశానికి చెందిన లుంబిని పట్టణంలో జన్మించాడు. భౌగోళికంగా ఈ ప్రాంతం ప్రస్తుత నేపాల్ దేశంలో ఉంది. కానీ చారిత్రకంగా ఈ ప్రాంతం ప్రాచీన భారతదేశం లోకి వస్తుంది. గౌతమ అనునది సిద్ధార్దుని ఇంటి పేరు కాదు. సిద్ధార్దుని పెంచిన తల్లి గౌతమి. అందుకు గాను ఆయనకు ఆ పేరు వచ్చింది. తండ్రి శుద్దోధనుడు, తల్లి మహామాయ (మాయాదేవి, కోళియన్ దేశపు రాకుమారి), సిద్ధార్దుడు గర్భమందున్నప్పుడు, మాయాదేవి, ఒక ఆరు దంతముల ఏనుగు తన గర్భములోకి కుడి వైపు నుండి ప్రవేశించినట్లుగా ఒక స్వప్నమందు దర్శించింది. అది జరిగిన పది చంద్ర మాసముల తర్వాత సిద్ధార్థుడు జన్మించాడు. శాక్య వంశాచారము ప్రకారం, గర్భావతిగానున్న మాయాదేవి, ప్రసవానికి తన తండ్రిగారింటికి బయలు దేరింది. కానీ మార్గ మధ్యంలో, లుంబిని అనే ప్రాంతంలో ఒక సాలవృక్షం క్రింద ఒక మగ బిడ్డను ప్రసవించింది. అనేక ఆధారాలను బట్టి, ప్రసవ సమయంలోగాని లేదా మగబిడ్డ జన్మించిన కొద్ది రోజుల తర్వాత గానీ మాయాదేవి మరణించినదని తెలుస్తుంది. అలా పుట్టిన బిడ్డకు సిద్ధార్థుడు అని నామకరణం చేశారు. "సిద్ధార్థుడు" అంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించేవాడని అర్థం. సిద్ధార్థుడు జన్మించిన ఐదవ దినము నాడు, నామకరణం చేసి, ఆయన భవిష్యత్తుని చెప్పమని, ఎనిమిది మంది జ్యోతిష్కులని శుద్దోధనుడు ఆహ్వానించాడు. వారిలో కౌండిన్యుడనే పండితుడు... సిద్దార్ధుడు భవిష్యత్తులో, బుద్ధుడవుతాడని జోస్యం చెప్పాడు. సిద్దార్ధుడు బాల్యం నుంచి రాకుమారుడిగా విలాస వంతమైన జీవితం గడిపాడు. శుద్ధోధనుడు, సిద్దార్జుని గొప్ప చక్రవర్తిని చేయాలనే ధ్యేయంతో అతడికి ఎలాంటి తాత్విక విషయాలు గాని, సామాన్య ప్రజల కష్టసుఖాలు గాని తెలియకుండా పెంచాడు. సిద్దార్థుడు తన పినతల్లి అయిన మహా ప్రజాపతి పెంపకంలో పెరిగాడు. సిద్దార్జునకు 16 ఏండ్ల ప్రాయము వచ్చేసరికి" వివాహ మయ్యింది. వీరికి రాహులుడనే కుమారుడు. పుట్టాడు. ఈ విధంగా సిద్దార్థుడు 29 ఏళ్ల వరకు రాజ భోగాలను అనుభవించాడు. మహారాజు, కుమారునకు రాజభోగాల నన్నింటినీ సమకూర్చినప్పటికీ, సిద్దార్థుడు ప్రాపంచిక సుఖాలను అనుభవించడం, జీవిత పరమ లక్ష్యం కాదని భావిస్తూ ఉండేవాడు. ఆయనకు గౌతముడు, మాయాదేవీ సుతుడు, మునీంద్రుడు, శాక్యముని, శాక్యసింహుడు, శౌర్ఫోదని, సర్వార్థ సిద్ధుడు, అని ఇతర నామాలు గలవు. బహిక ప్రపంచపు కష్టసుఖాలు తెలియకూడదని, శు ద్దో ధనుడు ఎంత ప్రయత్నించినా, తన 29వ ఏట, ఒక రోజు, ఒక ముసలి వ్యక్తిని, ఒక రోగ పిడితుడ్ని, ఒక కుళ్ళిపోతున్న శవాన్ని, ఒక సన్యాసిని చూశాడు. అప్పుడు తన రథసారథి ఛన్న (చెన్నుడు) ద్వారా, ప్రతి మానవుడూ ముసలితనం నుంచి తప్పించు కోలేడని తెలుసుకుని, తీవ్రంగా కలత చెంది, ముసలితనాన్నీ, రోగాన్నీ, మరణాన్ని జయించాలనే సంకల్పంతో సన్యాస జీవితం గడప నిశ్చయించాడు. సిద్దార్థుడు పరివ్రాజక జీవితం గడపడానికి, తన రథసారధి ఛన్న సహాయంతో, ఒకనాడు రాజభవనం నుంచి కంతక అనే గుర్రంపై తప్పించుకున్నాడు. ఈ విధంగా ఒక బోధిసత్వుని నిష్క్రమణ ఆయన



భటులకు తెలియకుండా ఉండడానికి, గుర్రపు డెక్కల చప్పుడు దేవతలచే అపబడిందని చెప్తారు. దీనినే ఒక గొప్ప నిష్క్రమణ (మహాభినిష్క్రమణ) అంటారు. సిద్ధార్థుడు తన సన్యాసి జీవితాన్ని రాజగృహ (మగధ సామ్రాజ్యంలో ఒక పట్టణం) లో భిక్షాటన ద్వారా ప్రారంభించాడు. కానీ బింబిసార మహారాజ సేవకులు, సిద్ధార్దుని గుర్తించడంతో, బింబిసారుడు, సిద్ధార్దుని అన్వేషణకు కారణం తెలుసుకుని, ఆయనకు తన సింహాసనాన్ని (మహారాజు పదవిని) బహుకరించాడు. కాని ఆయన ఆ బహుమానాన్ని తిరస్కరిస్తూ, తన జ్ఞాన సముపార్జన పూర్తయ్యాక మొదట మగధ సామ్రాజ్యం కు వస్తానని మాటిచ్చాడు. తర్వాత సిద్ధార్థుడు, రాజగృహను విడిచిపెట్టి, ఇద్దరు సన్యాసుల వద్ద శిష్యరికం చేశాడు. ఆలరకలమ అనే సన్యాసి, తన బోధనలలో సిద్ధార్థుని ప్రావీణ్యాన్ని చేసి, తన వారసుడిగా ఉండమని కోరాడు. కాని ఆ బోధనలవల్ల సిద్ధార్థుని జ్ఞానతృష్ణ తీరక పోవడంతో నిరాకరించాడు. తర్వాత సిద్ధార్థుడు ఉదకరామపుత్త అనే యోగి శిష్యరికంలో యోగశాస్త్రాన్ని క్షుణ్ణంగా అభ్యసించాడు. కాని ఇది కూడా సిద్ధార్దుని జ్ఞానతృష్ణని తీర్చక పోవడంతో, వారసత్వం పుచ్చుకోమన్న ఆ యోగి కోరికను కూడా నిరాకరించాడు. తర్వాత సిద్ధార్థుడు, కౌండిన్యుడనే యోగి వద్ద మరో ఐదుగురు వ్యక్తులతో కలిసి శిష్యరికం చేశాడు. ఆ శిష్యబృందమంతా, జ్ఞాన సముపార్జన కొరకు, బాహ్య శరీర అవసరాలను (ఆహారంతో సహా) పూర్తిగా త్యజించి సాధన చేసే వారు. ఈ విధంగా సిద్ధార్థుడు. రోజుకు ఒక పత్రాన్ని గాని, ఒక గింజను గాని ఆహారంగా తీసుకుంటూ తన శరీరాన్ని పూర్తిగా క్షీణింప చేసుకున్నాడు. చివరికి ఒకనాడు, సిద్ధార్థుడు, నదిలో స్నానమాచరిస్తుండగా పడిపోయాడు. అప్పుడు సిద్ధార్థుడు తను ఎంచుకున్న మార్గం సరియైనది కాదని తెలుసుకున్నాడు. సిద్ధార్థుడు ధ్యానం, అనావనసతి (ఉశ్చ్వాస, నిశ్వాసలు) ద్వారా మధ్యమ మార్గాన్ని కనిపెట్టాడు. (బహిక సుఖాలను, కోరికలను తృజించడం). ఈ సమయంలో సుజాత అనే పల్లె పడుచు తెచ్చే కొద్ది అన్నాన్ని, పాలను ఆహారంగా తీసుకునేవాడు. తర్వాత సిద్ధార్థుడు, బుద్ధ గయలో ఒక బోధి వృక్షం నీడలో పరమ సత్యం తెలుసుకొనుటకు భగవత్ ధ్యానం చేశాడు. కాని కౌండిన్యుడు, అతని ఇతర శిష్యులు, సిద్ధార్థుడు జ్ఞాన సముపార్జన సాధనను విరమించినట్లుగా, క్రమశిక్షణా రహితుడుగా భావించారు. చివరకు, తన 35వ ఏట, 49 రోజుల ధ్యానం తర్వాత, సిద్ధార్జునకు జ్ఞానోదయమయ్యింది. అప్పటి నుండి గౌతమ సిద్ధార్థుడు, గౌతమ బుద్ధునిగా మారాడు. బౌద్ధ మతంలో ఇతనిని శాక్యముని బుద్ధుడని భావిస్తారు. జ్ఞానోదయమయ్యాక గౌతమ బుద్ధుడు, మానవుని అజ్ఞానానికి, కష్టాలకు కారణాలను, వాటి నుండి విముక్తి పొందడానికి మార్గాలను తెలుసుకోగలిగాడు. వీటిని పరమ సత్యాలుగా విభజించాడు. దీనినే బౌద్ధ మతంలో నిర్వాణమంటారు. గౌతమ బుద్ధుడు, ప్రతి బుద్ధునకు ఉండవలసిన 9 లక్షణాలను ప్రతిపాదించాడు.

జ్ఞానోదయమయ్యాక, గౌతమ బుద్ధుడు, తపుస్సా, భల్లక అనే ఇద్దరు వర్తకులను తన ప్రథమ శిష్యులుగా చేసుకున్నాడు. వారికి బుద్ధుడు తన తల నుండి కొన్ని వెంట్రుకలను ఇచ్చాడనీ, వాటిని ఇప్పటికీ రంగూన్ లో ఉన్న ష్యూ డాగన్ ఆలయంలో భద్రపరిచారనీ ప్రజలు నమ్ముతున్నారు. తర్వాత బుద్ధుడు వారణాసిలో ఒక లేళ్ళ ఉద్యానవనంలో, కౌండీన్యుని దగ్గర, తనతో పాటూ శిష్యరికం చేసిన మిగతా ఐదుగురు సన్యాసులకు, తను తెలుసుకున్న పరమ సత్యంపై మొదటి ఉపన్యాసం ఇచ్చాడు. వీరంతా బుద్ధునితో కలిసి మొదటి బౌద్ధ భిక్షువులు సంఘాన్ని ఏర్పరిచారు. ఈ విధంగా "బుద్ధం, ధర్మం, సంఘం' అనే మూడు సూత్రాలతో కూడిన మొదటి బౌద్ధ మత సంఘం ఏర్పడింది. తర్వాత యాసుడు, అతని 54 మంది మిత్రుల చేరికతో బౌద్ధ మత సంఘంలోని వ్యక్తుల సంఖ్య 60 ని దాటింది. తర్వాత ముగ్గురు కశ్యప సోదరులు, వారి 200, 300, 500 మంది శిష్యుల చేరికతో బౌద్ధ మత సంఘ పరిమాణం 1000 ని దాటింది. వీరంతా బుద్ధుని బోధనలను, సామాన్య ప్రజలకు బోధించడానికి ప్రపంచమంతా పర్యటించారు. బౌద్ధ మతంలో అన్ని జాతులు తెగలకు చెందిన ప్రజలు మారడానికి వీలుండడం, కుల, వర్గ విభజనలేకపోవడంతో బౌద్ధ మత సంఘంలోకి వేల కొద్దీ ప్రజలు రావడం మొదలు పెట్టారు. దీని వల్ల గౌతమ బుద్ధుడు ఇతర మతస్తుల నుండి బెదిరింపులు, హత్యా యత్నాలు ఎదుర్కొన్నాడు. శుద్ధో దోధనుడు బౌద్ధ సంఘంలో చేరి శాతపన్నునిగా మారాడు. ఈ సమయంలో చాలా మంది రాజకుటుంబీకులు బౌద్ధ సంఘంలో చేరారు. బుద్ధుని సోదరులైన ఆనందుడు, అనిరుద్ధుడు, నందుడు మొదలగు వారంతా బౌద్ధ సంఘములో చేరిసన్యాసులుగా మారారు. సిద్ధార్ధుని కుమారుడైన రాహులుడు కూడా బౌద్ధ మత సంఘములో చేరాడు. బుద్ధుని శిష్యులలో సరిపుత్త, మహా మొగ్గలన, మహా కశ్యప్, ఆనంద, అనిరుద్ధ మొదలగు ఐదుమంది ముఖ్యులు. వీరితో పాటూ ఉపాలి, సుభోతి, రాహుల, మహా కన, పున్న అనే ఐదుగురు సంగీత విద్వాంసులు ఉండేవారు.. బుద్దుడు మొదట స్త్రీలను సన్యాసినిలుగా తీసుకోవడానికి నిరాకరించాడు. ఆనందుని మధ్యవర్తిత్వంతో, స్త్రీలకు కూడా జ్ఞాన సముపార్జనకు సమాన శక్తి ఉందని బుద్ధుడు గ్రహించి, వారికి కూడా బౌద్ధ సంఘంలో స్థానం కల్పించాడు. కానీ బుద్ధుడు, బౌద్ధ సంఘానికున్న నియమాలతో పాటు, వినయమనే కొత్త నియమాన్ని, స్త్రీలకు ప్రత్యేకంగా జతపర్చాడు. తర్వాత సిద్ధార్దుని భార్య యశోధర కూడా బౌద్ధ సన్యాసినిగా మారింది. మహా పరనిభాన సూక్తం ప్రకారం, గౌతమ బుద్ధుడు, తన 80వ ఏట తాను కొద్ది రోజులలో మహా నిర్యాణమొందుతానని ప్రకటించాడు. తర్వాత, బుద్ధుడు కుంద అనే కుమ్మరి సమర్పించిన ఆహారాన్ని భుజించాడు. అదితిన్న తర్వాత బుద్ధుడు చాలా అస్వస్థతకు గురయ్యాడు. అప్పుడు బుద్ధుడు తన ముఖ్య అనుచరుడయిన ఆనందుని పిలిచి, తన అస్వస్థతకు కారణం, కుంద ఇచ్చిన ఆహారం కాదని, తనకు ఆఖరి భోజనాన్ని సమర్పించిన కుంద చాలా గొప్పవాడని చెప్పి, కుందని ఒప్పించమని పంపాడు. కానీ మహాయాన విమల కీర్తి సూక్తం ప్రకారం, గౌతమ బుద్ధుడు, సంసార సాగరంలో కొట్టు మిట్టాడుతున్న ప్రజలకు నిర్యాణం గురించి తెలియజేయడానికి, కావాలనే నిర్మాణమొందాడని ఒక వాదన ఉంది. తర్వాత బుద్ధుడు తన శిష్యులైన బౌద్ధ భిక్షువులనందరిని పిలిచి వారికి ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోమని అడిగాడు. కానీ ఎవ్వరు, ఏ సందేహాలను వెలిబుచ్చలేదు. అప్పుడు బుద్ధుడు మహా నిర్యాణమొందాడు.

# బుద్ధ జయంతి : బుద్ధ పూర్ణిమ



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆగ్నేయ, తూర్పు ఆసియా ప్రాంత దేశాల మిలియన్ల బౌద్ధ మతస్థులు గౌతమ బుద్ధుడి 2587వ జన్మదినాన్ని బుద్ధ దినోత్సవంగా, బుద్ధ పూర్ణిమ (పౌర్ణమి), వేసక్ అను పలు పేర్లతో మే 12, 2025న పవిత్ర పండుగ వలె ఘనంగా జరుపుకుంటున్నారు. క్రీ. పూ. 623లో రాణి మాయాదేవి-శుద్దోదనుడు దంపతులకు నేపాల్‌లోని లుంబినీలో సిద్ధార్థ గౌతముడు జన్మించాడు బుద్ధుడు. లుంబినిలో బుద్ధుడి జననానికి రుజువులుగా మాయా దేవి ఆలయం, దాని పరిసర తోటలు, నాటి అశోక స్తంభం నిలుస్తున్నాయి. బుద్ధుడి జన్మదినం విషయంలో చాంద్రసౌర/బౌద్ధ క్యాలండర్ల ప్రకారం పలు వాదనలు, తేదీలు ఉన్నప్పటికీ బుద్ధ పూర్ణిమ రోజున జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. బుద్ధుడి జననంతో పాటు బుద్ధుడి జ్ఞానోదయం, మహాపరా నిర్మాణాలను కూడా ఈ రోజు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నాయి. బుద్దుడి జన్మదినం తేదీలోనే ఆయన 80వ ఏట మహానిర్యాణం బీహార్‌లోకి ఖుషీనగర్‌లో జరిగినట్లు చరిత్ర చెబుతోంది. బుద్ధుడి జననం నేపాల్‌లోని లుంబినిలో జరిగిందని, నేటి బీహార్‌లోని బుద్ధగయలో బుద్ధ వృక్షం కింద మోక్ష - జ్ఞానోదయం జరిగిందని నమ్ముతారు. గౌతమ బుద్ధుడిని విష్ణు భగవానుడి 9వ అవతారంగా (8వ అవతారంగా బలరాముడు) కూడా నమ్ముతారు.

భగవాన్ బుద్ధుడికి పలు నామాలు:

'బుద్ధ' అనగా 'జ్ఞానోదయమైన వివేకవంతుడు' అని అర్థం. గౌతమ బుద్ధుడు తనను తాను "తథాగతుడు"గా అభివర్ణించుకున్నాడు. అథాగతుడు అనగా "అలా వెళ్లిన వాడు", "సత్యాన్ని కనుగొన్న వాడు" లేదా "పరిపూర్ణత పొందిన వాడు" అని అర్థం. 'శఖ్యముని(రుషి)'గా కూడా బుద్ధుడిని పిలవడం జరుగుతున్నది. భగవాన్ గౌతమ బుద్ధుడికి లోకవీడు(జ్ఞాని), సుగటొ(సుభాషి), సమ్మసంబుద్ధో(జ్ఞానోదయం అయిన వాడు), భగవతి(దీవెనలు పొందిన వాడు), అనుత్తరో పురుష-దమ్మ-సారథి (మహా శిక్షకుడు), సత్వదేవ-మనుస్సనమ్(మానవ సురుల బోధకుడు), అరహమ్(అపార గౌరవమైనా వ్యక్తి), విజ్జికా-కర్బన-సంపనొ(సత్రవర్తన/ఆదర్శ ప్రవర్తన కలిగిన వాడు) అను పలు నామాలు ఉన్నాయి. 'సిద్ధార్థుడు' అనగా "లక్ష్య సాధకుడు" అని అర్థం.

ధర్మచక్రం - లార్డ్ బుద్ధుడి అష్ట సద్గుణాలు:

వైశాఖ మాసంలో వచ్చే పవిత్ర బుద్ధ పౌర్ణమి ప్రపంచ మానవాళికి భగవాన్ బుద్ధుడి బోధనలను మరోసారి గుర్తు చేస్తున్నది. బౌద్ధ మతస్థుల్లో బుద్ధుడి జననం, జ్ఞానోదయం, మరణం అనే మూడు ముఖ్య అంశాలను ఒకే రోజు జరుపుకోవడం విశేషం. భగవాన్ గౌతమ బుద్ధుడు శాంతికి ప్రతిరూపం. పేదల పట్ల కరుణ, దయ కుమ్మరించే ఆపన్నహస్తం. ఎనిమిది చువ్వలతో కూడిన ధర్మచక్రం ఆధారంగా చక్కటి చూపు, చక్కటి మాట, ఉత్తమ వ్యక్తిత్వ ప్రవర్తన, జీవనోపాధి హక్కు, అవసర ప్రయత్నం, బుద్ధిపూర్వక సన్మార్గం, ఉత్తమ పరిష్కార గుణం, పరమాత్మమ సమాధి అను ఎనిమిది భగవాన్ బుద్ధుడి బోధనలు మానవాళికి అందించారు. సిద్దార గౌతముడిగా జన్మ ప్రారంభించిన ఆధ్యాత్మిక నాయకుడు, తత్వవేత్తగా ప్రపంచ శాంతి, అహింస, దయాగుణం, ప్రేమ, సత్యధర్మాలు లాంటి మానవీయ విలువలను బోధించి మానవాళికి దారినదీపంగా నిలిచారు.

సిద్ధార్థుడి వ్యక్తిగత జీవితం:

రాజవంశంలో పుట్టి విలాసాల మధ్య ఎదిగాడు సిద్ధార్థ గౌతముడు. తన జీవితంలోని 29వ ఏట ప్రపంచ మానవాళి కష్టనష్టాలను తెలుసుకోవడానికి, విలాసాలు/రాజ్యపాలన వదిలి బయటి ప్రపంచంలోకి అడుగిడినాడు. ఈ పర్యటనలో వృద్ధులు, రోగులు, శవాలను చూసి చలించి పోయారు. ఈ లోక సంచార యాత్ర చివరలో ఒక మానవతామూర్తి అయిన రుషి బోధనలు విని ప్రభావితం అయ్యారు. వీటన్నింటినీ జీర్ణించుకున్న సిద్ధార్థుడు తన రాజ విలాసాలను వదిలి సంచార సన్యాసిగా మారి పోయారు. వీటితో సంతృప్తి చెందక ఏండ్ల పాటు ధ్యానం చేసి జ్ఞానోదయం కోసం పరితపించి తుదకు కృతకృత్యులయ్యారు. తినడానికి అన్నం ఉన్న వాడు ధనవంతుడైతే ఆ తిండి గింజలను పండించే వాడు అత్యంత ధన గుణవంతుడు అని బోధించాడు గౌతముడు. ఇండియా, నేపాల్, శ్రీంక, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మియాన్మార్ దేశాల్లో బుద్ధ పూర్ణిమను ఒక పవిత్ర పండుగగా నిర్వహించుతుంటారు. ఈ రోజున బుద్ధుడి కేంద్రాల సందర్శనలు, ప్రత్యేక పూజలు, పూలు/దీపాలు/సుగంధ ద్రవ్యాలతో ప్రార్థనలు, ధ్యానయోగాలు, పేదలకు చేయూత ఇవ్వడం, పశుపక్షాదుల స్వేచ్ఛ పట్ల ప్రచారాలు నిర్వహించుకోవడం కొనసాగుతున్నది. అజ్ఞాన అంధకారంలో మునిగి చీకటి బతుకులు బతుకుతున్న విశ్వ మానవాళిని జాగృతం చేయడానికి రాజభోగాలను త్యాగం చేసిన భగవాన్ గౌతమ బుద్ధుని బోధనలను మన జీవిత సన్మార్గ ప్రయాణానికి వినియోగించుకుందాం, జ్ఞానోదయం పొందే ప్రయత్నాలు చేద్దాం.

# నైటింగేల్ కు నిజమైన వారసులు నర్సులు

అవివాహితలు ఇంటి పనులు, చర్చి పనులే చేయాలనీ ఆంక్షలు విధించ బడిన రోజులవి. స్త్రీలు ఇంటి పట్టునే ఉండాలన్న కట్టుబాట్లను ఆమె ఛేదించింది. ఆ రోజుల్లోనే ఒక విధంగా సంఘం మీద తిరగ బడింది. పేదలకు, అనాథలకు సేవ చేయాలన్న అభిలాషతో, ఇంటా, బయటా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా, లక్ష్య సాధనలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించింది. రోగుల పాలిటి దేవతగా వెలుగొందింది. ఆమే విశ్వ విఖ్యాత ఫ్లోరెన్స్ నైటింగేల్. నైటింగేల్ ఎంతో గొప్పింటి పిల్ల అయినా నర్సుగా సేవలు అందించడానికే నిశ్చయించుకుంది. ఫ్లోరెన్స్ నైటింగేల్ 1820, మే 12న ఇటలీలో జన్మించింది. 1853న లండన్ లోని ఓ స్త్రీల ఆస్పత్రిలో సూపరిండెంట్‌గా చేరిన నైటింగేల్, 1854లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయడానికి నర్సుల బృందాన్ని తీసుకొని వెళ్ళింది. "ది లేడీ విత్ ది లాంప్" గా పిలువబడే ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక బ్రిటిష్ నర్సు, సామాజిక సంస్కర్తగా, గణాంక నిపుణురాలిగా, ఆధునిక నర్సింగ్ స్థాపకురాలుగా ప్రసిద్ధి గాంచింది. వైద్య రంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవం నాడు గుర్తు చేసుకుంటారు. ఆ రోజుల్లో ఆస్పత్రులు అధ్వాన్న స్థితిలో ఉండేవి. శుచి, శుభ్రత, ఏమాత్రం ఉండేవికావు. అయినాకూడా ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగు పని చేయడానికే నిర్ణయించుకుంది. తన తల్లి సాహితి ప్రపంచంలో ధ్రువతారగా వెలగాలని కోరినా, ఫ్లోరెన్స్ నైటింగేల్, జర్మనీలో కైసర్ సంస్థను గూర్చి విని, అక్కడే పని చేయాలనీ నిర్ణయించుకుంది. ఇద్దరు బిడ్డల్ని దత్తత తీసుకుని పెంచడం మొదలు పెట్టింది. 1852 లో ఐర్లాండ్ వెళ్ళింది. అక్కడి ఆసుపత్రులను చూడగానే వాటిల్లో విప్లవాత్మకమైన మార్పులను తేవాలి అనుకున్నది. 1853 లో సిస్టర్స్ ఆఫ్ చారిటికి వెళ్ళింది. తిరిగి లండన్ వచ్చి, తన నాయనమ్మకు సేవ చేయడానికి రాగా అక్కడ కలరా వ్యాపించింది. వెంటనే ఆసుపత్రులకు వెళ్లి రోగులకు, పగలు, రాత్రి అనక సేవలందించింది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి రోగులకు మంచి ఆహారం అందించింది. 1854–56 లో క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది. ఫ్లారెన్స్ వచ్చి తోటి నర్సులను కూడగట్టుకొని యుద్ధంలో గాయాలైన సైనికులకు నిరుపమాన సేవలందించింది. ధైర్యం చెప్పింది. సాటి నర్సులు విసుక్కునేవారు. ఏ పని దొరక్క ఈ పనికి వచ్చాం అనేవారు. కానీ ఎంతో ధనిక కుటుంబం లోనుంచి వచ్చిన ఆమె ఏరి కోరి పనిని ఎంతో శ్రద్ధతో, ఇష్టంతో చేసేది. గుండె నిబ్బరంతో, చిమ్మ చీకట్లో కూడా చిరు దీపం వెంట తీసుకుని వెళ్లి సేవలు చేసేది. అందుకే ఆమె లేడీ విత్ ది లాంప్ గా వాసికెక్కింది. మొదట్లో ఆమెను చూసి అధికారులు జ్వలించి పోయేవారు. తరువాత ఆమె నిరుపమాన సేవకు ముగ్ధులయ్యారు. వారికి రోజూ, రోగులకు కావాల్సిన మందులు పరికరాలను పంపమని అభ్యర్ధనలు పంపి, పలుమార్లు స్వంత డబ్బు ఖర్చు పెట్టి అన్ని తెప్పించేది. ఆసుపత్రులలో చోటు సరిపోకపోతే, అధికారులను ఒప్పించి పాత ఇళ్ళను, భవంతులను ఆసుపత్రులుగా మార్చేది. రాత్రులలో రెండు, మూడు గంటలే పడుకుని అహర్నిశలు పని చేసేసరికి ఆమె చిక్కి పోయింది. అయినా రోగులకు ఆమె ఆరాధ్య దైవం. ఆమె నడచిన దారి అతి పవిత్రం. వారు విక్టోరియా రాణి మరణిస్తే ఫ్లారెన్స్ ను రాణి చేస్తామని" అనేవారట. ఆమె ఎక్కడికి వెళ్ళినా సైనికులు అడవి పూలతో పుష్ప గుచ్ఛాలనిచ్చేవారట. అది చూసి తోటి డాక్టర్లు, నర్సులు అసూయ చెందేవారట. అయినా ఆమె తన సేవలను మానకుండా చేస్తూండగా ఒకనాడు స్పృహ తప్పి పడిపోయింది. సైనికులకు వచ్చిన జ్వరమే ఆమెకు వచ్చింది. కాసిల్ ఆసుపత్రిలో ఆమెను రోగిగా చేర్చుకున్నారు. ఆమెను చూసి మిగతా రోగులు కన్నీరు కార్చారు. అయినా ఆరోగ్యం మెరుగు పడగానే, తిరిగి క్రిమియా, స్కుటారి ఆసుపత్రుల మధ్య తిరుగుతూ రోగులకు సేవలందించింది. గ్రంథాలయాలు, చదువుకునే గదులు అందరికి అందుబాటులో ఉండేటట్లు చూసి అక్షరాస్యతను పెంచింది. ఆమె నోట్స్‌ఆన్ హాస్పిటల్స్, నోట్స్ ఆన్ నర్సింగ్, అనే గ్రంథాలను వ్రాయడమే కాకుండా, విక్టోరియా రాణికి, ప్రభుత్వ అధికారులకి హాస్పిటల్స్ బాగు కొరకు అభ్యర్థనలను పంపింది. అప్పటి నుంచే నర్సులకు తప్పనిసరిగా శిక్షణను ఇవ్వడం ప్రారంభమైంది. 1860 జూన్ 24 న నైటింగేల్ ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ అనే సంస్థను లండన్ లో స్థాపించారు. ఆమెను' మదర్ ఆఫ్ మోడరన్ నర్సింగ్' గా గుర్తించారు.

# మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా...

: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.



కుత్బుల్లాపూర్, మే 11,(వుదయం ప్రతినిధి),కొంపల్లి మున్సిపాలిటీ పరిధి అపర్ణ పామ్ గ్రోవ్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మురుగునీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర్ణ పామ్ గ్రోవ్ నందు మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ క్రిష్ణా రెడ్డి, కొంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీధర్, ఇరిగేషన్ అధికారులు, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వినోద్, డప్పు కిరణ్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, సీనియర్ నాయకులు షన్ను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

– తహశీల్దార్ వీరగంటి మహేందర్



పెద్దవంగర, మే 11 (వుదయం ప్రతినిధి): రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని,కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం తరలింపునకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తహశీల్దార్ వీరగంటి మహేందర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం సైతం మండలంలోని ఉప్పెరగూడెం, పెద్దవంగర గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ సందర్శించారు. అక్కడ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చిన్నవంగర మిల్లర్ యజమానితో మాట్లాడి, ధాన్యం వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర రవాణా వాహనాలు, హమాలీల సమస్య రాకుండా చూసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అవసరమైన స్థాయిలో బస్తాలను సమకూర్చి, లారీలను పంపిస్తున్నామని తెలిపారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దన్నారు. మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, సీసీ సుజాత, రైతులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్టపన వేడుకలు...

– ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మే 11,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, మాజీ మేయర్, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 లోని శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠపన, శివాలయం శంకుస్థాపన వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మేయర్ కుటుంబ సభ్యులు చిన్నారి సమ వైష్ణవి రెడ్డి భక్తి గీతాలపన భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సభ్యులు, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, డివిజన్ ఆయా కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం





దమ్మపేట, మే11(వుదయం ప్రతినిధి): ఉచిత వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ జారే ఆదినారాయణ దమ్మపేట మండలం పట్వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బిగ్ టీవీ అండ్ ఎల్విఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వర్క్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం సంతోషకరం, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలు పాటిస్తే అనారోగ్య సమస్యలు జటిలం కాకముందే నివారించుకోవచ్చు, వైద్యుల ఇంస్ట్రక్షన్స్ తో మందులు ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, మెడికల్ క్యాంపు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వాసం శ్రీనివాస్ రాణి , కొయ్యల అచ్యుత్ రావు , ముళ్లపూడి వెంకటేశ్వరరావు మడకం రాజేష్,, బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లగుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామి సేవలో ఎమ్మెల్యే వివేకానంద...



కుత్బుల్లాపూర్, మే 11,(వుదయం ప్రతినిధి),125 – గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని నర్సింహా స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అతి ప్రాచీన, మహిమాన్విత స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, వాహిద్, శివ నాయక్, ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఎ.ఇంద్రసేనా గుప్తా, యాదగిరి, శ్రీరాములు, సురేష్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడి ఎన్జీఓ సేవలు అభినందనీయం



బెల్లంపల్లి, మే11 (వుదయం ప్రతినిధి)బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం కాంట చౌరస్తా వద్ద అమ్మ ఒడి ఎన్జీఓ టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా అన్నదానం చేస్తున్న అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ సేవలు అభినందనియం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్,, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ. యాచకుకులకు పేదలకు ప్రతి ఆదివారం అన్న దానం చేయాలనే గొప్ప ఉద్దేశంతో 05/04/2020 రోజునఅమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

ఆనాటి నుండి నేటి వరకు 326 వారాలుగా నిర్విరామంగా దాతల సహకారంతో ప్రతి ఆదివారం అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, గన్నెవరం తిరుమల చారి,రంగ సురేష్, మాటూరి వర ప్రసాద్,ఎండి యూసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,ఎండి ఏజాజ్, కేశబోయిన శ్రీనివాస్, ఎండి ఖధీర్, చింతకుంట్ల రాజేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 27న జరిగే ముదిరాజు అభినంద సభ విజయవంతం చేయండి




ధన్వాడ మండల మే11(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని ఆదివారం ముదిరాజ్ మండల అధ్యక్షులు నీరటి నరసింహులు నాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 27న ముద్రాజ్ మహాసభలు విజయవంతం చేయాలని ముదిరాజులకు పిలుపునిచ్చారు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ ముదిరాజ సమస్యలు పరిష్కరించుకోవాలని మరియు ప్రభుత్వం తరఫున వర్తించే అన్ని పథకాలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు ఎం ఈ పి ఏ ద్వారా 10వ తరగతి 12వ తరగతి మెరిట్ విద్యార్థులకు అభినందించి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాఘవేందర్ నాయుడు రాజకుమార్ ముదిరాజ్ గోవిందరాజు నరసింహనాయుడు నీరటి నారాయణ జూలప్ప ముదిరాజ్ రాములు ముదిరాజ్ బాలచందర్ ముదిరాజ్ గంజి భాస్కర్ ముదిరాజుతోపటు అధి పాల్గొన్నారు

# భారత సైనికుల క్షేమం కోసం పూజలు నిర్వహించిన బీజేపీ...



కుత్బుల్లాపూర్, మే 11,(వుదయం ప్రతినిధి),బాచుపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బాచుపల్లి క్రాంతి నగర్ లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారత సైన్యం, దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షేమం, శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ దేశ ప్రజల కోసము అనుక్షణం పరితపించే ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అహర్నిశలు ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న సైనికుల వల్లే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అలాంటి సైనికులకి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గణేష్, గజ్జెల్లి సంతోష్ కుమార్, హరి, ఉదయ్, అజయ్ రెడ్డి, ప్రవీణ్, జమదగ్ని, ప్రసాద్ దీపక్, శ్రీహరి, సంజీవి, విజయ్, క్రాంతి నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# దేశం స్వతంత్రమై 75 ఏళ్లు గడిచినా... వర్ణ వ్యవస్థ బంధనాల నుండి విముక్తి లేనిది




పెద్దపల్లి జిల్లా: మే, 11, (వుదయం) ప్రతినిధి1947 ఆగస్టు 15. భారత్ విదేశీ పాలకుల బంధనాలను తెంచుకుని స్వతంత్ర దేశంగా ఎదిగింది. రాజ్యాంగం అమలై, ప్రజాస్వామ్యం వేళ్ళూనుకుంది. కానీ అదే దేశం సామాజికంగా ఇప్పటికీ పురాతన వర్ణ వ్యవస్థ సంకెళ్లలో బంధితంగా ఉంది.

వేద కాలం నాటికే మొదలైన ఈ వర్ణ వ్యవస్థ %–% బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా ప్రజలను విభజిస్తూ, కులాధారిత హక్కుల పరిమితులతో ఎదిగింది. పని, విద్య, గౌరవం అన్నింటిని కులానికి అనుసంధానించేసింది. కాలక్రమంలో ఈ వ్యవస్థ మరింత దృఢంగా మారి, అసమానతలను నాటింది. బ్రిటిష్ పాలకులు ఈ విభజనను తమ పాలనకు ఉపయోగించుకున్నారు. 'విభజించు – పాలించు' అనే విధానంతో వర్ణ వ్యవస్థను మరింత బలపరిచారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగం "అన్ని వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు" అందించాలనే సంకల్పంతో రూపొందించబడింది. కానీ గ్రౌండ్ రియాలిటీ మాత్రం వేరే సంగతిని చెబుతోంది. వర్ణ వ్యవస్థ రూపం మార్చుకుని కొత్త రూపంలో కొనసాగుతోంది. అణగారిన వర్గాలపై దాడులు ఇంకా కొనసాగుతున్నాయి.

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ) 2023 గణాంకాల ప్రకారం, దళితులపై 58,000కి పైగా నేరాలు నమోదయ్యాయి. అంటే రోజుకు సగటున 160 దాడులు జరుగుతున్నాయి. కులం పేరుతో హత్యలు, అత్యాచారాలు, బహిష్కరణలు ఇప్పటికీ అనేక రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి.

విద్యా వ్యవస్థలోనూ ఉద్యోగాలలోనూ వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది.

ఉన్నత విద్యాసంస్థల్లోకి ప్రవేశం, శిక్షణ, పరిశ్రమల ఉద్యోగాల్లో ఎంపిక మొదలైన వాటిలో కులపరమైన వేర్పాట్లు ఇంకా కొనసాగుతున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అనేకులు విద్యా సంస్థలలో "తక్కువ కులం" అనే ముద్రతో అపహాస్యానికి గురవుతున్నారు.

సామాజిక మానసికత ఇంకా మారలేదు

సామాజిక చైతన్యం పెరుగుతున్నప్పటికీ, మానసిక స్థాయిలో వర్ణ వ్యవస్థ ప్రభావం పూర్తిగా తొలగలేదు. ఇంటి పనివారిని కులానికి అనుసంధానించి చూసే దృష్టికోణం, మాలీచిన పనులను కొన్ని వర్గాలవిగా కేటాయించడం వంటి అభిప్రాయాలు ఇప్పటికీ గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ కనిపిస్తున్నాయి.

నిజమైన స్వాతంత్ర్యం అంటే ఏమిటి?

రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాక, సామాజిక సమానత్వం లేకపోతే స్వాతంత్ర్యం అసంపూర్తిగా మిగులుతుంది. ప్రతి పౌరుడికీ గౌరవంతో జీవించే హక్కు లభించాలి. ఒక్కొక్కరి గళం వెలుగులోకి రావాలి. వర్ణవ్యవస్థపై చైతన్యంతో పోరాటం జరగాలి.

ఈ తరం బాధ్యత


బ్రిటిష్ పాలకులను వెళ్ళగొట్టిన జాతి, వర్ణ వ్యవస్థ మూఢాలను మాత్రం ఎందుకు వదలలేకపోతోంది? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత నేటి తరానిదే. సమాజం మొత్తంగా ముందుకు సాగాలంటే, కులం అనే అవాంతరాన్ని తొలగించాల్సిందే. అదే అసలైన స్వాతంత్ర్యం.

# ఎఫ్ సెట్ 2025 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన పిఆర్బిఎం విద్యార్థులు



కోరుట్ల మే 11 (వుదయం ప్రతినిధి) ఆదివారం వెలువడిన ఎఫ్ సెట్ 2025 ఫలితాల్లో పిఆర్బిఎం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ఇంజనీరింగ్ విభాగంలో దొంతుల కార్తికేయ 3969 ర్యాంకు సాధించి కోరుట్ల నియోజకవర్గం లోని అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిగా నిలిచారు ఉత్తమ ర్యాంకు సాధించిన దొంతుల కార్తికేయను కళాశాల కరస్పాండెంట్ పోతాతెలిపారు కుమార్ అభినందించారు కార్తికేయతో పాటు కుబా అంజుమ్ 7353 వ ర్యాంకు మహమ్మద్ యూసుఫ్ 8133 వ ర్యాంక్ జైనబ్ 11329 వ ర్యాంక్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ పోతానే నవీన్ కుమార్ తెలిపారు

# ఎంసెట్ పరీక్షల్లో సత్తా చాటున మధిర విద్యార్థులు



మధిర మే 11(వుదయం ప్రతినిధి) ఎంసెట్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన మధుర విద్యార్థులు.రామిశెట్టి జోష్ణవ్ కుమార్ 334 ర్యాంకు, కొత్తూరు సాయి వరుణ్ తేజ్ 335 ర్యాంకు, పాగి శశాంక్ 2423 ర్యాంకు కేతేపల్లి దర్శిని 4116 ర్యాంక్, ములకలపల్లి రేవంత్ మనితేజ్ 5003 ర్యాంకులు సాధించి టీజీ ఈఏపీ సెట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. మధిర పట్టణానికి చెందిన పలువురు ఎడిటెడ్ ఉద్యోగులు వ్యాపారవేత్తలు అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మదిర మే 11 (వుదయం ప్రతినిధి) మధిర మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచేపల్లి కోటేశ్వరరావు కృష్ణవేణి దంపతుల కుమారుడు ప్రదీప్ కరుణ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రంగా హనుమంత రావు,కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,

ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర్ రెడ్డి,మండల బీసీల అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పోచపల్లి శంకర్, కొత్తపల్లి నరసింహారావు బాలాజీ తదితరులు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సుజిత్ రావు



మేట్ పల్లి మే 11 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం రేగుంట గ్రామనికి చెందిన చెన్నూరి రమేష్ తండ్రి చెన్నూరి రాజాం కాలికి గాయం కాగా ఆదివారం వారిని వారి స్వగృహంలో పరామర్శించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఈ పరామర్శలో సుజిత్ రావు తో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ.జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం భూమానందం గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు యండి జాఫర్ కల్లెడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి తోగిటి నాగరాజు బైండ్ల శ్రీకాంత్ వెంకటేష్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేయండి

## ఏఐయు కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము




నారాయణపేట టౌన్ మే11(వుదయం ప్రతినిధి) మే 20న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేయాలని ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము కోరారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం (భగత్ సింగ్ భవన్) లో సంఘం అధ్యక్షులు భగవంతు అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలైన కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు, నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లు, కార్మిక చట్టాల రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడాన్ని ఆయన ఖండించారు. వాటి రద్దుకై రైతు,కార్మిక సంఘాల జాతీయస్థాయి పిలుపులో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2014 కంటే ముందు బిజెపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుపై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధర వచ్చేటప్పుడు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు అన్ని విమర్శించారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రహితంగా క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు అన్నారు. వీటి స్థానంలో దొడ్డిదారిన మళ్లీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. ఇది అమలు జరిగితే దేశ రైతాంగం వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలను ఆశ్రయిస్తారన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకొని దేశ రైతాంగాన్ని తమ పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి తమ పనిగంటలు తగ్గించుకోవడం, పని భద్రత , వారి శ్రమకు తగిన వేతనం, పని చేస్తున్న సందర్భంలో వస్తున్నటువంటి అనేక ఆటంకాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి లేబర్ కోడ్స్ ను తీసుకురావడం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. కార్మిక, కర్షక,వ్యవసాయ కూలీల, అసంఘటిత కార్మిక ల నష్టం చేసే విధానాలకు వ్యతిరేకంగా జరిగే మే 20న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయుటకు మే 16, 17, 18న జిల్లాలోని 13 మండలాల్లో, 200 గ్రామాలలో కరపత్రాల ప్రచారం, వీధి మీటింగులు నిర్వహించి ప్రచారం చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమ్మెను కార్మికులు, రైతులు,ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్యరైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, నారాయణ, సభ్యులు ఏ రాములు, ఆన%శీ%ద్, తాయప్ప, చంద్రాములు తదితరులు పాల్గొన్నారు.

# శివాని విశ్వరూపం" ..!




హనుమకొండ, మే 11(వుదయం జిల్లా ప్రతినిధి) : నేడు ప్రకటించిన ఎప్సెట్ మే 2025 ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు.
అరికెల నిస్సీ 1309, ఆరే హాసిని 1352, కోర్ ఓంచందర్ 2592, పాడి శ్రీవాణి 2785,
గుగులోత్ తరుణ్ 3299, గుగులోతు రమేష్ 3988, సల్మా 4527, మారం లక్ష్మణ్
4533, చంద్రశేఖర్ రాయ్
6680, డాడి నవ్య 6779,
యంబడి సింధు 8189,
వంగర ఆదిత్య 8697,
గుగులోత్ చందన 8981,
బదావత్ సింధు 9016,
కావటి వర్ష 9297, లేడ్ జీవన్
9971, వరుకోలు అనుష్క 10223, పోరెడ్డి హర్షవర్ధన్ 10409 గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన ఎప్సెట్ మే 2025 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తూ విభాగాలలో మంచి మార్కులు సాదించిన శివాని విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపల్స్ జి. సురేందర్ రెడ్డి, వి. చంద్రమోహన్, డైరెక్టర్లు టి. రాజు, ఎన్.రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి. అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. కొత్తూరు రంగాపురం గ్రామాల రైతుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

## నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.



ఖానాపురం మే 11 వుదయం ప్రతినిది.రైతులకు ప్రభుత్వ మద్దతు ధర కల్పించి రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రలలో ధాన్యమును కొనుగోలు చేసి రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు తెలిపారు. మండలంలోని కొత్తూరు, రంగాపురం గ్రామలలోని రైతులు నూతనంగా ఏర్పాటు చేసిన వారధి రైతు పొదుపు పరపతి మార్కెటింగ్ సహాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ల జగన్మోహన్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు గుగులోతు వెంకన్న, ఉపాధ్యక్షుడు దొంతురబోయిన రవి, కార్యదర్శి నాంచారి కుమారస్వామి,కోశాధికారి భూక్య వెంకన్నతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ నరసింహనాయక్, పిండి కుమార్, నాయకులు కోరే రాములు, వల్లే రవి, ఆరే సంపత్, దేవినేని వేణుకృష్ణ, వారధి సంఘం బాధ్యులు సభ్యులు రైతులు అమాలి కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.











నాగర్ కర్నూల్ మే 11(వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ భక్త లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో ఆదివారం నాడు శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం కుంకుమార్చనలు మరియు విశేష పూజలలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు మరియు అన్నప్రసాదమును స్వీకరించారు. సామూహిక కుంకుమార్చనలలో పాల్గొన్న వారికి గురు మాత గారు కాశంశెట్టి విజయలక్ష్మి స్వామి గారు వెండి లక్ష్మీదేవి నాణాన్ని బహుమతిగా ఇచ్చారు. భక్తులందరూ భక్తి శ్రద్ధలతో జయంతి వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని దేవాలయ కమిటీ వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్త్ కేర్ హబ్ గా జగిత్యాల...

- దయాలసిస్ సెంటర్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు...
- జగిత్యాల ఆసుపత్రికి ఎమ్మారై స్కాన్ మంజూరు...
- డాక్టర్లు సకాలంలో వైద్య సేవలు అందించాలి...
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల ప్రాధాన్యం ఇవ్వండి...
- నూరు శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులను చేయించండి...
- ప్రజలు ప్రభుత్వాసుపత్రులను వినియోగించుకోవాలి...
- విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు...
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ...
- జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బలోపేతంపై సమగ్రంగా సమీక్ష..






జగిత్యాల మే 09 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను అత్యుత్తమ హెల్త్ కేర్ హబ్ గా తీర్చిదిద్దటానికి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ అన్నారు ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో మెడికల్ అండ్ హెల్త్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ డీఎంఈ పరిధిలో ఉన్న ఆస్పత్రుల బలోపేతం పై ఆయా విభాగాల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అన్ని వివరాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారుల నుంచి ఆసుపత్రులు పని తీరు వైద్యుల సేవలు ప్రజల స్పందన ఇబ్బందులు దవాఖానాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి క్షుణ్ణంగా తెలుసుకున్నారు అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన వైద్య పరికరాలు అందజేస్తామన్నారు జగిత్యాల జనరల్ హాస్పిటల్ కు ఎమ్మారై స్కాన్ ను మంజూరు చేస్తామని తెలిపారు జిల్లాలో గల మూడు డయాలసిస్ సెంటర్లలో రోగులకు అత్యుత్తమైన సేవలు అందించాలని వారి పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు ఉత్తర తెలంగాణకు కీలక జిల్లా అయిన జగిత్యాల జిల్లాను వైద్య పరంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు వైద్యులు బాధ్యతయుతంగా పని చేయాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూటికి నూరు శాతం డెలివరీ లను ప్రోత్సాహించాలని ఆదేశాంచారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు ఇందుకు గ్రామ గ్రామాన అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు రోడ్ ప్రమాద బాధితులకు జగిత్యాల ధర్మపురి పరిధిలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామనీ వెల్లడించారు జిల్లాలో సెంట్రల్ డ్రగ్ సెంటర్ ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు డ్రగ్ సెంటర్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొన్నారు జగిత్యాల దయాలసిస్ సెంటర్లో రోగులకు మరింత అత్యుత్తమైన సేవలు అందేలా పకడ్బందీగా వైద్యులు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు ఆస్పత్రుల్లో వైద్యులు రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని వారి పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ అత్యుత్తమైన సేవలందించాలని సూచించారు సకాలంలో వైద్య సేవలు అందించని వైద్య అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు అయితే అధికారులు సిబ్బంది పని తీరును మరింత మెరుగుపరుచుకోవాలని ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వాసు పత్రుల్లో అత్యాధునికమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రభుత్వ అసుపత్రులను మరింత ప్రజల ఆదరించాలని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ సమీక్షలో ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఖాద్రి జి జి హెచ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ జిల్లా కు చెందిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు

# చిన్న శెట్టి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు



మే 11 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో మాజీ వైస్ సర్పంచ్ చిన్న శెట్టి సత్యనారాయణ కుమారుడు చిన్న శెట్టి శశి, శ్రావణి, దంపతుల వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు జలగం వెంకటరావు ఈ కార్యక్రమంలో జలగం వెంకటరావు అభిమానుల కోలాహలం మధ్య పలువురు ఫోటోలు దిగుతూ జలగం వారి కుటుంబంపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో చిన్న శెట్టి సత్యనారాయణ, డాక్టర్ మన్నెం రమేష్,వాసం శ్రీను రాణి, మీసాల సూరిబాబు,చిన్న శెట్టి యుగంధర్,చిన్నశెట్టి గోపి, పగడాల రాంబాబు, మురహరి నాగరాజు, చిన్నశెట్టి చిట్టిబాబు, బోయిన రామకృష్ణ,జలగం వాసు, చిన్న శెట్టి రాధా, మహాదేవ నరసింహాచారి, రావుల శ్రీను, సీనియర్ పాత్రికేయులు అడపా లచ్చయ్య దొర, రావు శ్రీధర్, పిట్టల రాంబాబు, కందుకూరి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు

# దేశ సంక్షేమం కోసం మోకాళ్లపై గూడెం మెట్లు ఎక్కిన మిత్రులు



లక్షెట్టిపేట, మే 11 (వుదయం ప్రతినిధి): పట్టణానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం ప్రధాన కార్యదర్శి నరేందుల సాహితి, కార్యనిర్వాహక కార్యదర్శి అక్కినపల్లి రాధిక, మిత్రురాలు అశ్విత లు మోకాళ్లపై సత్యనారాయణ స్వామి దేవస్థానం మెట్లు ఎక్కి దేశ సంక్షేమం కోసం, భారత జవాన్ల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మరో అన్నవరంగా పిలిచే గూడెం శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి మెట్లు మోకాళ్ళపై ఎక్కి ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు ఆ ముగ్గురు తమ మొక్కును నెరవేర్చుకున్నారు.

# ఆపరేషన్ సింధూర్ ప్రణాళికలో "భారతీయ జేమ్స్ బాండ్" - అజిత్ దోవల్

07 మే 2025 తొలి గడియల్లో నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ 1.0లో పాకిస్థాన్‌కు చెందిన 09 ఉగ్రవాదులను తయారు చేసే స్థావరాలు/ఫ్యాక్టరీలను భారత వైమానిక దళం అత్యంత కచ్చితత్వంతో విధ్వంసం చేయడంతో 100 మందికి పైగా ఉగ్ర మూరు?లు చనిపోయారు. భారత్ సంధించిన ఆపరేషన్ 1.0కు ప్రతి చర్యగా భారత జనావాసాలపై/మందిరాలపై/మిలటరీ స్టేషన్లపై పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, వవఫైటర్ జెట్లను లక్ష్యాన్ని తాకక ముందే భారతీయ సుదర్శన చక్రమైన ఎస్400 ఏరియల్ డిఫెన్స్ వ్యవస్థలు గాల్లోనే నిర్వీర్యం చేయడం జరిగింది. 22 ఏప్రిల్ 2025న పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల పాశవిక దుర్ఘటన అనంతరం తీసుకోవలసిన ప్రతీకార చర్యలను 15 రోజుల పాటు ఆలోచించడం, 07 మే రోజున ఆపరేషన్ సింధూర్ 1.0 ప్రారంభం కావడం జరిగింది. భారత కేంద్ర ప్రభుత్వంలో పంచ పాండవుల వలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రధాని జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్‌లు తరుచుగా మంతనాలు జరపడం, త్రివిధ దళాధిపతులకు ఆదేశాలివ్వడం జరిగినట్లా అర్థం అవుతున్నది.

భారతీయ జేమ్స్ బాండ్ – అజిత్ దోవల్:

[redacted]

ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. మోదీ తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక అజిత్ దోహల్ చాణక్య నీతి పని చేస్తున్నట్లు అర్థం అవుతున్నది. యుద్ధ వాతావరణం నెలకొన్న ఈ వేళల్లో నరేంద్ర మోదీకి నీడలా అజిత్ దోహల్ నడుస్తున్నారు. మిలటరీ ఆపరేషన్‌కు 'సింధూర్' అని నామకరణం చేయడం, ఆపరేషన్ సింధూర్ 1.0 ను విజయవంతంగా అమలు చేయడం, ప్రతి రోజు అధికారికంగా మీడియాలకు వివరించడానికి ఇద్దరు మహిళా సీనియర్ అధికారులు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీలను ఎంపిక చేయడం, అంతర్జాతీయ వేదికపై భారత వాదనలను స్పష్టంగా వినిపించగలగడం లాంటి ప్రత్యేక నిర్ణయాల్లో అజిత్ దోవల్ పాత్ర మురువలేనిదని గమనించాలి. అజిత్ దోవల్ జీవన ప్రస్థానం:

జనవరి 20, 1945న ఉత్తరాఖండ్‌లోని గర్వాల్‌లో అజిత్ దోవల్ జన్మించారు. పాఠశాల విద్య, ఢిల్లీ, అజ్మీర్‌లో పూర్తి చేసి ఆగ్రా యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పిజీ పూర్తి చేశారు. 1968లో ఐపిఎస్‌కు ఎంపికైన అజిత్, 1972లో ఇంటెలిజెన్స్ బ్యూరోలో పని చేయడం ప్రారంభించారు. మూడు దశాబ్దాలకు పైగా ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేసి ఆపరేషన్స్‌లో నిష్ణాతుడు అయ్యాడు. ఈశాన్య, సిక్కిజం, పంజాబ్, జె అండ్ కె రాష్ట్రాల్లో చొరబాటుదారులకు అడ్డు నిలిచారు. పాకిస్థాన్‌లో ఆరు ఏండ్లు పని చేసి, ఇంటెలిజెన్స్ బ్యూరోలో ఆపరేషనల్ వింగ్‌లో సేవలు అందించారు. అనంతరం లండన్‌లోకి ఇండియన్ హై కమీషన్‌లో పని చేశారు. మల్టీ ఎజెన్సీ సెంటర్, జయింట్ టాస్క్ ఫోర్స్‌లకు వ్యవస్థాపక చైర్మన్‌గా, 2004–05ల్లోనఐబి డైరెక్టర్‌గా ప్రత్యేక సేవలు అందించారు. 1989లో చిన్న వయస్సులోనే కీర్తి చక్ర పురస్కారం పొంది, ఇండియన్ పోలీస్ మెడల్స్, ప్రసిడెంట్స్ పోలిస్ మెడల్ పొంది పదవి విరమణ చేశారు.

# వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

మరికల్ మండలమే11(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని తో పటు వివిధ గ్రామాల నుండి రైస్ మిల్లులకు వచ్చే వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూసిపిఎం జిల్లా నాయకులు పి వెంకటేష్ రైతులు పండించిన వరి ధాన్యము దాదాపు నెల రోజులైనా కళ్ళల్ల ఉన్నావని మరియు లారీలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైస్ మిల్లర్స్ దగ్గర దాదాపు ఆఫ్ కిలోమీటర్ దూరంలో క్యూ లైన్ లలో ఉంటున్నావని అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి మిల్లలరపై ఒత్తిడి తెచ్చి వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వర్షానికి వరి ధాన్యం ట్రాక్టర్లలో లారీలలో అకాల వర్షాల వల్ల వారి ధాన్యం తడిస్తావని ఆయన అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# అర్హత లేని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రద్దు చేయాలి.

**రైతులను మోసం చేస్తున్న గణపతి రైతు పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘంను వెంటనే రద్దు చేయాలి.**
**కాంగ్రెస్ పార్టీ లీడర్ కో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం.**
**రైతుల కోసం ఏర్పాటు చేసిన సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలను నిర్వీర్యం చేస్తున్న అర్హత లేని కాంగ్రెస్ పార్టీ కొనుగోలు కేంద్రాలు.**
**వారం రోజులోనే సంఘం ఏర్పాటు రిజిస్ట్రేషన్ కొనుగోలు కేంద్రం మంజూరు.**
**ముడుపులకు అధికారులు అలవాటైపోయారా.**
**మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ చైర్మన.**



ఖానాపురం మే 11 (వుదయం ప్రతినిధి) మండలంలో ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కోఆపరేటివ్ బైల చట్టం నియమ నిబంధనల మేరకు లేని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అన్నిటిని తక్షణమే అధికారులు రద్దు పరిచి అర్హత ఉన్న సంఘాలకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ ఇంటివద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ మండలంలోని సహకార సంఘ%శీ% ద్వారా ఉన్న కొనుగోలు కేంద్రాలను నిర్వీర్యం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారం రోజులలొనే సంఘలను ఏర్పాటు చేసుకొని ఎలాంటి అర్హత లేకున్నా అట్టి సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయించుకోవడం అర్హతలను పరిశీలించే అధికారులు పార్టీ నాయకులకు తొత్తులుగా మారారా లేదా ప్రబోవలకు అధికారులు లొంగిపోయి ఎలాంటి అర్హత లేకున్నా అట్టి సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు ఇవ్వడం ఏమిటని వారు తీవ్రంగా విమర్శిస్తూ, అర్హతలేని సంఘాలకు ధాన్యం కొనుగోలు మంజూరు ఇవ్వడంతో అట్టి సంఘాల వారు రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తున్నారని దీనికి ఉదాహరణ మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన గణపతి రైతు పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రం నుంచి 875 బస్తాలతో వెళ్లిన లారీని మిల్లు వద్ద సెంటర్ కొనుగోలు ఇన్చార్జి మిల్లర్లు కుమ్మక్కై రైతుల వరి ధాన్యం దిగుమతి కావాలంటే అదనంగా బస్తాకు రెండు నుంచి నాలుగు కేజీల కటింగ్ కు అట్టి రైతులు ఒప్పుకుంటేనే మిల్లుల వద్ద దిగుమతి చేసుకుంటామని లేపోతే లేదని చెప్పడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఇలాంటి సంఘటనలు మరిన్ని కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్నాయో అని వారు రైతుల పక్షాన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కలగజేసుకొని కో-ఆపరేటివ్ చట్టం నియమ నిబంధన మేరకు అర్హత లేని వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను వెంటనే రద్దు పరిచి అర్హత ఉన్న సంఘాలకు మంజూరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ను కోరుతూ, రైతులకు వెన్నంటి ఉండే సహకార సంఘాలను బలోపేతం చేయడం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘాలకే పరిమితం చేయాలని అర్హతలేని పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల సంఘాలను తక్షణమే రద్దు పరచాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధికారుల పర్యవేక్షణ కరువవుతుందని మధ్య దళారుల ఆగడాలకు కొనుగోలు ఇన్చార్జిల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా కొనుగోలు ఇన్చార్జీలు అధికారులు రైతులను ఇబ్బందుల పాలు చేయకుండా మ్యాచర్ తేమశాతం 16 వచ్చిన వరి ధాన్యమును కొనుగోలు చేసిన వరి ధాన్యమును ఎలాంటి కోతలు విధించకుండా మిల్లర్లు దిగిమతి చేసుకోవాలని రైతుల పక్షాన పార్టీ పక్షాన డిమాండ్ చేస్తూ, రైతుల వరి ధాన్యం డబ్బులతో పాటు బోనస్ డబ్బులను కూడా రైతు ఖాతాకు జమ చేయాలని ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డి నాగార్జునరెడ్డి, ఎస్.కె మౌలానా, బూస అశోక్ యాదవ్, బందారపు శ్రీనివాస్ గౌడ్, పరుచూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయి చర్చ జరగాలి

**-రాష్ట్రాల వారిగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలి**
**-తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు**
**-బెంగుళూర్ లో దక్షిణాది రాష్ట్రాల జర్నలిస్టు సంఘాల సమావేశం**






బెంగళూరు మే 11 (వుదయం ప్రతినిధి) వివిధ రాష్ట్రాలలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్), రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రాల వారీగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలని, తద్వారా దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్దం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బెంగుళూర్ లో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) దక్షిణ ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్టు సంఘాల సమావేశంలో మామిడి సోమయ్య ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో సహా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఫలితంగా దాదాపు అన్ని రాష్ట్రాలలో 80 శాతం మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణతో సహా చాలా రాష్ట్రాలలో జర్నలిస్టులకు కనీస రక్షణ కరువైందని, జర్నలిస్టులకు రక్షణ, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఆరోగ్య భద్రత లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు వంటి చిన్న చిన్న సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా వివిధ జర్నలిస్టు సంఘాల ఐక్య కూటమితో ఛలో ఢిల్లీ ఆందోళనకు సిద్దం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఐఎఫ్ డబ్ల్యూజే దక్షిణాది ప్రాంత కన్వీనర్ కె.శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కేరళ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, కృష్ణన్, చెక్కుట్టి, భూపతి(తమిళ నాడు), ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారంభోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు.

**-రైతుల పొలంలో బోరుబావులను తవ్విస్తున్న జిల్లా అధికార యంత్రాంగం.**
**-మాచారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు గా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం.**



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....... గిరిజన ప్రజల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు చేయూతనందించడం కోసం బోరు బావి తవ్వించడం ద్వారా నీటి సదుపాయం కల్పించడం, సౌర విద్యుత్ ద్వారా పంపుసెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడం, రైతుల భూముల్లో పండ్ల తోటలు పెంచడం ద్వారా వారికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు వివరించారు. మే 18 తేదీన ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకానికి సంబంధించిన పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు . భూగర్భ జల అధికారులు సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్వించడం జరుగుతుందని వెంటనే సౌర విద్యుత్ ద్వారా బోరుబావులకు పంపు సెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. రైతులకు అవసరమైన పండ్ల తోట మొక్కలను సిద్దం చేస్తున్నామని వివరించారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్ డి వో మాధవి, గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి టి డి వో ఫిరంగి, డిపిఒ మోహన్ రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, ఐటిడిఏ అధికారి జాఫర్, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు,ఆర్ అండ్ బి డి ఈ జలంధర్,అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర ,ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మే 26న హసన్ పర్తిలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.

ధర్మసాగర్ మే 11 (వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం , హసన్పర్తి గ్రామంలో దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం రక్షింపబడి సామాజిక న్యాయం అందరికీ అందాలంటే బలమైన కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాల్సిన ఆవశ్యకత ఉందని నేదునూరి రాజమౌళి తెలిపారు. ఆదివారం రోజున హసన్ పర్తి మండలం సుబ్బయ్య పల్లె గ్రామంలో వస్కుల భరత అధ్యక్షతన శాఖ మహాసభ జరిగిన ది. ఈ మహాసభ కు ముఖ్యఅతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి హాజరై మాట్లాడుతూ, మే 26న హసన్ పర్తి హై స్కూల్ ఆవరణంలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మే 27 న శుభమస్తు గార్డెన్ లో మహాసభ 300 మంది ప్రతినిధులతో జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పోరాట రూపకల్పన చేయడం నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా హసన్ పర్తి ని శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. గతంలో హసన్ పర్తి శాసనసభ నియోజకవర్గంగా ఉండేదని పాలకుల యొక్క స్వార్థంతో నియోజకవర్గాన్ని మార్చారని ధ్వజమెత్తారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలు ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000, విద్యార్థినీలకు స్కూటీలు, ఆడపిల్లల పెండ్లికి తులం బంగారం, సన్న వడ్లకు 500 బోనస్, వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు డబుల్ పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల ఐకెపి కేంద్రాల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయలన్నారు. మెట్టు శ్యాంసుందర్ రెడ్డి సిపిఐ హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ బలమైన శాఖల నిర్మాణం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది ని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు సమావేశమునకు ముందు పుట్ట రాజు జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగినది సుబ్బయ్య పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్ట రాజు కమిటీ సభ్యులుగా పుట్ట ప్రశాంత్ శేఖర్ పుట్ట లక్ష్మణ్ పుట్ట మనోజ్ రాళ్ల బండి రాజు సుంచు బన్నీ పుట్ట రవీందర్ చుంచు కొమురయ్య పుట్ట తిరుపతి ఎన్నుకొనడం జరిగింది.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదాద్రి భువనగిరి /వుదయం పతినిధి :-మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని హరివిద్యాలయం పాఠశాలకు చెందిన 1995-1996 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం హైదరాబాదులోని సారధి గ్రాండ్ హొటల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన సంఘటనలను, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. మీరు అందించిన విద్యా జ్ఞానంతోనే తాము జీవితంలో స్థిరపడ్డామని విద్యార్థులు గురువులను కొనియాడారు. సమావేశానికి దబ్బేటి సోంబాబు గౌడ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, విష్ణుమూర్తి, రవి, గట్టు వెంకటేశ్వర్లు, రవీందర్, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ జలాల్, గాదనబోయిన నాగరాజు, అవిశెట్టి ప్రభాకర్, బత్తిని ప్రభాకర్ గౌడ్, అన్నదాస్ రాజేశ్వర్, శశికళ, జాయిని సంధ్య, సరిత, రజిత, శ్రీలత, స్వాతి, సునీత, ధర్మిశెట్టి శ్రీనివాస్, సురేష్, రమేష్, వి కుమార్, శివ పూర్ణ, శ్రీనివాస్ రెడ్డి, యాకు, శ్రీనివాస్, అన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మన్నె పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సేవాసమితి సత్కారం





మధిర మే 11 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షా ఫలితాలలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులను ఆదివారం పట్టణంలోని అభిరామ్ టవర్స్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో సేవా సమితి సభ్యుల సమక్షంలో ఆలా ఆరోగ్య వర ప్రసాదరావు ఆర్థిక సహకారంతో మెరిట్ విద్యార్థులను మెమొంటో మెడల్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు తల్లి సావిత్రి జ్ఞాపకార్థంగా మెరిట్ విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మొదటి తృతీయ తృతీయ స్థానాలు సాధించడంలో ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని తరువాత స్థానం ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థి నైపుణ్యతను గుర్తించి వారి తగ్గట్లు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠాలు బోధించడం వలన విద్యార్థులు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి కూడా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ,మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, కోశాధికారి లింగంపల్లి అప్పారావు, కష్టాల సతీష్, పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, సామినేని రామనాథం, ఏలూరి దుర్గాప్రసాద్, గాలి ప్రసాద్, చెడే రామకృష్ణారావు,నేరెళ్ల శ్రీనివాసరావు, చల్ల సత్యనారాయణ, పబ్బతి జగదీష్ (ఆర్టిఏ ఏజెంట్), మాచర్ల శ్రీనివాసరావు, భరత్ స్కూల్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, జల్లా రాధాకృష్ణమూర్తి, ఒట్టే సైదులు, చలువది కృష్ణమూర్తి (ఆర్టీసీ ఎంప్లాయిస్ రిటైర్డ్), కాజా శ్రీనివాసరావు, నకిరికంటి గోవిందు, ఎస్కే మౌలాలి, వేముల నవీన్ కుమార్, బాహటం శ్రీనివాసరాజు, కొత్తూరు నరసింహారావు, పసుమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**-గోపి రజక**



నాగర్ కర్నూల్ మే 11(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు ఉచిత కరెంటు బిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి. అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులకు బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు ఇచ్చి వృత్తిని ప్రోత్సహించాలని బీసీ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ను గతంలో రెండు సార్లు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కలిసి చెప్పడం జరిగింది కావున ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగ యువతకు మరియు వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు. జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ. మండల అధ్యక్షులు. కొత్ర మల్లేష్. జిల్లా కార్యదర్శి సురేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి రాములు. బొమ్మ కంటి సైదులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుడి జీవనోపాధికి కృషి చేసిన పుణ్య దంపతులు.



వరంగల్ ఈస్ట్ మే 11( వుదయం ప్రతినిధి). వరంగల్ లోని ఎంజీఎం ప్రాంగణంలో వ్యాపారం చేసుకుంటున్న దివ్యాంగుడు గత కొద్ది రోజుల క్రితము వీచిన భారీ వర్షానికి గాలికి డబ్బా మొత్తము వంగి, పనికిరాకుండా అయిపోయినది.. ఇట్టి విషయము జిల్లా దివ్యాంగుల సంఘం ద్వారా బొగ్గారపు రామకృష్ణ కి వివరించగా జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్న బత్తిని రాజు దివ్యాంగుడికి మరల జీవనోపాధి కల్పించుటకు వంకాయల వెంకటరమణారావు - చంద్రప్రభ పుణ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వ్యాపారం చేసుకొనుటకు డబ్బాను ఉచితంగా బహూకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం తరఫున వెంకటరమణారావు చంద్రప్రభ పుణ్య దంపతులు, కళ్యాణ్ లావణ్య, కిషన్ కుమార్, సాయి యశ్విత్, అక్షర కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కల్పించాలని ఇలాగే భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఇలా దివ్యాంగులకు అండగా ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తున్న రామకృష్ణ గారికి మరియు వారికి సహకరిస్తున్న దాతలకు దివ్యాంగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా అధ్యక్షులు గై సతీష్, పోరండ్ల సంపత్, విజయ్, అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు.

# భువిలో దేవతలు మన నర్సులు...

**-ఆపత్కాలంలో నర్సుల పాత్ర అనిర్వచనీయం...**
**-కోవిడ్ బాధితులకు అమ్మలా ప్రాణాలకు తెగించి సేవలు...**
**-నేడు మే 12 వ తేదీ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలు...**





జగిత్యాల మే 11 (వుదయం ప్రతినిధి) దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో రేయింబవళ్ళు రోగులను ప్రమాద భాదితులను కంటికి రెప్పలా కాపాడుతూ వారి బాగోగులు చూస్తున్నది నర్సులనేది జగమెరిగిన వాస్తవం వైద్యులతో పాటు నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివి కాలిన గాయాలతో దవాఖానా లకు వచ్చే భాదితులు అయినా రోడ్డు ప్రమాద క్షత గాత్రులు అయినా పురిటి నొప్పులతో వచ్చే గర్భిణీ లైన మరింకేవరి కయినా తోబుట్టువులు తల్లుల్లాగా మొదట సేవలు అందించేది వాళ్ళే కరోనా మహమ్మారి వైరస్ పరిస్థితుల్లో ఆసుపత్రులకు వచ్చిన కోవిడ్ బాధితులకు నర్సులు తమ ప్రాణాలను లెక్క చెయ్యకుండా వైరస్ ను ఎదురొడ్డి ఎందరికో ప్రాణాలు పోశారు కనిపించే దేవతలు గా మన నర్సులు నిలిచారు సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆ వీర వనితలకు ప్రాణాల పరి రక్షకులకు సెల్యూట్ కొడదాం... నర్సుల దినోత్సవం ఇలా మొదలైందనీ తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి బీసీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు హరి అశోక్ కుమార్ (జగిత్యాల) ఇలా వివరించారు నర్సు వృత్తి గౌరవానికి ప్రతీక అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు 1820 మే 12వ తేదీ 1854 లో క్రిమియన్ యుద్ధం సందర్భంగా 38 మంది నర్సుల బృందం గాయపడిన సైనికులకు విశిష్ట సేవలు తమ ప్రాణాలు లెక్క చేయక అందించారు అందుకు ఆ బృంద నాయకురాలు నైటింగేల్ మార్గ దర్శకురాలు నిరంతరం దాడులు జరుగుతున్న వేరవక రాత్రి అంతా సేవలు అందించేందుకు దీపం పట్టుకొని తిరిగేది దీంతో ఆమెను లేడీ విత్ ద ల్యాంప్ అని పిలిచే వారు ఇంటర్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ 1965 నుంచి ఈ రోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపు కుంటున్నారు నైటింగేల్ చేసిన త్యాగ పూరితమైన కృషి ఫలితంగా నేడు నర్సు వృత్తి కొనసాగడం మే కాదు వైద్య రంగానికి వన్నె తెచ్చింది తెలంగాణ ప్రభుత్వం నర్సులుగా పిలువబడుతున్న వారిని నర్సింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వం గుర్తించింది ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న నర్సులను తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నర్సింగ్ ఆఫీసర్లు గా గుర్తించింది దీంతో వారికి ప్రజల్లో గౌరవం లభించింది జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పని చేసి ఇటీవల రాయికల్ కు బదిలీ అయిన హెడ్ నర్సు ప్రమిత కు రాష్ట్ర స్థాయి వైద్య సేవా పురస్కారం అందుకున్నారు ఈ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్లోరేన్స్ లలిత మేరీ లు ఉత్తమ నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా అవార్డులు పొందారు జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలువురు నర్సింగ్ ఆఫీసర్లు ఏఎన్ఎం లు సైతం ఉత్తమ సేవలు అందిస్తున్నారు

**-లి6956 నర్సింగ్ పోస్టులకు నియామకాలులి...**

కొత్త నర్సుల అవసరం గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 జనవరి 31 న ఎల్బి స్టేడియంలో 6956 మందికి నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకు నియామక పత్రాలు అందజేశారు ప్రతి కుటుంబానికి మీరే డాటర్లు డాక్టర్లు అని కొత్తగా నియమకమైన నర్సింగ్ ఆఫీసర్లకు సూచించారు

**-లినర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు స్థిరీకరించాలిలి...**

హరి ఆశోక్ కుమార్ న్యాయవాది రాష్ట్ర గౌరవాధ్యక్షులు టీ బీసీ ఉద్యోగుల జేఏసీ

నర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు కొత్త పీఆర్సిలో ఫిట్మెంట్ 50 శాతం పైగా పెంచుతూ స్థిరీకరించాలి సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి రిస్క్ తదితర భత్యాలు పెంచాలి నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయమ్మ మరియమ్మ నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ రుదావత్ తదితరులు సైతం పీఆర్సీ చైర్మన్ ను కోరారు నర్సులు తమ ప్రాణాలకు తెగించి సేవలు చేస్తారు రోగులను ప్రమాద భాదితులను అమ్మలా అక్కలా చెల్లెమ్మలా కష్టకాలంలో రక్షిస్తుంటరు నర్సులంటే కొందరు చులకన భావంగా చూస్తుంటారు వారు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించాలి

**-నర్సింగ్ ఆఫిసర్లను గౌరవంగా చూడాలి లిప్రాణాలకు తెగించి సేవలు అందించాంలి...**

ప్రమిత హెడ్ నర్స్ వైద్య సేవా అవార్డు గ్రహీత రాయికల్

కరోనా వేవ్ ల్లో ప్రాణాలకు తెగించి కోవిడ్ వార్డుల్లో విధులు నిర్వహించాం భాదితులకు కుటుంబ సభ్యులే దూరంగా ఉన్న పరిస్థితుల్లో సహచర నర్సులు వైరస్ బారిన పడుతున్నా భయపడక మేము దగ్గరుండి అన్ని రకాలుగా భరోసా కల్పించగా ఎంతో మంది మళ్ళీ ఆరోగ్యంగా ఇంటికి వెళ్లడం ఎంతో సంతోషాన్నిచ్చింది డాక్టర్లు సూచించిన చికిత్సలను పరిపూర్ణంగా అందిస్తూ కంటికి రెప్పలా రోగులకు అంకిత భావంతో సేవలు అందిస్తున్నాం

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

**-టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



మెట్ పల్లి మే 11 (వుదయం విలేఖరి) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 7 లక్షల 60 వేల రూపాయల విలువ గల 17 చెక్కులను ఆదివారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో లబ్ధిదారులకు అందజేసిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతూ చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చికిత్సకు అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ సేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి మాజీ ఎంపిటీసీ మైస లక్ష్మి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కోన రాకేష్ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం మిట్టపల్లి మహేష్ మామిడి రాజశేఖర్ రెడ్డి కల్లెడ గంగాధర్ ఇప్పపెల్లి గణేష్ తోగిటి నాగరాజు మొగిలి రాజేందర్ బైండ్ల శ్రీకాంత్ వెంకటేష్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ సెక్రటరీగా మైస లక్ష్మి నియామకం

**-నియామక పత్రలను అందజేసిన కల్వకుంట్ల సుజిత్ రావు**



మెట్ పల్లి మే 11 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో గల టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో కోరుట్ల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ సెక్రటరీ గా నూతనంగా నియామకమైన మైస లక్ష్మి కార్యవర్గ సభ్యులుగా నియామకమైన ఓరుగొండ సరిత రాజోసి నాగ జ్యోతి చిలువేరి మాధవి లొందే ప్రతిమ లకు నియామక పత్రలను అందజేసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అనంతరం మహిళ కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ కల్లెడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ మిట్టపెల్లి మహేష్ గోపిడి నరేష్ మొగిలి రాజేందర్ తోగిటి నాగరాజు బైండ్ల శ్రీకాంత్ వెంకటేష్ యండి సల్మాన్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# మెగా మొబైల్ ఫెర్టిలిటీ క్యాంపు...

**-ఒయాసిస్ ఫెర్టిలిటీ జననీ యాత్రను ప్రారంభం...**
**-జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్**




జగిత్యాల మే 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ ఓల్డ్ హైస్కూల్లో భారత దేశంలోనే మెగా మొబైల్ ఫెర్టిలిటీ క్యాంపు ఒయాసిస్ ఫెర్టిలిటీ జననీ యాత్రను ఆదివారం ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లి కావాలని ప్రతి ఆడబిడ్డ ముఖ్యమైన కోరిక అని పిల్లలు కానీ వారికి ఇదొక చక్కని అవకాశం అన్నారు వ్యాపార ప్రకటనలు నమ్మి చాలా మంది మోసపోతారని ఒయాసిస్ జననీ యాత్ర అనేది ఒక మంచి ప్రయత్నం అన్నారు అవగాహన లోపం కూడా పిల్లలు కాకపోవడానికి ప్రధాన కారణమని అలాంటప్పుడు వైద్యులను సంప్రదించాలని మూఢ నమ్మకాలను నమ్మవద్దని అన్నారు మంచి అలవాట్లు జీవన శైలి ద్వారా సంతాన లేమి ఉచితంగా ఒయాసిస్ టీమ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం. డాక్టర్ పద్మిని డాక్టర్ శ్రీలత డాక్టర్ జిజ్ఞా డాక్టర్ సంయుక్త మాజీ కౌన్సిలర్ లు చుక్క నవీన్ తోట మల్లికార్జున్ కూతురు రాజేష్ నాయకులు డిష్ జగన్ చెట్పల్లి సుధాకర్ ఆనంద్ రావు దుమాల రాజ్ కుమార్ శ్రీనివాస్ కోటేశ్వర రావు తొలిప్రేమ శ్రీనివాస్ ములాసపు మహేష్ గట్టు రాజు ప్రభాకర్ రావు లింగన్న చిట్ల మనోహర్ జంగిలి శశి గంగాధర్ ఒయాసిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం



నారాయణపేట టౌన్ మే11(వుదయం ప్రతినిధి) పట్టణంలో నిత్యా హాస్పిటల్ లో ఆదివారం బిగ్ టివి, నిత్యా హాస్పిటల్ ఆధ్వర్యంలో జనరల్ వ్యాదుల పై నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరం విజయవంతం అయింది. ఈ శిభిరంలో 50మందికి ప్రముఖస్త్రీ వైద్య నిపుణురాలు యస్.శ్రీ వాణి,జనరల్ ఫిజీషియన్ కార్తీక్ గందె,చిన్న పిల్లల వైద్య నిపుణురాలు సునిది గందె పర్యవేక్షణలో వైద్య చికత్స తోపాటు ఉచితంగా మందులు పంపిణి చేశారు. అంతకు ముందు ఈశిభిరాన్ని జిల్లా వైద్యాఆరోగ్య శాఖాధికారి జయచంద్ర మోహన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాకేంద్రంలో జనరల్ వ్యాధులపై ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈకార్య క్రమంలో బిగ్ టివి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం.

**-అర్హులైన లబ్ధిదారులకు పరకాల ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.**



పరకాల మే 11 (వుదయం ప్రతినిధి): ఆదివారం పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదికలో గీసుగోండ సంగెం15,16,17 వ డివిజన్ లకు,పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్ నడి కూడా ఆత్మకూరు దామెర మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని,నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. గీసుకొండ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 40 లక్షల 13వేల రూ, సంగెం మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 41 లక్షల 65వేల 500రూ విలువ రూ,17 వ డివిజన్ కి చెందిన 13 మంది లబ్ధిదారులకు 4 లక్షల 37వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 1740 మందికి 5 కోట్ల 65 లక్షల 79 వేల 500 రూపాయల విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ కు ముంబాయిలో సన్మానం...



కోరుట్ల మే 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఆత్మీయంగా సన్మానించారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి రక్తం అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన సేవలను కొనియాడారు కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని అభివర్ణించారు కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని అన్నారు ఒకప్పుడు రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ప్రశంసించారు ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ మరి కొంత మంది రక్తదాతలను తయారు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి అధ్యక్షులు గుడ్ల మహేందర్ ఉపాధ్యక్షులు పిట్ల ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి చింతగింది ప్రసాద్ ఉప కార్యదర్శి కట్టెకోల రఘునాథ్ నల్ల రాజు కోశాధికారి భాస రాజ్ కుమార్ అల్లే అశోక్ ఆడెపు రాజు అవధూత ప్రకాష్ రాంపల్లి మహేష్ కటుకం వినోద్ అందే లక్ష్మీరాజం గోనె ప్రతాప్ గుద్దేటి నారాయణ గుద్దేటి గణేష్ పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్లలో 100 పడకల ఆసుపత్రి తో పాటు నియోజకవర్గ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయండి...

**-వైద్య ఆరోగ్య శాఖామాత్రికి వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల మే 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఆదివారం జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకునేందుకు విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసి కోరుట్ల నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో అసంపూర్తిగా ఉన్న 100 పడకల ఆసుపత్రిలో వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన సిబ్బందిని నియమించాలని కోరినట్లు తెలిపారు అలాగే మెట్పల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహను కలసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ధర్మపురి పర్యటనకు వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలంలో అంబులెన్స్ ను వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కోరారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు వీలైనంత త్వరగా నియోజకవర్గ సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ఎడ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామిని దర్శకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సుజిత్ రావు గోవర్ధన్



మేట్ పల్లి మే 11 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం మేడిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహెూత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ సేవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి కన్నడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ గోపిడి నరేష్ బైండ్ల శ్రీకాంత్ తో గీటి నాగరాజు వెంకటేష్ సల్మాన్ ఖాన్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ గా కల్వకుర్తి, రన్నర్ గా ఊరుకొండ పేట

**- బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మొదటి బహుమతి ప్రదాత**



ఊర్కొండ న్యూస్ 11 (వుదయం ప్రతినిధి)ఊర్కొండ: ఊరుకొండ పేట జడ్పీహెచ్ఎస్ మైదానంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉదయం కల్వకుర్తి, ఊరుకొండ పేట జట్టుకు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించిన ముఖ్య అతిథులు. టోర్నమెంట్ ఫైనల్లో కల్వకుర్తి 11 బుల్లెట్స్ విన్నర్ గా, ఊరుకొండ పేట రన్నర్ గా నిలవడం జరిగింది. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి దాత ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి 30 వేల రూపాయలు, రెండో బహుమతి దాత జర్పులవత్ రమేష్ నాయక్ 15వేల రూపాయలు, టోర్నమెంట్ జట్లకు షీల్డ్ దాత మ్యాకల శ్రీనివాసులు దాతలుగా వ్యవహరించడం జరిగింది. గెలుపొందిన జట్లకు ముఖ్య అతిథుల చేతుల మీదగా నజరానాతో పాటు షిల్డ్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊరుకొండ పేట మాజీ ఎంపిటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ఊర్కొండ పేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, ఊరుకొండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, నాయకులు వహిదోద్దీన్,మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి యువసేన సభ్యులు సందీప్, బండి మల్లేష్, నిర్వాహకులు ఊరుకొండపేట క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ ఆంజనేయులు(మాస్), అశోక్ రెడ్డి, శ్రీశైలం సిద్ధు, సీనియర్ క్రీడాకారులు జంగయ్య, షబ్బీర్, జహంగీర్, ఇబ్రహీం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాచూర్ ప్రీమియర్ లీగ్ 5 విజేత

-గోకమల్ల ఫైటర్స్
-ద్వితీయ స్థానంలో నిలిచిన చేతన స్ట్రైకర్స్
-తృతీయ స్థానంలో నిలిచిన శివాజీ వారియర్స్
-క్రీడలలో గెలుపోటములు సహజం
-కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్



వెల్దండ మే 11 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలో రాచుర్ గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది.ఆర్ పీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ 5 విజేతగా గోకమల్ల ఫైట ర్స్ నిలిచింది.ద్వితీయ స్థానంలో చేతన స్ట్రైక ర్స్ నిలిచింది.తృతీయ స్థానంలో శివాజీ వారియర్స్ నిలిచింది.విజేతగా గెలిచిన జట్టుకు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాద వ్,గున్నేళ్ళ శ్రీనివాస్ లు 30 వేల రూపా యల నగదుతో పాటు షీల్డ్ ను అందజేశారు.ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 20 వేల నగదు షీల్డ్ ను మాజీ సర్పంచ్ రామ చంద్రారెడ్డి అందజేశా రు.తృతీయ విజేత కు 15 వేలు షీల్డ్ ను మేఘ న ఫౌండేషన్ నిర్వాహకులు కరుణాకర్ దంప తులు అందజేశారు.ఈ సందర్భంగా కల్వ కుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాద వ్ మాట్లాడారు.. క్రీడలలో గెలు పోట ములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఉండా లని అన్నారు.చదువుతోపాటు క్రీడలలో రాణిం చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహకు లు గోకమల్ల రాజు మల్లోజు రాజు కృష్ణమా చారి శ్రావణ్ ప్రశాంత్ సాయి దుబ్బ వెంకటేష్ నాగ రాజు అనిల్ ప్రహ్లాద్ రవి వెంకటేష్ రణం నాయ కులు పర్వతాలు గుత్తి వెంకటయ్య రాధా కిషన్ గౌడ్ గుత్తి గోకమళ్ళ క్రాంతి బాల కృష్ణ గుత్తి చంద్ర శేఖర్ పాండు సురేందర్ శివ గోవర్ధన్ శ్రీనివాస్ కృష్ణయ్య శంకర్ రామార్జున్ క్రీడాకారు లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్కులర్ హాస్పిటల్

-ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...



మెట్ పల్లి మే 11 (వుదయం విలేఖరి) మెట్ పల్లి శ్రీ సత్య సాయి బాబా ఆలయంలో ఆదివారం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు జగిత్యాల జిల్లా మెట్పల్లిలో భారతదేశంలోనే అతిపెద్ద వాస్కులర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరాన్ని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించి ఉచిత రక్తనాళాల పరీక్షలు చేపట్టారు మెట్పల్లి సత్య సాయిబాబా కన్వీనర్ ర్యాగల్ల ఏలేశ్వర్ మాట్లాడుతూ ఈ రక్తనాళాల పరీక్ష క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇట్టి ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పైగా ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు ఇటువంటి సేవా కార్యక్రమాలు సమితి ద్వారా చాలా జరుగుతాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ర్యాగల్ల ఏలేశ్వర్ సమితి కన్వీనర్ బి శ్రీనివాస్ ఎన్ లక్ష్మణ్ గౌడ్ ఆర్ శంకర్ ఏ ఆనంద్ ప్రభు పావని విజయశ్రీ ఉమా హర్షిని తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కంఠ మహేశ్వరస్వామికి ప్రతి ఇంటి నుంచి జలాభిషేకం పూజలు.

-గౌడ సంఘం అధ్యక్షుడు గంగాపురం రమేష్ గౌడ్.



ఖానాపురం మే 11 వుదయం ప్రతినిధి మండల కేంద్రంలోని శ్రీ కంఠ మహేశ్వరస్వామికి ప్రతి ఇంటి నుంచి జలాలను తీసుకువచ్చి శ్రీ కంఠ మహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి జలాభిషేకం చేసినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు గంగాపురం రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వరస్వామికి రెండవ రోజు పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బుడిగ మనోహర్, మచ్చిక సదానందం, తోటకూరి రాజు, మెరుగు రవీందర్, మల్లం రమేష్, మచ్చిక అశోక్, మెరుగు రాజు, పుల్లూరి ఎలగౌడ్, తాళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# వుచెగూర్‌లో లిమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరంలి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభం



షాద్ నగం మే 11 వుదయం ప్రతినిధి:నందిగామ మండలంలోని చెగూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. లిమ్స్ హాస్పిటల్ మరియు బిగ్ టీవీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తక్కువగా పట్టించుకుంటున్నారు. ఇలాంటి శిబిరాలు ఎంతో అవసరం. డాక్టర్ రామ్ రాజ్ లాంటి నిబద్ధత గల వైద్యులు ముందుకొచ్చి సేవలు అందించడం అభినందనీయం.ప్రభుత్వంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు మేము పూర్తిగా మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు.డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ...పల్లెల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాలని మా లక్ష్యం. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థో, కంటి, డెంటల్, బీపీ, షుగర్, ఈసీజీ తదితర విభాగాల్లో వైద్యులు నిపుణ సేవలు అందించారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులు ఉచితంగా అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కలిగించడానికి సలహాలు కూడా ఇచ్చారు.గ్రామస్తులు మాట్లాడుతూ ...డాక్టర్ రామ్ రాజ్ సేవా తపనకు మేమంతా అభినందనలు తెలిపారు. ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తే ప్రజల ఆరోగ్య స్థితి మెరుగవుతుంది. బృందం ఎంతో శ్రమించి సేవలందించారన్న విషయం మాకు స్పష్టంగా కనిపించిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడంలో గ్రామ యువత, వాలంటీర్లు, స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించారు

# ఘనంగా కీర్తి శేషులు శ్రీరాముల శ్రీను జన్మదిన వేడుకలు



అన్నపురెడ్డిపల్లి మే 11: (వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కీర్తి శేషులు శ్రీరాముల శ్రీను, (ఎస్ ఐ) జన్మదిన వేడుకలను అభిమానులు స్నేహితులు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మళ్లీ వారిని ఒకసారి మనస్ఫూర్తిగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగాల శ్రీనివాసరావు, దుబాకుల రాము, చల్లా రమేష్,రాంకుశం రాజా, పానుగంటి రాఘవులు, రూంజా శ్రీను, నీలం సురేష్ఇ,నపనూరు రాంబాబు,దోసపాటి రాంబాబు, కుమ్మరకుంట్ల కుమార్, , కళ్లెం రాజేష్, గుజ్జా పూర్ణ, మరియు శ్రీరాముల శ్రీను, అభిమానులు పాల్గొన్నారు...

# ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను సన్మానించిన కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నేతలు...



కోరుట్ల మే 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వగృహం ఇందిరా భవన్లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లి నర్సయ్య యువజన కాంగ్రెస్ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు చిట్యాల సందీప్ మోహన్ రావు పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాజర్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# రాంనగర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి గంగపుత్ర సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక.

-ఎన్నికల అధికారిగా సంఘ గౌరవాధ్యక్షులు మాడవేణి నరేష్



కోరుట్ల మే 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రాంనగర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి గంగపుత్ర సంఘం కుల సంఘ ఎన్నికలు శాశ్వత గౌరవాధ్యక్షులు గంగపుత్ర ఎన్నికల అధికారి మాడవేణి నరేష్ ఆదివారం నిర్వహించారు ఇట్టి ఎన్నికల్లో భాగంగా సంఘ సభ్యుల సంఖ్య 108 కి చేరింది నూతన అధ్యక్షులుగా మాడవేణి సురేష్ ఉపాధ్యక్షులుగా గడ్డం అశోక్ ప్రధాన కార్యదర్శిగా దుప్పల రాజు సహాయ కార్యదర్శిగా తోకల శ్రీనివాస్ కోశాధికారిగా దువ్వాగ లింగయ్య కోలగానిగా దేశమేని రాజు రైటర్గా దేశవేణి ప్రసాద్ లు ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించారు

# ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

-జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మే 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల కంటి ఆసుపత్రి లో ఆపి రోటరీ క్లబ్, జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గం చెందిన 16 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఉచితంగా కళ్లా అద్దాలు మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ మూలసపు మహేష్ చెట్ల మనోహర్ ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆనందంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 11 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు అన్నారు కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పల్లె గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను ఆదివారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడిన అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తుందని అందుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరే నిదర్శనం అన్నారు లబ్ధిదారుల ఖాతాల్లో త్వరలోనే బిల్లులకు సంబంధించిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వేస్తుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి అన్నం అనిల్ బలిజ రాజారెడ్డి కొంతం నవీన్ ఎడ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కరపత్రాలు విడుదల



కాసిపేట మే 11 (వుదయం విలేకరి) నేడు జరగబోయే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం సోమగూడెం భరత్ కాలనీ లో కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా ముడిమడుగుల శంకర్ చీఫ్ ఇంజనీరింగ్ గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ చాకపల్లి వాస్తవులు, దాగం మల్లేష్ నేత, ముడిమడుగుల మహేందర్, జంబి మహేందర్ ఆదివాసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి లు మాట్లాడుతూ నేటి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు సోమవారం ఉదయం 11 గంటలకు చాటిపల్లి (రాళ్ల పేట) బెల్లంపల్లి నియోజకవర్గం మంచిర్యాల జిల్లా లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి శాసనసభ్యులు బెల్లంపల్లి గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సభ్యులు పెద్దపెల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ దాత ముడిమడుగుల విజయలక్ష్మి శంకర్ చీఫ్ ఇంజనీరింగ్ గిరిజన సంక్షేమ శాఖ పాల్గొంటారని అంబేద్కర్ వాదులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు దళితులు ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని కోరారు

# భార్య కాపురానికి రావడం లేదన్న మనస్తాపం తో ఉరి వేసుకుని ఆత్మహత్య



కాసిపేట మే 11 (వుదయం విలేకరి) కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి ట్యాంక్ బస్తి సోమ గూడెం గ్రామ శివారులో వేప చెట్టుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న గోపే సందీప్ (40) కాసిపేట ఎస్సై వి. ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోమగూడెం ట్యాంక్ బస్తి నివాసి అయిన గోపే సందీప్ అనే వ్యక్తి తన భార్య తో విభేదాలు ఏర్పడడం వల్ల, భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపం చెంది మద్యం మత్తులో ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.25 ని లకు ట్యాంక్ బస్తీ సోమగూడెం గ్రామ శివారులోని వేప చెట్టుకు చీరతో ఉరివేసుకొని చనిపోయాడని మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# అబూదాబిలో ఆస్కార్ అవార్డ్ గ్రహీత చెంద్రబోస్ జన్మదిన వేడుకలు



మెట్ పల్లి మే 11 (వుదయం విలేఖరి) గల్ఫ్ కార్మికుల పక్షాన ఆస్కార్ అవార్డ్ గ్రహీత చెంద్రబోస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ తెలిపారు ఏప్రిల్ 19వ తేదీన యూఏఈ మా గల్ఫ్ న్యూస్ వారు నిర్వహించిన్న కార్మిక గీతాలాపన కార్యక్రమంలో ఆస్కార్ అవార్డ్ గ్రహీత చెంద్రబోస్ గల్ఫ్ కార్మికులతో గడిపిన సమయం అదృష్టంగా భావిస్తున్నట్లు రాజా గౌడ్ అన్నారు శ్రీకాంత్ ఎడిటర్ చీఫ్ మా గల్ఫ్ న్యూస్ సౌమ్య రిపోర్టర్ మా గల్ఫ్ న్యూస్ యూఏఈ వారు మునుముందు కూడా కార్మికుల కోరకు ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరినట్లు రాజగౌడ్ తెలిపారు ఈకార్యక్రమంలో హైమధ్ మహేష్ ప్రవీణ్ నాజర్ కిరణ్ వేణు శ్రీనివాస్ ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం పంపిణీ.

-నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.



ఖానాపురం మే 11 (వుదయం ప్రతినిది) మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలగంపల రాజశేఖర్ ఇటీవలే యాక్సిడెంట్కు గురై మృతి చెందగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశం మేరకు మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల బిక్షంరెడ్డి, నాయకులు ఎడ్లవీర స్వామి, ముదుసు స్వామి, మర్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, మర్రి రాజాలు,మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వుదయం వార్తకు స్పందించిన అధికార యంత్రాంగం.

-ప్రభుత్వ నియమ నిబంధన మేరకు మిల్లర్లు వరి ధాన్యమును దిగుమతి చేసుకోవాల్సిందే.
-మిర్రలపై కొనుగోలు ఇన్చార్జిలపై ఆగ్రహం వ్యక్తం.
-సివిల్ సప్లై అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పిన రైతులు.
-సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి.



ఖానాపురం మే 11 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు ఇన్చార్జిల అశ్రద్ధ మిల్లుల వద్ద దిగుమతులలో మిల్లర్ల అవకతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్టు పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేసిన విషయంపై వుదయం దినపత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం హుటాహుటిన కదిలి నర్సంపేటకు చేరుకొని రైతుల ధాన్యం దిగుమతి కాకుండా ఆగి ఉన్న లారీని సందర్శించి వరి ధాన్యాన్ని సంబంధిత అధికార యంత్రాంగం పరిశీలించి సంబంధిత మిల్లర్లపై కొనుగోలు ఇన్చార్జిపై సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిఎం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వరి ధాన్యంను ప్యాడి క్లీనర్లలో శుభ్రం చేసిన ధాన్యమును గింజ తరుగు లేకుండా కాళీ బస్తా వెట్ వేసి కొనుగోలు చేయాలని కొనుగోలు ఇన్చార్జిలకు సివిల్ సప్లై డిఎం తెలుపుతూ, లారీలు ధాన్యమును ఎగిమతి చేసేటప్పుడే కొనుగోలు విద్యార్థులు ఒకటికి రెండుసార్లు ధాన్యం బస్తాలను పరిశీలించి అనంతరం సంబంధిత మిల్లుకు ధాన్యం పంపించాలని కొనుగోలు ఇన్చార్జిలకు తెలిపారు. ఏది ఏమైనా ప్రస్తుతం ఆగిన లారీలో కొన్ని బస్తాలు రంగు మారడంతో మిగిలిన రైతుల కూడా ఇబ్బంది ఏర్పడ్డట్లు సివిల్ సప్లై అధికారులు అంగీకరిస్తూ ఇలాంటి సంఘటన పురావతం కాకుండా సంబంధిత కొనుగోలు ఇంచార్జిలు కొనుగోలు కేంద్ర వద్దనే చూసుకోవాలని తెలుపుతూ మిల్లర్లు కూడా రైతులను ఎలాంటి ఇబ్బందుల గురిచేసిన ఉరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. గత రెండు మూడు రోజుల నుంచి ఎండనక వాననక కాపుల కాస్తు ఎదురు చూస్తున్న రైతుల ధాన్యమును సివిల్ సప్లై అధికారులు రైతులు ధాన్యమును ఎలాంటి కోతలు లేకుండా మిల్లులలో దిగుమతి చేయించడంతో అధికారులకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై టిడిపి సంధ్యారాణి, సివిల్ సప్లై డీఎస్ఓ క్రిష్టయ్య, క్వాలిటీ కంట్రోలర్ రిటైర్డ్ ఎస్బిఐ రాజయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధానికి బ్రేక్



**ఇంటర్నెట్ డెస్క్:** గత కొన్ని రోజులుగా భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్– పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు.

శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. "మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారు" అని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

ఉగ్రవాదంపై రాజీపడేది లేదు: జైశంకర్

ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

భారత్–పాకిస్తాన్ మధ్య ఘర్షణలు పూర్తిగా ఆగిపోవాలని కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే వెల్లడించారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. ఇప్పటిదాకా జరిగింది చాలు, ఇకనైనా ఘర్షణలకు తెరదించాలని భారత్, పాక్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తన వంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నానని సూచించారు. భారత్, పాక్ మధ్య శాంతి కోసం తాను చేయగలిగినదంతా చేస్తానని ప్రకటించారు.

## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి.. సీజ్‌ఫైర్‌పై కాంగ్రెస్

**ఢిల్లీ:** భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

స్వాగతిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా

భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ (%ణ+మీ%) సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు.



## పాపం పాకిస్తాన్
## భుకంపాలు, దాడులు, బాంబులు

**ఇస్లామాబాద్ :** ఓ వైపు సరిహద్దుల్లో భారత్‌తో ఘర్షణ పెట్టుకుని ఆ మంట ఆర్పుకోవడానికి కిందా మీదా పడుతున్న పాకిస్తాన్ కు వరుస భూకంపాలు సమస్యగా మారాయి. ఇటీవలి కాలంలో నాలుగు భూకంపాలు వచ్చాయి.శనివారం తెల్లవారుజామున కూడా భూకంపం వచ్చిటన్లుగా తెలుస్తోంది. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, గిల్గిట్–బాల్టిస్తాన్, పంజాబ్, సింధ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూకంపాల వచ్చాయి. గత 30 రోజులలో, పాకిస్తాన్‌లో 2.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 25 భూకంపాలు నమోదయ్యాయి. వీటిలో అత్యధిక తీవ్రత 5.7 మాగ్నిట్యూడ్‌తో ఏప్రిల్ 19, 2025న ఆఫ్ఘనిస్తాన్‌లోని అష్కాషమ్ సమీపంలో సంభవించింది.తాజాగా శనివారం తెల్లవారుజాము 1:44 గంటలకు పాకిస్తాన్‌లో 4.0 మాగ్నిట్యూడ్ తీవ్రతతో భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ (ఔఆ) ప్రకారం ఈ భూ కంపం వల్ల ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం నమోదు కాలేదు ఈ భూకంపం ఎక్కువ లోతు లేనిది కావడంతో ఉపరితలంపై ఎక్కువ ప్రభావం చూపుతాయి, కానీ ఈ భూకంపం తీవ్రత సాపేక్షంగా తక్కువగా ఉండటం పెద్ద నష్టం జరగలేదని భావిస్తున్నారు. మే 5,2024.2 మాగ్నిట్యూడ్ భూకంపం, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని చిత్రాల్ జిల్లా సమీపంలో, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వద్ద సంభవించింది. ఈ భూకంపం వల్ల కూడా నష్టం నమోదు కాలేదు, కానీ స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గత 25 సంవత్సరాలలో, పాకిస్తాన్‌లో సగటున సంవత్సరానికి 314 భూకంపాలు నమోదవుతున్నాయి, వీటిలో 4.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 172,5.0మాగ్నిట్యూడ్‌కు పైగా 11.8 భూకంపాలు ఉన్నాయి. 7.0 మాగ్నిట్యూడ్‌కు పైగా భూకంపాలు సగటున ప్రతి 7.8 సంవత్సరాలకు ఒకసారి సంభవిస్తాయి.2005లో సంభవించిన 7.6 మాగ్నిట్యూడ్ భూకంపం 74,000 మంది మరణాలకు కారణమైంది, ఇది అత్యంత వినాశకరమైన భూకంపాలలో ఒకటి. 1945లో 8.1 మాగ్నిట్యూడ్ భూకంపం తుర్బత్ సమీపంలో సంభవించింది, ఇది 1900 నుండి అత్యంత తీవ్రమైనది. తాజా భూకంపం తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ, పాకిస్తాన్‌లోని భూకంప ప్రమాదం ఎప్పటికీ ఉంటుంది.



లోతులేని భూకంపాలు తరచూ ఆఫ్టర్‌షాక్‌లకు దారితీస్తాయి.అయితే ఈ భూప్రకంపనలను కొంత మంది భారత్ చేసిన దాడులే కారణం అని చెబుతున్నారు కానీ ఎలాంటి ఆధారాలు లేవు.

**పాకిస్తాన్ ను ఆడేసకుంటున్న ఎంపీలు, ప్రజలు**

పాకిస్తాన్ ప్రభుత్వంపై అక్కడి ప్రజల్లోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్లమెంట్ ఎంపీలు ప్రభుత్వాన్ని చెడుగుడు ఆడుకుంటున్నారు. తాజాగా మహిళా ఎంపీ జరీన్ రియాజ్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె పాకిస్తాన్ పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ఖ్వాజా ఆసిఫ్ చేతకాని తనాన్ని ప్రశ్నించారు. ప్రధానంగా భారత్–పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గాం దాడి , "ఆపరేషన్ సింధూర్" సందర్భంలో పాకిస్తాన్ రక్షణ వైఫల్యాలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. జరీన్ రియాజ్ తన ప్రసంగంలో తీవ్రమైన స్వరంతో కఠిన సత్యాలు చెప్పారని సోషల్ మీడియాలో ప్రశంసలువస్తున్నాయి.పాకిస్తాన్ సైనిక సామర్థ్యం భారత్‌తో పోలిస్తే బలహీనంగా ఉందని, దీర్ఘకాల యుద్ధంలో పాకిస్తాన్‌కు విజయావకాశాలు తక్కువని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ సైన్యం బలహీనతలు, ఆర్థిక అస్థిరత, మరియు బలూచిస్తాన్ వంటి అంతర్గత సమస్యలను ఆమె లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఈ విషయాలు పాకిస్తాన్ పార్లమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.విపక్ష పార్టీలకు చెందిన వారు పాకిస్తాన్ ప్రధానిని తప్పు పట్టడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. షహబాజ్ షరీఫ్.. మోదీపేరు ఎత్తడానికి భయపడుతున్నారని మండిపడుతున్నారు. పిరికి ప్రధాని అని విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ సైనికాధికారి అయిన ఎంపీ.. పాకిస్తాన్ ను దేవడే కాపాడాలని కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఓ వైపు ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించలేకపోతోంది. ఉగ్రవాదులకు మద్దతుగా లేమని కూడా చెప్పలేకపోతున్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రభుత్వ పరువు తీస్తున్నారు విపక్ష ఎంపీలు.సమాధానం చెప్పలేకపోతోంది అక్కడి ప్రభుత్వం.

## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం'

భారత్ – పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. దేశంలో ఎప్పుడైనా (భవిష్యత్తులో) ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుందని హెచ్చరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని తన నివాసంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్, త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి భద్రతా సమావేశానికి అధ్యక్షత వహించిన కొద్దిసేపటికే ఈ ప్రకటన వెలువడింది. కాగా తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. పాకిస్తాన్ 26 భారత స్థావరాలపై దాడి చేసినందుకు ప్రతిస్పందనగా శనివారం తెల్లవారుజామున పాకిస్తాన్‌లోని నాలుగు వైమానిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసిన తరువాత ఈ సమావేశం జరిగింది. భారత్.. పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య జరుగుతున్న పరిణామాల గురించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాకు వివరించారు.



### దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం



**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. శనివారం సాయంత్రం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. అనంతరం దీన్ని భారత కూడా ధృవీకరించడంతో ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు దొరికింది. అనంతరం ఇండియన్ ఆర్మీ.. ప్రెస్ మీట్ నిర్వహించింది. ' దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం. ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది. పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది. భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు. పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు. భారత సైన్యం.. పాక్ ఆర్మీ బేస్ లను ధ్వంసం చేసింది. భారత్ పై కవ్వింపు చర్యలకు దిగి, పాక్ తీవ్రంగా నష్టపోయింది. ఎల్ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది. బారత్, పాక్ ల మధ్య ఒప్పందం కుదిరింది.

**భారత్–పాక్‌ల మధ్య కాల్పుల విరమణ**

భారత్–పాకిస్తాన్‌లు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా పేర్కొన్నారు. సాయంత్రం(శనివారం, మే10) 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు.ఈ రోజు మధ్యాహ్నం 3.35 గంటలకు పాక్ %ణ+మీ%.. భారత్ %ణ+మీ%కు ఫోన్ చేసి కాల్పులు విమరణ చేయాలని కోరినట్లు మిస్రీ పేర్కొన్నారు. పాకిస్తాన్ అభ్యర్థనతో.. భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు చెప్పారు. కాగా ఎల్లుండి (సోమవారం, మే 12) మధ్యాహ్నం 12 గంటలకు ఇరుదేశాల మిలటరీ జనరల్స్ మధ్య చర్చలు జరుగుతాయని ప్రకటించారు.

### మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు



**ఢిల్లీ:** ఈసారి దేశంలోకి నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయవ్య భారతం నుంచి సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది. ప్రస్తుతం ఇవి జూన్ 1 కంటే ముందుగా మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది. గతేడాది మే 30న రాగా.. 2023 జూన్ 8న, 2022 మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే ఎల్‌నినో పరిస్థితుల అవకాశాన్ని సైతం తోసిపుచ్చింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

### రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్




**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్, ఇతర రక్షణ ప్రాజెక్టులు ఆదివారం ప్రారంభం కానున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా వీటిని ప్రారంభిస్తారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.300 కోట్ల వ్యయంతో సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్‌ను నిర్మించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా దీనిని ప్రారంభిస్తారు. అలాగే ఏరోస్పేస్, రక్షణ రంగాలకు పదార్థాలను ఉత్పత్తి చేసే టైటానియం, సూపర్ అల్లాయ్స్ మెటీరియల్స్ ప్లాంట్ (స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్) నిర్మాణానికి శంకుస్థాన చేస్తారు. ఈ కాంప్లెక్స్‌లో డిఫెన్స్ టెస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ (డీటీఐఎస్)ను కూడా అభివృద్ధి చేస్తారు. కాగా, 2021 డిసెంబర్‌లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 80 ఎకరాల భూమిని ఉచితంగా ఇవ్వడమేగాక నిర్మాణ పురోగతిని నిశితంగా పరిశీలించిందని ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏసీఈవో శ్రీహరి ప్రతాప్ షాహి తెలిపారు. కేవలం 3.5 సంవత్సరాలలోపు ఈ ప్రాజెక్ట్ పూర్తైందని చెప్పారు. లక్నో నోడ్ ఇతర రక్షణ పరికరాలను కూడా ఉత్పత్తి చేస్తుందని, నగరంతోపాటు రాష్ట్రానికి రక్షణ రంగంలో కొత్త గుర్తింపును ఇస్తుందని అన్నారు. మరోవైపు తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

## బిజినెస్

### పాకిస్థాన్‌లో చమురు సంక్షోభం.. రాజధానిలో పెట్రోల్ బంకులు క్లోజ్




భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. భారత వైమానిక దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు మరో సంక్షోభం వచ్చిపడింది. భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 48 గంటల పాటు ఇస్లామాబాద్‌లోని అన్ని పెట్రోల్ బంకులను మూసివేస్తున్నట్టుగా అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు మాత్రం తెలిసి రాలేదు. కాగా, పాక్‌లోని 4 ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.

### పాకిస్తాన్‌కు అంతర్జాతీయ రుణ సంస్థల నుంచి భారీగా అప్పు!




గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ చివరకు పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుక అంగీకరించింది. 1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు.)అదే పాకిస్థాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించటంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకిం చడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వదలచిన 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండడంలో, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది.

# మే 15 వరకు పౌర విమానాల రాకపోకలపై ఆంక్షలు



ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయా లలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం–పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతదేశం–పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి. ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ –పోస్ట్‌ను షేర్ చేసింది. "విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగుతుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి" అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. "ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ధరపై ఒకేసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది" అని కంపెనీ పేర్కొంది.

# ఎఫ్‌ఎంసిజి అమ్మకాల్లో మందగమనం



రోజవారి అవసరాల కోసం అత్యంత ఎక్కువగా ఉపయోగించే ఎఫ్‌ఎంసిజి అమ్మకాలు మందగించాయి. ప్రస్తుత ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో వీటి విక్రయాలు ఏకంగా 5.1 శాతం క్షీణించాయని నీల్సన్‌ఐక్యూ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. పానియాలు, కస్మోటిక్స్, ప్యాకేజింగ్ ఫుడ్, క్లీనింగ్ ఉత్పత్తులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర ఉత్పత్తులు ఎఫ్‌ఎంసిజి రంగంలోకి వస్తాయి. తక్కువ విలువ కలిగి ఎక్కువగా అమ్ముడయ్యే ఈ ఉత్పత్తుల అమ్మకాలు 2024 ఇదే మార్చి త్రైమాసికంలో 6.1 శాతం వృద్ధిని సాధించాయి. గడిచిన ఐదు త్రైమాసికాల నుంచి వీటి వృద్ధి సన్నగిల్లిందని నీల్సన్ రిపోర్ట్ పేర్కొంది. గ్రామీణ మార్కెట్ పట్టణ మార్కెట్ కంటే వేగంగా వద్ధి చెందుతూనే ఉంది. ఈ మార్కెట్ పట్టణాల కంటే గ్రామీణంలో ఎక్కువగా పెరుగుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు అంతంత మాత్రంగానే నమోదయ్యాయి. "2024 తొలి త్రైమాసికంలోని డిమాండ్‌తో పోల్చితే 2025 ప్రథమ త్రైమాసికంలో గ్రామీణ వినియోగదా రుల డిమాండ్ స్వల్పంగా పెరిగింది. పట్టణ మార్కెట్లతో పోల్చితే గ్రామీణ మార్కెట్లే మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పెరుగుదల, మార్కెట్లలో మార్పుల వల్ల చిన్న సంస్థలు, అన్‌బ్రాండెడ్ సంస్థలు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమా సికంలో అహార వినియోగ వృద్ధి 6 శాతం నుంచి 4.9 శాతా నికి పడిపోయింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగం అమ్మ కాల్లో 5.7 శాతం పెరుగుదల చోటు చేసకుంది. అయితే.. గతేడాది మార్చి త్రైమాసికంలో 10.8 శాతం వృద్ధితో పోల్చితే చాలా తక్కువ." అని నీల్సన్‌ఐక్యూ రిపోర్ట్ పేర్కొంది.

## స్పోర్ట్స్

# ఆసియా కప్ స్థానంలో ఐపీఎల్.. బీసీసీఐ వ్యూహం ఫలించేనా!




సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం పాటు వాయిదా పడింది. వారం తర్వాత పరిస్థితి ఏంటీ? అనేది ఇప్పుడు అభిమానులతో పాటు ఫ్రాంచైజీ యజమానులకు అంతుచిక్కడం లేదు. అయితే.. బీసీసీఐ మాత్రం త్వరలోనే మిగతా 16 మ్యాచ్‌లకు కొత్త షెడ్యూల్ ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. త్వరితగతిన టోర్నీని నిర్వహించడంపై దృష్టి సారించిన భారత బోర్డు.. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశముంది. వాటిలో ఆసియా కప్ ఆతిథ్యాన్ని వదులుకోవడం ఒకటి. ఇక రెండోది బంగ్లాదేశ్‌తో పర్యటనను రద్దు చేసుకోవడం. వీటిలో ఏదో ఒకటి సాధ్యమైనా ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో 18వ సీజన్ తదుపరి మ్యాచ్‌లు ఆడించేందుకు వీలుంటుంది. ఇంతకూ.. బీసీసీఐ వ్యూహం ఫలించేనా? అనేది అందరినీ ఆలోచింపజేస్తుంది.

**ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో**

'దేశంలో నెలకొన్న పరిస్థితులు.. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేశాం. ప్రస్తుతానికైతే లీగ్ నిర్వహణపై తుది నిర్ణయానికి రాలేదు. అయితే.. ఈ మూడు రోజుల్లో ఏం జరుగుతుంది? అనేది ఆసక్తిగా గమనిస్తున్నాం. పరిస్థితులు చక్కబడ్డాక కొత్త షెడ్యూల్ ప్రకటిస్తాం' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయని క్రిక్‌బజ్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లను ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో నిర్వహిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అది కూడా రెండు మూడు డబుల్ హెడర్‌లు ఆడించడం ద్వారా తక్కువ సమయంలోనే ఐపీఎల్‌ను పూర్తి చేయవచ్చని బీసీసీఐ భావిస్తోందట. ఆగస్టులో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. అదే సమయంలో ఇంగ్లండ్ వేదికగా ది హండ్రెడ్ లీగ్ షురూ కానుంది. ఆగస్టు 5 నుంచి 31 వరకు జరిగే ఈ లీగ్ కోసం విదేశీ ఆటగాళ్లు కొందరు ఐపీఎల్‌ను వీడాల్సి రావచ్చు. ఇక సెప్టెంబర్‌లో కరీబియన్ ప్రీమియర్ లీగ్ ఉంది. ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ 21 వరకూ ఈ టోర్నమెంట్ సాగుతుంది. అయితే.. బీసీసీఐ వినతి మేరకు వెస్టిండీస్ బోర్డు సీపీఎల్ తేదీలను మార్చే అవకాశం ఉంది. కానీ, భారత బోర్డు మాత్రం ఆసియా కప్ ఆతిథ్యం వదులుకోవడం లేదా తటస్థ వేదికపై జరిపించడం ద్వారా.. ఐపీఎల్‌ను విజయవంతం చేసే అవకాశముంది. టీ20 ఫార్మాట్లో జరిగే ఈ 17వ ఎడిషన్ తేదీలు, వేదికలో మార్పు చేర్పులపై బీసీసీఐ ప్రతిపాదన చేస్తే.. అందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

### లంకతో ఫైనల్.. టైటిల్‌పై కన్నేసిన భారత అమ్మాయిలు..!




వన్డే వరల్డ్ కప్ ముందు భారత మహిళల జట్టు ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో శ్రీలంకతో తలపడనుంది. టాపార్డర్, మిడిలార్డర్ సమిష్టిగా రాణిస్తుండడం, బౌలర్లు చెలరేగుతుండడంతో టీమిండియాకు విజయావకాశాలు మెరుగ్గానే ఉన్నాయి. అయితే.. చమరి ఆటపట్టు బృందాన్ని తక్కువ అంచనా వేయడానికి లేదు. లీగ్ దశలో ఇరుజట్లు చెరొక మ్యాచ్ గెలుపొందాయి. దాంతో, ఆదివారం ప్రేమదాస స్టేడియంలో జరుగబోయే బిగ్ ఫైట్‌లో విజయం ఎవరిని వరిస్తుంది? ట్రోఫీని ముద్దాడేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది. టీ20 వరల్డ్ కప్‌లో దారుణ ప్రదర్శన తర్వాత భారత జట్టు పుంజుకుంది. ముక్కోణపు సిరీస్‌లో సమిష్టిగా రాణిస్తూ శ్రీలంక, దక్షిణాఫ్రికాలకు చెక్ పెట్టింది. ఆరంభ పోరులో ఓపెనర్లు ప్రతీకా రావల్ అర్ధ శతకంతో రెచ్చిపోగా లంకపై 9 వికెట్ల తేడాతో గెలుపొందింది హర్మన్‌ప్రీత్ సేన. ఆ తర్వాత సఫారీలను 15 పరుగుల తేడాతో చిత్తు చేసింది. అయితే.. తదుపరి పోరులో శ్రీలంక 3 వికెట్లతో విజయం సాధించి భారత్‌కు షాకిచ్చింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికాను ఓడించిన ఇండియా.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో ఆతిథ్య లంకను ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. ఆదివారం 4:30 గంటలకు మ్యాచ్ షురూ కానుంది

**ట్రోఫీ కల సాకారం**

నిరుడు ఆసియా కప్ ఫైనల్లో భారత జట్టు ఆధిపత్యానికి శ్రీలంక గండి కొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్ బృందానికి షాకిస్తూ శ్రీలంక విజేతగా నిలిచింది. దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో లంక బౌలర్ల ధాటికి భారత్ 165 పరుగులకే పరిమితమైంది. ఛేదనలో ఆదిలోనే వికెట్లు పడినా హర్షిత సమరవిక్రమ 69 అజేయంగా నిలిచి చిరస్మరణీయ విజయంతో ట్రోఫీ కలను సాకారం చేసింది.

### పోరాడి ఓడిన యువ షట్లర్లు.. పతక ఆశలు ఆవిరి..!



తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత యువ షట్లర్ల పోరాటం ముగిసింది. దాంతో, పతక ఆశలు ఆవిరయ్యాయి. శనివారం జరిగిన సెమీఫైనల్లో ఆయుష్ శెట్టి ఉన్నాతి హుడాలు ఓటమి పాలయ్యారు. తమ తమ విభాగాల్లో అద్భుత విజయంతో పతకంపై ఆశలు రేపిన వీళ్లు.. ఊహించని పరాజయంతో టోర్నీ నుంచి నిష్క్రమిచారు. పురుషుల సింగిల్స్‌లో భారత సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌ను ఇంటికి పంపిన ఆయుశ్.. సెమీస్‌లో స్థానిక ఆటగాడు చౌ థియెన్ జోరు ముందు నిలవలేకపోయాడు. హెూరాహెూరీగా తలపడిన ఈ యంగ్‌స్టర్ చివరకు 18–21, 17–21తో మ్యాచ్ చేజార్చుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో అసమాన విజయాలతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన ఉన్నాతి కఠినమైన ప్రత్యర్థిని చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో హుంగ్ యీ టింగ్‌ను ఓడించింది. అయితే.. అదే జోరును సెమీస్‌లో చూపించలేకపోయింది. జపాన్ షట్లర్ తొమొక మియాజకీతో 43 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో 19–21, 11–21తో ఓటమి పాలైంది.


# చక్కని ఆరోగ్యం

## మీ మూడ్ సరిగ్గాలేనప్పుడు, మీరు తీసుకోవల్సిన 7 ఆహార పదార్థాలు !



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మీ మూడ్ సరిగ్గాలేనప్పుడు, మీరు తీసుకోవల్సిన 7 ఆహార పదార్థాలు !మనోవేదనను ఎదుర్కోవడం నిజంగా చాలా కష్టతరమైనది. ముఖ్యంగా, శరీర హార్మోన్లలో వచ్చే అసమానతలను మీరు నియంత్రించక పోవడం వల్ల సంభవిస్తాయి.కాబట్టి మీరు చాలా బాధాకరమైన పరిస్థితులను తట్టుకోవడంలో అలిసిపోయి ఉంటే, అలాంటి సందర్భంలో మీరు ఏడవడానికి సిద్ధమయినట్లయితే మీరు నిజంగా అదృష్టవంతులు. మీరు మనోవేదనకు గురైనప్పుడు మీరు తీసుకోవల్సిన ఆహార పదార్థాల గురించి ఈ వ్యాసం ద్వారా మనము తెలుసుకుందాము !చ 1 కొబ్బరి :కొబ్బరికాయలు 'మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్ల'తో పుష్కలంగా నిండి ఉండటం వల్ల, అవి మీ మెదడు ఆరోగ్యాన్ని సంరక్షించడమే కాక, మీ మానసిక స్థితిని సరిచేయడానికి సరిగ్గా సరిపోతాయి. అలాగే ఇవి సహజ సిద్ధంగానే తీపిని కలిగి ఉంటాయి.కాబట్టి మీరు మనోవేదనకు గురైనప్పుడు, కొబ్బరిని వినియోగించినట్లయితే మీరు త్వరగా మంచి మానసిక స్థితిని పొందుతారు.చ 2 డార్క్ చాక్లెట్ :మీరు ఒక ఔన్స్ పరిమాణంలో డార్క్ చాక్లెట్ను తినడం వల్ల, కార్టిసోల్ మరియు కేతకొలామైన్ అనబడే ఒత్తిడి హార్మోన్ల స్థాయిలను తగ్గిస్తుంది అని అధ్యయనంలో బయటపడ్డాయి.దట్టమైన మేఘాలతో ఆకాశంలో కనువిందు చేసే సమయంలో, పాలతో కలిపి డార్క్ చాక్లెట్లను తీసుకోవడం వల్ల మీరు మరింత ఉత్సాహంగా ఉండగలుగుతారు.చ 3 పాలకూర :ఆకుపచ్చని ఆకుకూరలు మీ మానసిక స్థితిని సరిచేసి మిమ్మల్ని సాధారణ స్థాయికి తీసుకువచ్చే విషయంలో మొట్టమొదటిది కాదు, కానీ వాటిలో దాగున్న రహస్యమైన శక్తులను గూర్చి మీరు తెలుసుకున్నట్లైతే ఆశ్చర్యపోతారు.మీకు కావలసిన కిరాణా జాబితాలో ఖచ్చితంగా ఏదో ఒక ఆకుకూరను చేర్చండి, మంచి ఫలితాలను పొందండి.చ 4 గుడ్లు :ఈ ముఖ్యమైన ప్రోటీన్ ఆహారం, మీ మానసిక స్థితిని అనుకూలముగా మార్చే ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలను, ఇతర విటమిన్లను సమృద్ధిగా కలిగి ఉంటాయి. అంతే కాకుండా, వాటిలో ఉండే ప్రోటీన్లు మిమ్మల్ని సంతృప్తి చెందేలా చేసి, మీలో మానసిక ఆనందానికి కారణమవుతాయి.చ 5 టమోటాలు :టమోటాల తొక్కలో లైకోపీన్స్ చాలా ఎక్కువ స్థాయిలో లభిస్తుంది, అది మీ మెదడు పై అద్భుతంగా పనిచేసే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న సమ్మేళనాలతో సమృద్ధిగా ఉంటుంది. కాబట్టి మీరు డల్ (నిస్తేజం) గా ఉన్నప్పుడు కొన్ని టమోటాలను వినియోగించడం చాలా మంచిది.నిజానికి, టమోటా సలాడ్కు కొన్ని చుక్కల ఆలివ్ ఆయిల్ను కూడా జోడించవచ్చు, ఎందుకంటే మీ ప్రేగుల నుంచి లైకోపీన్ను శోధించడాన్ని మెరుగుపరుస్తుంది.చ 6 తేనె :కాఎమ్ఫెఫరోల్ ఉ క్వెర్సెటటిన్ల వంటి సమ్మేళనాలను తేనె కలిగి ఉంటుంది, ఇవి మీ మెదడును ఆరోగ్యంగా ఉంచి, ఒత్తిడిని దూరంగా ఉంచుతుంది. అంతే కాకుండా, ఇది సాధారణ చక్కెర కంటే 5 రెట్లు తియ్యగా ఉంటుంది. అందువలన, దీనిని చాలా తక్కువ పరిమాణంలో తీసుకునేటప్పుడు పూర్తి స్థాయిలో తీపిని ఆస్వాదించేందుకు ఇదొక మంచి మార్గం.

## వేసవిలో పచ్చిమామిడిపండ్లు ఆరోగ్యానికి మేలు.!



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): వేసవిలో మనకు మామిడిపండ్లు చక్కని పోషకాలను అందించడమే కాదు, శక్తిని కూడా ఇస్తాయి. వేసవిలో మన శరీరం తరచూ అధిక ఉష్ణోగ్రతలకు లోను కావడమే కాదు, డీహైడ్రేషన్‌కు గురి అవుతుంది. అలా జరగకుండా ఉండాలంటే పచ్చి మామిడి కాయలతో జ్యూస్ చేసుకుని తాగాలి. ఇది వేడిని తగ్గిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా చూస్తుంది. పచ్చి మామిడి కాయలను తినడం లేదా వాటి జ్యూస్ తాగడం వల్ల జీర్ణాశయ సమస్యలు నయమవుతాయి.3పచ్చిమామిడి కాయలను తినడం వల్ల చిగుళ్ల నుంచి రక్తం కారే సమస్య తగ్గుతుంది. చిగుళ్లు, దంతాలు దృఢంగా మారుతాయి.

## వెన్నను రోజూ తినడం వల్ల ఎన్నో లాభాలు..!

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): వెన్నతింటే మనకు ఆరోగ్యకర ప్రయోజనాలే కలుగుతాయి. వెన్న మేథాశక్తిని పెంచుతుంది.

చురుగ్గా ఉండేలా చేస్తుంది. దీంతోపాటు వెన్నను రోజూ తినడం వల్ల ఇతర ఎన్నో లాభాలు కలుగుతాయి. వెన్న శరీర మెటబాలిజం ప్రక్రియను మెరుగు పరుస్తుంది. వెన్నను తినడం వల్ల పొడి దగ్గు తగ్గుతుంది. చర్మంపై ఉండే మచ్చలు పోతాయి.

పిల్లలకు రోజూ వెన్న తినిపిస్తే వారి మేథాశక్తి పెరుగుతుంది.

నీరసించే పిల్లలకు, బలహీనులకు, గుండె బలం తక్కువగా ఉన్నవారికి వెన్న అత్యుత్తమంగా పనిచేస్తుంది.

## పసిపిల్లల కొరకు బేబీ వాకర్ వాడటం సురక్షితమేనా?

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): జీవితంలో అమూల్యమైన బహుమతులు అయిన మన పిల్లలకు మనకు చేతనైనంతలో ప్రతిదీ ఉత్తమమైనవి ఇవ్వడానికి ప్రయత్నిస్తాం. చాలాసార్లు మన స్నేహితులు మరియు బంధువులు పిల్లల విషయంలో రకరకాల సలహాలు ఇచ్చినప్పటికీ, మన మనసుకు సరైనదిగా తోచినదే మనం చేస్తాం. పిల్లలు, ముఖ్యంగా పసిపిల్లలు తమ భావాలను వ్యక్తీకరించలేరు కనుక తల్లిదండ్రులు వారి బాగోగుల పట్ల అధికంగా ఆందోళన చెందుతారు. చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. వారు వేసుకునే బట్టలు నుండి వారికై ఉపయోగించే బేబీ గేర్ వరకు ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటారు, ఎందుకంటే అవి సురక్షితమైనవి కాకుంటే విషమ పరిస్థితులు ఎదుర్కోవలసి ఉంటుంది.పిల్లలను సురక్షితంగా ఉంచడం ప్రతి తల్లి మరియు తండ్రి యొక్క బాధ్యత. ఈ విషయంలో ఎటువంటి రాజీకి ఆస్కారం లేదు. మీ బిడ్డ తన వయసుకు పరిమితమైన మైలురాయిని చెరుకుంటున్నారో లేదో గమనించి అందుకు తగిన తోడ్పాటును అందివ్వాలి. మీ పిల్లలు నడిచే దశకు చేరుకున్నపుడు, వారికి ప్రోత్సాహం అందించడానికి మీరేమి చేస్తారు? చాలా సంవత్సరాలుగా, మీరు తల్లిదండ్రులు పిల్లలకు నడక నేర్పడానికి వాకర్ ను ఉపయోగించడం చూసి ఉంటారు. మీరు కూడా మీ బాల్యంలో వాకర్ నే ఉపయోగించి ఉంటారు. అప్పటికి ఇప్పటికీ మీరు గమనించే తేడా ఏమిటంటే దాని తయారీ, బ్రాండ్ మారి అధునాతన హంగులు సమకూరాయి. ఇన్ని హంగులున్నప్పటికి ప్రస్తుత తల్లిదండ్రుల మెదడులో మెదిలే ప్రశ్న ఏమిటంటే అటువంటి వాకర్ ను వాడటం బిడ్డకు శ్రేయస్కరమేనా? కాదా?వాకర్ అనేది పిల్లలకు నడకను నేర్పేందుకు వాడే ఒక రకమైన యంత్రం. దీనికి చక్రాలతో కూడిన ఫ్రేములతో పాటు కూర్చునేందుకు వీలుగా ఒక సీటు అమర్చబడి ఉంటుంది. కొన్ని వాకర్లలో బిడ్డను సరైన స్థితిలో నిలిపి ఉంచి, కాళ్లతో చుట్టుపక్కల నడవడానికి వీలుకల్పించే విధంగా బెల్ట్ ఉంటుంది.భద్రతా నిపుణుల సూచనల మేరకైతే కనుక బేబీ వాకర్లను వాడరాదు. ప్రముఖ బేబీ గేర్ సంస్థ వారు తయారు చేసిన వాకర్లు వాడిన పిల్లలలో పలు ఆరోగ్య సమస్యలు మరియు భద్రత విషయంలో ప్రమాదకర అంశాలు ఎదురయ్యాయి. పరిశోధకులు కూడా బేబీ వాకర్ల ఉపయోగాన్ని బలంగా వ్యతిరేకిస్తారు. బేబీ వాకర్లు బిడ్డలు నడవడానికి సంసిద్ధంగా లేనప్పటికీ, వారిని నడవడానికి ఉసిగొల్పే విధంగా ఈడుస్తాయి. (నిజానికి నడిచే తరుణం ఆసన్నమైనప్పుడు వారంతట వారే అడుగులు వేసి మిమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేస్తారు).పిల్లలు తమ వేసే అడుగులపై నియంత్రణ ఉండదు కనుక, వాకర్లో ఉన్నప్పుడు వారు ప్రమాదకరమైన వస్తువుల వైపు పరుగులు పెట్టడానికి ఆస్కారం అధికంగా వుంటుంది. వాకర్లో ఉన్న పిల్లలు వేడి కాఫీని ఒంపుకుని కాలిన గాయాలకు గురవ్వటం లేదా హీటర్లు మరియు ఈత కొలనుల వైపుగా జారుకోవడం వంటి సంఘటనలు గురించి మీరు వినే ఉంటారు. కొన్నిచోట్ల పిల్లలు వాకర్ల వలన మెట్ల మీద నుండి జారిపడి ఎముకలు విరగటమో లేదా బలమైన గాయాలవటమో జరుగుతుంటాయి.పరిశోధన సమాచారం ప్రకారం, వాకర్లు పిల్లల వృద్ధికి ఏ విధంగా కూడా దోహదపడవు. అది పిల్లల నడక నేర్పడానికి వాడే ఒక ప్రమాదకరమైన వస్తువు. కొన్ని వాకర్లు మాత్రం పిల్లలు తమ చేతులతో పట్టుకునే వీలుండి, కాళ్లతో నెడుతూ ముందుకు కదిలేలా రూపకల్పన చేయబడి ఉంటాయి. వీటిని పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడి నడవడానికి సంసిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించగలరు. ఇటువంటి వాకర్ ను వాడటం వలన పిల్లల ఎదుగుదలకు ఎటువంటి ఆటంకం ఉండదు. ఏ రకమైన వాకర్ ను వాడినప్పటికీ పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి.బిడ్డ యొక్క ఎదుగుదల: మీరు మీ పిల్లల శారీరక -మానసిక ఎదుగుదలకై వారిని ఆడుకోవడం మరియు కొత్త విషయాలు నేర్చుకోవడంలో నిమగ్నం చేయాలనుకుంటే, ఒక స్టేషనరీ ప్లే మ్యాట్ లేదా ప్లే సెంటర్ ను ఉపయోగించండి. దీనివలన మీ పిల్లలు ఎల్లప్పుడు ఏదో ఒక పని చేస్తూ ఉంటారు, పైగా సురక్షితంగా ఉంటారు. వీటి వలన పిల్లలు ఒక నిర్దిష్టమైన ప్రదేశంలోనే ఉండి వినోదాన్ని కూడా పొందుతారు.జన్మనిచ్చినందున మీ పిల్లల రక్షణ బాధ్యత సంపూర్ణంగా మీదే! కనుక మీరు అత్యంత అధునాతనమైనదైనా కానీ వాకర్ ను కొనకపోవడమే ఉత్తమం. బిడ్డ తనకు తానుగా నడవడానికి సమాయత్తం అయినప్పుడు మాత్రమే తన నడక అనే మైలురాయిని చేరనివ్వండి. వారిచేత బేబీ గేర్లను ఉపయోగింపజేసి బలవంతంగా నడిపించకండి. వారు పసిపిల్లలుగా కొంతకాలం మాత్రమే ఉంటారు. ఆ సమయంలో వారంతట వారినే కావలసినంత సమయం తీసుకుని ఎదగనివ్వండి. దీనివలన మీ బిడ్డ ఆనందంగా, ఆరోగ్యంగా ఎదగటమే కాదు ప్రశాంతంగా పెంచుతున్నామన్న భావన మీకూ ఉంటుంది.



## ఎముకల సమస్యలకు ఇంటి చిట్కాలు



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): ఇటీవల పరిశోధకులు, ఒక ఆరు అంగుళాల అస్థిపంజరం కనుగొన్నారు, ఇది ఒక గ్రహాంతరవాసిగా ఊహాగానానికి కూడా దారితీసింది. కానీ తరువాత ఈ అస్థిపంజరం ఒక మానవునిదని తెలిసి అవాక్కయ్యారంతా. ఆశ్చర్యంగా ఉంది కదా ?మరింత పరిశోధన చేసిన తర్వాత , ఈ అస్థిపంజరం జన్యు సంబంధిత సమస్యలు కలిగి నెలలు నిండకుండా పుట్టిన ఒక ఆడ శిశువుది గా గుర్తించారు.ప్రధానంగా ఈ సమస్య ఎముకల పటుత్వ లోపం కారణంగా సంభవించినది. అనేకమంది ప్రజలు ఎముకల నొప్పులకు , జాయింట్ పెయిన్స్‌కై అనేక మందులను వాడుతూ కనిపిస్తుంటారు. అంతగా సర్వసాధారణమైన సమస్యగా మారిపోయింది.కొన్ని పరిశోధనల ప్రకారం పెద్దలలో మూడింత ఒక వంతు ఈ జాయింట్ పెయిన్స్ సమస్యలతో భాధపడుతున్నారని అంచనా. తరచుగా కీళ్ళ నొప్పి సంభవించే ప్రాంతాలైన వెన్ను కింది భాగం, మెడ, మోకాలు, నడుము, తొంటి భాగం మరియు భుజాలు ప్రధానంగా ఉంటాయి.ఆర్థరైటిస్ ఫౌండేషన్ ప్రకారం దవడ, మోకాలు, నడుము, మెడ మరియు వెన్ను పైభాగాన ఉమ్మడి నొప్పి ఎక్కువగా ఉంటుంది.ఎముకల సమస్యలను నివారించడానికి, అనేక ఇంటి చిట్కాలు ఉన్నాయి, అవి నొప్పి నివారణకు మందులపై ఆధారపడకుండా మరియు నొప్పి పెరుగకుండా చూడడంలో సహాయం చేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.ఎముక సమస్యలకై ఇంటి నివారణా చర్యలు:ఎముకల సమస్యలకు ఇంటి చిట్కాలు 1. ఎప్సోమ్ ఉప్పుఎప్సోమ్ ఉప్పు మెగ్నీషియం మరియు సల్ఫేట్ల మిశ్రమాన్ని ఎక్కువగా కలిగి ఉంటుంది. ఈ ఎప్సోమ్ ఉప్పుకు నొప్పిని మంటను తగ్గించే గుణాలు కలిగి ఉన్న కారణంగా కండరాల నొప్పులకు సత్వర ఉపశమనాన్ని ఇవ్వగలదుస్నానం చేయు నీళ్ళలో 2 కప్పుల ఎప్సోమ్ ఉప్పును వేసి 20 నిమిషాలు అందులో మునుగునట్లు ఉండండి, లేదా 2 కప్పుల ఎప్సోమ్ ఉప్పును కలిపి ఉన్న నీటిలో టవల్ ను ముంచి నొప్పి కలిగిన భాగంలో అద్దడం ద్వారా అయినా తక్షణ ఉపశమనాన్ని పొందవచ్చు.ఎముకల సమస్యలకు ఇంటి చిట్కాలు 2. హాట్ మరియు కోల్డ్ ప్యాక్స్వెంటనే నొప్పి ఉపశమనం కోసం, ఒక చల్లని ఐస్ ప్యాక్ మరియు లేదా వేడి నీళ్ళ కాపడం బాగా పని చేస్తాయి. ఇది జాయింట్ పెయిన్స్ కి తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది.మొదట, 20 నిమిషాలు బాధిత ప్రాంతంలో వేడి నీళ్ళలో ముంచిన తువాలుతో కాపడం చేయండి.తరువాత, 20 నిమిషాలు చల్లని ఐస్ ప్యాక్ తో ఆ ప్రాంతాన మర్ధనలా చేయండి.రోజులో పలుమార్లు దీనిని చేయండి, ఉపశమనంతో పాటు కండరాలు సడలించుటలో సహాయం చేస్తుంది. ఎముకల సమస్యలకు ఇంటి చిట్కాలు 3. కాల్షియం తీసుకోవడం పెంచండిఆరోగ్యకరమైన మరియు బలమైన ఎముకలను ఏర్పరచడానికి మరియు నిర్వహించడానికి కాల్షియం అవసరం. కాల్షియం తగ్గు స్థాయిలో ఉన్నప్పుడు ఎక్కువ ఎముక నష్టానికి లోనవ్వడం మరియు ఎముకల సాంద్రత తగ్గడం జరుగుతుంది.ఆకు కూరలు, బ్రోకోలీ, కాలే వంటివి తీసుకోండి. బీన్స్, టోఫు మరియు ముడి శెనగలు , డ్రై ఫ్రూట్స్ లలో కూడా కాల్షియం పుష్కలంగా ఉంటుంది.4. విటమిన్ ఆవిటమిన్ ఆ శరీరానికి అందడానికి అత్యంత సహజ వనరు సూర్యకాంతి. బలమైన మరియు ఆరోగ్యకరమైన ఎముకలు కోసం విటమిన్ డి అవసరం.పాలు, తృణధాన్యాలు, నారింజ రసం, రొయ్యలు, గుడ్డు పచ్చ సొనలు మరియు ట్యూనా వంటి ఆహార పదార్థాలలో విటమిన్ ఆ అధికంగా ఉంటుంది. 5. కొబ్బరి నూనెతో మసాజ్ చేయండికొబ్బరి నూనె మోకాలి కీళ్ళ నొప్పి చికిత్స కోసం ఒక అద్భుతమైన ఇంటి చిట్కాగా చెప్పబడింది.వేడి కొబ్బరి నూనె 2 టీస్పూన్స్ తీసుకుని నొప్పిగా ఉన్న ప్రాంతంలో మసాజ్ చేయండి. రోజులో వీలైనన్ని సార్లు చేయడం మంచి ఫలితం ఇస్తుంది. 6.అల్లం టీఅల్లం కీళ్ళ వాపుని నయం చేసే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది.కత్తిరించిన్వా స్పూన్ అల్లం ముక్కలను ఒక కప్పు వేడి నీటిలో చేర్చండి.కొన్ని నిమిషాలు బాగా మరగబెట్టండి. దీనిలో తేనెని కలిపి సేవించండి. దీనిలో టీ పొడి కలుపుకోవడం మీ ఇష్టం. కానీ పాలతో కంటే, నీటితో అల్లం టీ తీస్కోవడం మేలు. 7.రోజ్మేరీ ఆయిల్రోజ్మేరీ చమురు నొప్పు ప్రభావిత ప్రాంతాల్లో సర్క్యులేషన్ పెంచడానికి సహాయపడుతుంది మరియు కీళ్ళలో ాఎనిీలతిజీశ్రీ ద్రవనీ హెచ్చుతగ్గులను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. తద్వారా ఉపశమనం లభిస్తుంది.రోజ్మేరీ నూనె కొన్ని చుక్కలను నొప్పి ప్రభావిత ప్రాంతాలలో వేసి కీళ్లపై మసాజ్ చేయండి. 8. ఆపిల్ సైడర్ వెనిగర్ఆపిల్ సైడర్ వెనిగర్ ఆరోగ్యకరమైన కీళ్ళను నిర్వహించడానికి ఉపయోగపడే అనేక ముఖ్యమైన ఖనిజాలను కలిగి ఉంటుంది.ఒక గ్లాసు నీటిలో ఆపిల్ సైడర్ వెనిగర్ 1-3 టీస్పూన్లు జోడించండి. ఈ మిశ్రమాన్ని రోజులో మూడుసార్లుగా త్రాగడం వలన ఎముక సంబంధిత సమస్యలకు చెక్ పెట్టవచ్చు. 9. పసుపునొప్పులను తగ్గించడం లో జాయింట్ పెయిన్స్ ఉపశమనానికి పురాతనకాలంనుండి మనదేశంలో వాడుతున్న అద్భుతమైన ఔషధం పసుపు.టీ స్పూన్ పసుపు ను ఒక కప్పు వెచ్చని నీటి లో కలపండి.రోజులో మూడు సార్లు సేవించడం ద్వారా ఉపశమనం పొందగలరు. 10. ఫిష్ ఆయిల్ఎక్కువగా ఒమేగా 3 ఫాటీ యాసిడ్స్ మరియు విటమిన్ డి పుష్కలంగా ఉన్నందువలన చేప నూనె ఎముకల సాంద్రతను ఆరోగ్యకర రీతిలో పెంచుటకు సహాయం చేస్తుంది.మీ భోజనం ముందు రోజుకు ఒకసారి సాల్మోన్ వంటి మంచి నీటి చేపలు తినండి లేదా చేప నూనె మందులు తీసుకోవడం మేలు.

## చర్మ మరియు కేశ సంరక్షణ కొరకు కరివేపాకుతో గృహవైద్యం



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): ప్రతి స్త్రీ అందమైన చర్మం మరియు ఆరోగ్యవంతమైన జుట్టు కోసం కలలు కంటుంది. పొడవైన,దట్టమైన, నల్లని, చిక్కులులేని పట్టుకుచ్చు లాంటి జుట్టు మరియు కాంతివంతంగా మెరిసే చర్మం మహిళల్లో అందంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.ఆధునిక జీవనశైలి జుట్టు రాలడం, చిన్నవయసులోనే జుట్టు నెరవడం, కాంతివిహీనమైన చర్మం వంటి అంతులేని సౌందర్య సమస్యలకు దారితీస్తుంది. కాలుష్యం, సరైన ఆహారం తీసుకోకపోవడం, విటమిన్ లోపాలు మొదలైన వాటి వలన ఇలా జరుగుతుంది.సహజసిద్ధమైన పద్ధతులను అనుసరించి ఈ సమస్యలను పరిష్కరించుకోవడం సర్వోత్తమం.అనేక రకాలైన శిరోజ మరియు చర్మ సమస్యల నివారణకు కరివేపాకు అద్భుతంగా పనిచేస్తుంది.ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో దశాబ్దాలుగా కరివేపాకును ఆహార పదార్థాలను తయారిలో విరివిగా వాడుతున్నారు. చర్మ మరియు కేశ సంరక్షణ కొరకు ఇది బాగా పనిచేస్తుంది. దీనిలో జుట్టు ఎదుగుదలకు, చర్మ సంరక్షణకు అవసరమైన అనేక ఖనిజాలు, విటమిన్లు తగినంతగా ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు అమైనో ఆమ్లాలు జుట్టు రాలడాన్ని చాలా వరకు అరికడతాయి.కనుక మనము అందాన్ని కాపాడుకునేందుకు కరివేపాకును ఏ విధంగా వాడవచ్చో తెలుసుకుందాం! చర్మం కొరకు:1. మెరిసే చర్మం కొరకు:కరివేపాకును బ్లెండర్ లో వేసి మెత్తని పేస్టుగా చేయండి. దీనిలో చిటికెడు పసుపు వేసి బాగా కలపండి. మొటిమల సమస్య బాగా ఉన్న చర్మంపై దీనిని ఒక రెండు రోజుల పాటు పూయండి. మెరిసే నునుపైన చర్మాన్ని సొంతం చేసుకోండి. 2. ముడుతలు లేని చర్మం కొరకు:కొంత కరివేపాకు పొడిని తీసుకుని ముల్తానా మట్టిలో కలపండి. దీనికి కొన్ని చుక్కలు రోజ్ వాటర్ కలిపి పేస్టుగా చేయండి. దీనిని ముఖానికి, మెడకు పట్టించి బాగా ఆరాక కడిగేయండి. కరివేపాకు ఫ్రీ రాడికల్స్ తో పోరాడి చర్మాన్ని మృదువుగా మరియు ఆరోగ్యంగా మారుస్తుంది. ముల్తానా మట్టి అధికంగా ఉన్న జిడ్డు తొలగిస్తుంది. 3. మొటిమల యొక్క మచ్చలను తగ్గిస్తుంది:మొటిమలు మిగిల్చిన మచ్చలు చాలా మొండిగా ఉండి ఒక పట్టాన సులువుగా వదలవు. వీటిని మీరు కరివేపాకుతో తగ్గించుకోవచ్చు. కరివేపాకులను ముద్దగా చేసి దానికి కొంత నిమ్మరసం కలిపి మచ్చలున్న చోట రాసుకోండి. పది పదిహేను నిమిషాల తరువాత చల్లని నీటితో శుభ్రం చేసుకోండి. నిమ్మరసం సహజ యాస్ట్రిజంట్ గా పనిచేసి, కరివేపాకుతో కలిపి క్రమం తప్పకుండా వాడినప్పుడు, సమయం గడిచే కొద్దీ మంచి ఫలితమిస్తుంది.జుట్టు కొరకు:కరివేపాకులో సహజంగా శిరోజాల ఎదుగుదలకు అవసరమయ్యే పోషకాలు ఉన్నందున, దీనిని విరివిగా వాడితే మీ జుట్టు తప్పక పెరుగుతుంది.మీకు కావలసినవల్లా కొన్ని కరివేపాకులు మరియు కొంత పెరుగు. కొన్ని కరివేపాకులలో పెరుగు కలిపి మెత్తని పేస్టుగా నూరండి. ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు బాగా పట్టేటట్లు జుట్టుకు రాసుకోండి. ఫలితాలు త్వరగా రావాలంటే ఇలా వారానికి రెండు సార్లు చేయండి.2. జుట్టు రాలడాన్ని అరికడుతుంది:కరివేపాకుకు జుట్టు పలచబడటాన్ని తగ్గించి తద్వారా జుట్టు రాలడాన్ని అరికట్టే గుణం ఉంది. కొన్ని కరివేపాకులను పాలతో కలిపి మెత్తని పేస్టుగా చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించి గంట లేదా రెండు గంటల పాటు ఆరనివ్వండి.బాగా ఆరాక కడిగేయండి. క్రమం తప్పకుండా ఇలా చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది. 3. చిన్నవయసులోనే జుట్టు నెరవడాన్ని అరికడుతుంది:వైద్యపరంగా జుట్టు నెరవడాన్ని అనేక కారణాలు ఉన్నాయి. ఇది అధికంగా రసాయనాలు వాడటం, ఒత్తిడికి లోనవ్వటం లేదా వారసత్వం వలన జరగవచ్చు. ఇటువంటి సమయంలో కరివేపాకు మీకు అక్కరకు వస్తుంది. వర్జిన్ ఆలివ్ ఆయిల్ ను వేడిచేసి దానిలో కొన్ని కరివేపాకు ఆకులను వేయండి. అవి ఆకుపచ్చని రంగులోకి మారిన తరువాత మాడుకు బాగా పట్టించి 30 నిమిషాల తరువాత కడిగేయండి. 4. రసాయనాలతో చికిత్స చేసిన జుట్టు కొరకు:రసాయనాలతో చర్య చెందించినపుడు, జుట్టు పటుత్వాన్ని కోల్పోతుంది. కేశ నిపుణులు శిరోజాలకు రసాయన చికిత్స తీసుకున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు. ఇటువంటి సమయంలో మీరు కరివేపాకును ఉపయోగించవచ్చు. కొబ్బరినూనెను బాగా వేడిచేసి దానిలో కొన్ని కరివేపాకు ఆకులను వేయండి. కొంతసేపు వాటిని బాగా నాననివ్వండి. దీనిని మాడుకు బాగా పట్టించి షాంపూతో కడిగేయండి. 5. మీ ఆహారంలో భాగంగా మార్చుకోండి:ఆరోగ్యకరమైన, దట్టమైన జుట్టు కోసం సరైన ఆహారం తీసుకోవడం కూడా అవసరమే! మీ శరీరానికి ఎలా అయితే బాహ్యా పోషణ, అంతః పోషణ అవసరమవుతాయో, అదేవిధంగా జుట్టుకు కూడా అవసరమే! కరివేపాకును అదే విధంగా లేదా పొడి రూపంలో ఆహారంతో తీసుకుంటే చాలా సహాయ పడుతుంది.

ఏడాది పొడవునా మార్కెట్లో లభించే అద్భుత ఆహారం కీర. వేసవిలో శరీరానికి చాలా మంచిది. ఇందులో దాదాపు 95% నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోస ఏడాది పొడవునా మార్కెట్లో లభించే అద్భుత ఆహారం. వేసవిలో కీరదోస తినడం శరీరానికి చాలా మంచిది. ఇందులో దాదాపు 95% నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో

## ఏ ఆహారాలు తింటే 'విటమిన్-డి' లభిస్తుంది..?

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మన శరీరంలో జరిగే అనేక జీవక్రియలకు విటమిన్ డి ఉన్న ఆహారాన్ని రోజూ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉందని అందరికీ తెలిసిందే. కానీ నేటి తరుణంలో విటమిన్ డి చాలా మందికి సరిగ్గా అందడం లేదు. కొన్ని ఆహారాలు తింటే విటమిన్ డీ పుష్కలంగా లభిస్తుంది. చీజ్‌లో విటమిన్ డి అధికంగా ఉంటుంది. దీంతోపాటు చీజ్ వల్ల శరీరానికి రోజూ కావల్సిన కొవ్వు, కాల్షియంలు లభిస్తాయి. పుట్టగొడుగుల్లోనూ విటమిన్ డి సమృద్ధిగానే ఉంటుంది. చేపల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. కోడిగుడ్లలో ఉండే పచ్చని సొనలో విటమిన్ డి పుష్కలంగా దొరుకుతుంది.

# సినిమా



## తెరపైకి వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబో!

ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నాడు నటుడు విక్టరీ వెంకటేశ్. ఈ చిత్రం దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా అనంతరం తన తదుపరి సినిమా విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు వెంకీ. ఇప్పటికే పలు కథలు విన్న ఆయన, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. చాలా కాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతుండగా, తాజాగా ఇది ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇటీవలే వెంకటేశ్‌తో కలిసి కథా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది చివరిలో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వెంకటేశ్ మరియు త్రివిక్రమ్ కలయికలో వస్తున్న తొలి సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఈ చిత్రాలకు ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణ లభించింది. దీంతో, వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. వింటేజ్ వెంకటేశ్‌ను మళ్లీ చూడబోతున్నామంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## 'బద్మాషులు' వచ్చేస్తున్నారు

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'బద్మాషులు'. శంకర్ చేగూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై బి. బాలకృష్ణ, సి. రామ శంకర్ నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మరియు టీజర్‌కు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన లభించింది. గ్రామీణ నేపథ్యంలో సహజమైన హాస్యంతో, ఆకట్టుకునే కథనంతో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుంది. దర్శకుడు శంకర్ చేగూరి రిఫ్రెషింగ్ టేకింగ్‌తో, రెండు గంటల పాటు నవ్వులు పూయించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పాత్రలు సహజంగా, స్థానికతను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులకు 'మన ఊరి కథ' అనే భావనను కలిగించనున్నాయి.



## భారత్-పాక్ సరిహద్దు ఉద్రిక్తతపై జాన్వీ కపూర్ ఆందోళన..


భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందిస్తూ.. వార్తా ఛానెళ్లు, సామాజిక మాధ్యమాల్లో చోటు చేసుకున్న సరిహద్దు ఘటనల దృశ్యాలు సినిమా సన్నివేశాలను తలపించాయని, ఇటువంటి పరిస్థితులను తాను జీవితంలో చూస్తానని ఊహించలేదని జాన్వీ తెలిపారు. సరిహద్దుల్లో నెలకొన్న గందరగోళం తనను తీవ్ర కలవరానికి గురిచేసిందని ఆమె పేర్కొన్నారు. "ఇన్నాళ్లూ విదేశాల్లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు శాంతి కోసం కోరుకున్నాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మన తలుపు వద్దకు చేరింది," అని జాన్వీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణకు దారితీసిన ఆగ్రహం, నొప్పి తనకు అర్థమవుతున్నాయని, అయితే ఇరువైపులా అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లడం తనను భయానికి గురిచేస్తోందని ఆమె అన్నారు. ఏ కారణంతోనైనా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని జాన్వీ అభిప్రాయపడ్డారు. "ఇది భారతీయ స్వభావానికి విరుద్ధం. మనం ఎప్పుడూ దురాక్రమణదారులం కాదు. ఇతరుల భూభాగంలోకి చొరబడటం, మనల్ని ఆహ్వానించని వారిపై మన అభిప్రాయాలను రుద్దటం మన సంప్రదాయం కాదు," అని ఆమె స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పిరికి దాడులను ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు గట్టిగా తిరిగి కొట్టిందని, ఇకపై సహనం చూపేది లేదని స్పష్టమైన సందేశం ఇచ్చిందని జాన్వీ అన్నారు.



## శ్రీవిష్ణు 'సింగిల్'కి రికార్డు ఓపెనింగ్స్


### తొలి రోజు కలెక్షన్స్ ఎంతంటే?

శ్రీవిష్ణు ఖాతాలో మరో హిట్ పడింది. ఆయన నటించిన తాజా చిత్రం 'చసింగిల్' ఈ శుక్రవారం(మే 9) ప్రేక్షకుల ముందుకు వచ్చి.. హిట్ టాక్‌ని సంపాదించుకుంది. శ్రీవిష్ణు వన్‌లైన్ పంచ్‌లు, వెన్నెల కిశోర్ కామెడీ టైమింగ్ అదిరిపోయిందంటూ సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. ఫస్ట్ షో నుంచే హిట్ టాక్ రావడంతో తొలిరోజు భారీ కలెక్షన్లనే రాబట్టింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.4.15 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. బుక్‌మై షోలో 24 గంటల్లోనే 50.71 వేల టికెట్లు బుక్ అయ్యాయి. హిట్ టాక్ రావడంతో రెండో రోజు కూడా భారీగానే బుకింగ్స్ జరిగాయి. సినిమాకు వచ్చిన టాక్‌ని బట్టి చూస్తే..వీకెండ్‌లో కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ పండితులు అంచనా వేస్తున్నారు. కాగా, ఈ సినిమాకు వచ్చిన లాభాల్లో కొంతభాగం భారత సైనికులకు విరాళంగా ఇస్తామని నిర్మాత అల్లు అరవింద్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక సినిమా విషయానికొస్తే.. ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో శ్రీవిష్ణుకి జోడీగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించగా, వెన్నెల కిశోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు.




## ఆపరేషన్ సిందూర్ సినిమా టైటిల్.. క్షమాపణలు కోరిన దర్శకుడు

పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో దాదాపు వంద మంది ఉగ్రవాదులని మట్టుబెట్టారు. అయితే ఎంతో పవిత్రమైన సిందూరం దూరం చూసిన వారిని వేటాడే మిషన్‌కి "ఆపరేషన్ సిందూర్" అని పెట్టడమే సరైందని ప్రధాని నరేంద్ర మోదీనే సూచించినట్లు తెలుస్తోంది. మన అక్కాచెల్లెమ్మల నుదుటిన సిందూరం తుడిచేసిన ఉగ్రవాదుల గడ్డపై రక్త సిందూరం పారించేందుకే ఈ పేరు పెట్టారు. అయితే దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ పేరుతో సినిమాలు చేసేందుకు బాలీవుడ్ నిర్మాతలు పోటీ పడ్డారు. ఆ టైటిల్ కోసం ఏకంగా 15 స్టూడియోల మధ్య యుద్ధం జరుగున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ పేరు దేశవ్యాప్తంగా భావోద్వేగాన్ని రేకెత్తించగా, సినిమా నిర్మాతలు దీనిని వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. టైటిల్ కోసం పలు నిర్మాణసంస్థలు పోటీ పడుతున్న సమయంలో ఆపరేషన్ సిందూర్ టైటిల్ తో మూవీ అనౌన్స్మెంట్ వచ్చేసింది. అందుకు సంబంధించిన పవర్ ఫుల్ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. ఉత్తమ్ నితిన్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ బ్యానర్ నిర్మిస్తోంది. పోస్టర్ లో ఓ మహిళను చూపించారు. సైనిక యూనిఫామ్ వేసుకుని.. రైఫిల్ పట్టుకుని.. నుదుటున సింధూరం పెట్టుకుని ఆమె కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో ఫైటర్ జెట్స్ తో పాటు యుద్ధభూమిని కళ్లకు కట్టినట్లు చూపించారు. అయితే యుద్ధ వాతావరణం సమయంలో టైటిల్, పోస్టర్ రివీల్ చేయడంతో కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు ఉత్తమ్ మహేశ్వరి క్షమాపణలు తెలియజేశాడు.



# వాణిజ్య సరళితో సిరుల పంట

## సంప్రదాయ సేద్యంతో చిక్కులు


మద్దతు ధరల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం, సంస్థాగత రుణాలందక అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పంటను అయినకాడికి తెగనమ్ముకోవాల్సిన దుస్థితి, మితిమీరుతున్న విపణి శక్తుల ఆగడాలతో అన్నదాతకు సేద్యంలో మిగులుబాటు గగనమవుతోంది. ఈ పరిస్థితుల్లో అన్నదాతలు మార్కెట్ నైపుణ్యాన్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. వాణిజ్య సరళిలో వ్యవసాయాన్ని చేయగలిగితేనే రైతులకు మనుగడ. కొందరికి సేద్యం పండుగలా, మరికొందరికి దండగలా మారడానికి రైతుల అవగాహన లోపం కూడా కారణమే. విపణి పోకడలను గమనిస్తూ వినియోగదారులు ఇష్టపడే ఉత్పత్తులను వారికి కావలసినప్పుడు సరఫరా చేయగలిగితే మంచి ధరలు లభించి సేద్యం లాభసాటి అవుతుంది. వ్యవసాయాన్ని వ్యాపారంగా, ఒక పరిశ్రమగా మార్చుకోవడమే రైతుల ముందున్న పెద్ద సవాలు.

సేద్యానికి చేదోడు వాదోడుగా నిలిచే పాడి, కోళ్ల పెంపకాన్ని వదిలేస్తుండటం, 95 శాతం రైతులు వ్యవసాయాన్ని యాంత్రికంగా మూస పద్ధతిలో చేసుకు పోతుండటం వెనకబాటుకు కారణాలు. ఎప్పుడైతే వైవిధ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నారో అప్పుడే రైతులను నష్టాలు చుట్టుముడుతున్నాయి. చదువుకున్న రైతులు విత్తు నుంచి మార్కెట్ల వరకు తీసుకుంటున్న జాగ్రత్తలు వారికి లాభాలు తెచ్చిపెడుతున్నాయి. వీరి ప్రయత్నాలు మరెందరికో స్ఫూర్తినిస్తున్నాయి. యాప్‌లు అందుబాటులోకి వచ్చాక సాగు కాలంలో ఏ సమస్య తలెత్తినా వెంటనే శాస్త్రవేత్తలను సంప్రదించి నివారించుకుంటున్నారు. విత్తు నుంచి విపణివరకు రైతులు కొత్తగా ఆలోచించగలిగితేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ముఖ్యంగా విత్తన సేకరణ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరం. గ్రామంలోని నేల, నీటి పరిస్థితులకు తగ్గట్టు విత్తనాన్ని ఎంచుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు పరిశోధన సంస్థలు పలు పంటల్లో విడుదల చేస్తున్న కొన్ని విత్తనాలు అనూహ్య ఫలితాలు అందిస్తున్నాయి. వ్యవసాయ పరిశోధన కేంద్రాలు అందించే విత్తనాలు తెచ్చుకుని సాగు చేసి అభ్యుదయ రైతుల్లా మారాలి. ఇలా చేయడం వల్ల ఆ పంట అధిక దిగుబడినిస్తే తదుపరి వారి పంటనంతా విత్తనాల కింద విక్రయించుకుని లాభపడవచ్చు. అప్పుడు మార్కెట్‌ధర కంటే రెట్టింపు ఆదాయం వస్తుంది.

### రుణాలందక ఇబ్బందులు

పంట రుణాలు అందుబాటులో లేకపోవడం రైతులకు పెను సమస్య అవుతోంది. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో వ్యవసాయం నుంచి రైతులు వైదొలగుతున్న కొద్దీ వారి స్థానాన్ని కౌలుదారులు భర్తీ చేస్తున్నారు. వీరికి బ్యాంకులు అప్పులిచ్చే పరిస్థితి లేకపోవడంతో ఎరువుల దుకాణదారులే దిక్కవుతున్నారు. వడ్డీ వ్యాపారులతో పాటు కమిషన్ ఏజెంట్లు, మిల్లర్లు కూడా పంట వచ్చాక తమకే విక్రయించాలనే షరతుపై రుణాలిస్తున్నారు. పంట కోత సమయంలో తక్కువ ధరలున్న సమయాల్లో ఉత్పత్తులను నిల్వ చేయలేక, అప్పులు తీర్చడం కోసం రైతులు అయినకాడికి తెగనమ్మాల్సి వస్తోంది.

ఈ పరిస్థితులకు అతీతంగా కొందరు వ్యవసాయాన్ని వాణిజ్యసరళిలో చేపడుతూ లాభపడుతున్నారు. చదువుకున్న యువకులు కొందరు సేద్యం పట్ల మమకారంతో లక్షల జీతాలు వచ్చే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను వదిలేసి వ్యవసాయం చేస్తున్నారు. వీరంతా నిర్దిష్ట లక్ష్యాలతో సేద్యంలో పెట్టుబడులు పెడుతున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పంటల సాగులో విప్లవాత్మక ఫలితాలు అందుకుంటున్నారు. సూపర్‌మార్కెట్లతో ముందస్తు ఒప్పందాలు కుదుర్చుకుని వ్యవసాయోత్పత్తులను వాళ్ల ప్రమాణాలకు తగ్గట్లు పండిస్తున్నారు. మరికొందరు అంకుర పరిశ్రమలు స్థాపించి సేద్యంలో సాంకేతికత వినియోగంతో దిగుబడులు పెంచే కృషికి, విపత్తులు తగ్గించే ప్రయత్నాలకు చేయూతను అందిస్తున్నారు.



నేటికీ 98 శాతం రైతులు పంటను విక్రయించుకునే క్రమంలోనే దెబ్బతింటున్నారు. అన్ని రకాల పంటల్లో విపణి శక్తుల మోసాలు రైతుల శ్రమను హరిస్తున్నాయి. వాణిజ్య పంటలతో పాటు పండ్లు, కాయగూరలను రైతులు మార్కెట్లో గంపగుత్తగా విక్రయిస్తున్నారు. దళారుల సిండికేట్ రాజకీయాల కారణంగా రైతుకు తక్కువ ధరలు దక్కుతున్నాయి. ఆరుగాలం కష్టాన్ని దళారులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు దోచుకుంటుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి రైతులది. వారు కాస్త తెలివితేటలను ప్రదర్శిస్తే మంచి ధరలు అందుతాయి. వారూ వ్యాపారుల్లా ఆలోచించగలగాలి. మార్కెట్ నైపుణ్యాన్ని ఉపయోగిస్తే తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించేలా చూడవచ్చు. ఇందుకు పంటను మార్కెట్‌కు తరలించే ముందు రైతులు కొద్దిగా శ్రద్ధ చూపి గ్రేడింగ్ చేసుకోగలిగితే మంచి ధరలు అందే అవకాశముంది. మామిడి, దానిమ్మ, అరటి, జామ, బంగాళ దుంపలను సైజుల వారీగా విభజించి సూపర్ మార్కెట్లకు తరలిస్తే మంచి ధరలు అందుతాయి. గిరాకీ అధికంగా ఉండే సందర్భాల్లో ఉత్పత్తిని మార్కెట్లోకి ప్రవేశపెట్టాలి. ఇందుకు పంట విత్తే సమయాన్ని ముందుకు లేదా వెనక్కు మార్చుకునే అవకాశాలను పరిశీలించాలి. నీరు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో ఈ తరహా ప్రయోగాలు కలిసివస్తాయి. ఉత్పత్తిని విక్రయించుకునే క్రమంలో రైతులు మార్కెట్ మెలకువల్ని నేర్చుకోవాలి. ఇలాంటి నైపుణ్యాన్ని అలవరచుకుంటేనే రైతు మార్కెట్లో నిలవగలుగుతాడు. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడు డ్రాగన్‌ఫ్రూట్ సాగులో చేసిన ప్రయోగాలు అతని ఉత్పత్తికి చక్కని గిరాకీని తెచ్చిపెట్టాయి. సాధారణంగా మొక్కలు నాటిన రెండు మూడేళ్లకు కాపు వచ్చే డ్రాగన్‌ఫ్రూట్‌కు రాత్రిళ్లు విద్యుత్ దీపాల ద్వారా కాంతిని అందించి ఆఫ్‌సీజన్‌లోనూ పూత వచ్చేలా చేయడంతో కేవలం ఎనిమిది నెలల్లోనే పంట చేతికొచ్చింది.

మంచి మార్కెట్ ఉన్న పంటల్ని మాత్రమే రైతు సాగు చేయాలి. అంతే తప్ప ఫలానా పంట సిరులు కురిపిస్తుందనే ఆశతో వేలంవెర్రిగా, మార్కెట్లో ఎవరు కొంటారో తెలియకుండా కొత్త పంటలు సాగు చేస్తే పుట్టి మునుగుతుంది. ఇలా కొత్త రకాల పంటలంటూ విత్తనాలు, మొక్కల్ని అమ్మేసుకుని తాము లాభపడి, పంట విక్రయానికొచ్చే సరికి జెండా ఎత్తేసే సంస్థలెన్నో ఉన్నాయి. రైతులు ఇలాంటి విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఊరంతా ఒకే పంట పండిస్తే అమ్ముకోవడం కష్టమవుతుంది. రైతులు ఏ పంటలు వేస్తే ధరలు గిట్టుబాటు అవుతాయనే సూచనలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిద్రలో జోగుతోంది. తెలంగాణ ప్రభుత్వం పంట కాలనీల పేరుతో ఇటీవల దీనిపై విస్తృత అధ్యయనం చేయించింది. మండలాల వారీగా సాగు చేయదగ్గ పంటలను వాటి ధరలను పరిశీలించి ఎక్కువ గిరాకీ ఉన్న పంటలను రైతులతో సాగు చేయించడం ద్వారా లాభసాటి ధరలు అందేలా చేయడం దీని ఉద్దేశం.

### పంట గిరాకీపై పరిశీలన

రైతు దగ్గర పంట ఉన్నంత కాలం రాని ధరలు, విక్రయించుకోగానే వాటికి రెక్కలొస్తున్నాయి. ఉత్పత్తికి ధర లేనప్పుడు పంటను నిల్వ చేయడం మేలైన ప్రక్రియే. సాధారణంగా ఉత్పత్తి పెరిగినప్పుడు ధర తగ్గుతుందన్నది ఆర్థిక సూత్రం. ఇది పలు సందర్భాల్లో నిజమే కావచ్చు. కానీ వ్యాపారులు చేస్తున్న మాయాజాలంలో ఆర్థిక సూత్రాలు పనిచేయడం అటుంచి ఎప్పుడు ఏ పంటకు ధర పెరుగుతుందో, ఏ ఉత్పత్తుల ధరలు పతనమవుతాయో అంతుపట్టడం లేదు. కిలో ఉల్లి రూ. 15 పలుకుతున్న తరుణంలో కర్నూలు హైదరాబాద్, మహారాష్ట్రలోని మార్కెట్లలో రైతుకు కిలోకు రూపాయి మాత్రమే దక్కుతున్న సందర్భాలు ఉన్నాయి. ఉల్లి మాత్రమే కాకుండా ఇతర పంటల విషయంలోనూ కాస్త జాగ్రత్త వహించి నిల్వ చేసుకోగలిగితే తరవాత ధరలు పెరిగినప్పుడు లాభం పొందవచ్చు.


పంటలకు తగ్గ నిల్వ సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ఏ పంటకు మార్కెట్లో గిరాకీ ఉంది, ఏయే సమయాల్లో ఉత్పత్తిని మార్కెట్లకు తీసుకొస్తే మంచి ధరలు దక్కుతున్నాయనే అంశాలపై పరిశీలన అవసరం. దీనివల్ల రైతు తన పంట కాలాన్ని కాస్త అటు ఇటు మార్చుకుంటూ మంచి ధరలు లభించేలా చూసుకోవచ్చు. ఇతర మార్కెట్లలో ధరల పరిశీలన చేసి రవాణా ఖర్చులు పోను గిట్టుబాటు అవుతుందని భావిస్తే– ధర బాగుండే సమీప మార్కెట్లకు ఉత్పత్తిని తరలించి లాభపడవచ్చు.

### మార్కెట్ గమనం ముఖ్యం

దేశంలో అధిక భాగం వ్యవసాయం సంప్రదాయ పద్ధతుల్లోనే కొనసాగుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో అంతా విపణి ఆధారిత వ్యవసాయమే వాణిజ్య సరళిలో సాగుతోంది. మార్కెట్‌ను బట్టి పండించే పంటను ముందుగానే నిర్ణయించే ఈ విధానంలో రైతుకు కొన్ని రక్షణలు లభిస్తాయి. పలు దేశాల్లో వినియోగదారులు ఎటువంటి ఉత్పత్తులు కోరుకుంటున్నారో రైతులు తెలుసుకుంటారు. గిరాకీ ఉన్న పంటను ఎంపిక చేసుకుని ఎంత డిమాండ్ ఉన్నదో తెలుసుకుని దానికి ఉత్పత్తి విలువ కూడా జోడించి సూపర్ మార్కెట్లకు అందిస్తుంటారు. దీనివల్ల వేసిన పంటను ఎక్కడ అమ్ముకోవాలి అనే బెంగ ఉండదు. ముందే నిర్ణయించుకున్న ప్రకారం రైతుకు ధరలు అందుతాయి. ఫలితంగా సేద్యం లాభసాటి అవుతుంది. ఇటువంటి విధానాలను తెలుగు రాష్ట్రాల్లోనూ అమలు చేయగలిగితే ధరల సమస్య ఉత్పన్నం కాదు. రైతులు మార్కెట్‌ను గమనిస్తూ ఏయే పంటలకు ఏయే కాలాల్లో గిరాకీ ఉంటుందో తెలుసుకోవాలి. ధరలు ఎప్పుడు ఎలా పెరుగుతున్నాయి, తగ్గుతున్నాయనే అంశాలను రైతులు విశ్లేషించుకోవాలి. ఇటువంటి నైపుణ్యాలను అలవరచుకోగలిగితే లాభసాటి సేద్యానికి మార్గం సుగమమవుతుంది!



## ప్రాణయోగం



ఆధ్యాత్మిక జీవితంలో యోగానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. మరే ఇతర ధర్మాల్లో యోగం గురించిన ప్రస్తావన కనిపించదు. భారతీయ ప్రత్యేకతల్లో 'యోగం' ఒకటి.

'యోగం' అనే పదప్రయోగం పలు విధాలుగా ఉంటుంది. దుర్వినియోగం, సద్వినియోగం. అయితే ఇందులో వినియోగం ఉంది కానీ యోగంలేదు. ఎవరికన్నా బాగా కలిసివస్తే 'యోగం' బావుందంటారు. అది శుభయోగం.

ఇవేవీ ఆధ్యాత్మికతకు సంబంధించినవి కావు. మహర్షులందరూ యోగ విద్యలో ప్రవీణులే. ఆదిశేషుడి అపరావతారమని చెప్పే పతంజలి మహర్షి యోగసూత్రాలు ప్రవచించాడు. అవి ఆయన పేరుమీద ప్రసిద్ధిచెందాయి. వాడుకలో పతంజలి యోగ సూత్రాలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంది.

భగవద్గీతలో 'యోగి' ప్రసక్తి ఉంది. అందులోని అధ్యాయాలన్నీ యోగపాఠాలే. వాటిని నియమనిష్ఠలతో ఆచరణగా మార్చుకోగలిగినవారే యోగులు.

తాను, యోగి వేరు కాదంటాడు శ్రీకృష్ణపరమాత్మ. ఎవరు అసలైన యోగిగా జీవిస్తారో, వారిలో అంతర్యామి దేదీప్యమానంగా వెలిగిపోతుంటాడు. అందుకే వాల్మీకి వంటి మహర్షులను 'భగవాన్' అని సంబోధించేవారు. అంటే, సాక్షాత్తు దైవ స్వరూపులే. రమణ మహర్షిని 'భగవాన్' అనడం మనకు తెలుసు. ఆ స్థాయికి చేరుకునేందుకు ఎన్ని కఠినమైన పరీక్షలు ఎదుర్కొన్నారో ఆయన జీవిత చరిత్ర చెబుతుంది.

దేశభాషల ఆడంబరాలతో ప్రజలను వంచించే కుహనా స్వాములకు, కేవలం కౌపీనంతో జీవితకాలాన్ని గడిపి, ఎందరికో ఆత్మగురువు అయిన శ్రీరమణులకు పోలికే లేదు.

యోగం అంటే ఆసనాలు కాదు. ప్రాణాయామం మాత్రమే కాదు. అలాగే వివిధ ముద్రలు, జపతపాలు కావు. యోగం ఒక ప్రత్యేక జీవన విధానం. ఒక ఆధ్యాత్మిక క్రమశిక్షణ. అంతర్యామికై వెతుకులాట. దేహభ్రమలకు ప్రాపంచిక సుఖదుఃఖాలకు అతీతమైన స్థితి.

మనిషిలో కూర్చున్న కోతి– మనసు!

త్యాగరాజు అందుకే దీన్ని మానస వనచరమని అభివర్ణించాడు. చంచల మానస వనచరాన్ని అచంచల స్థితికి తీసుకువెళ్లడమే యోగ ప్రక్రియ ప్రధానలక్ష్యం. మనసు నిశ్చలతే కాదు, పవిత్రతనూ సంతరించుకోవాలి. అప్పుడు మనసే మానస సరోవరమవుతుంది. ప్రశాంతతకు, పవిత్రతకు మారుపేరవుతుంది. చిత్తవృత్తులన్నీ శాంతించి మనసు సులభంగా అంతర్ముఖమవుతుంది.

మనో నిగ్రహమే యోగానికి పునాది.

అప్పుడు పంచప్రాణాలు మనసు అధీనంలో ఉంటాయి. అంటే మృత్యువు మన అధీనంలో ఉన్నట్లే. హిమాలయాల్లో నివసించే యోగుల్లో దీర్ఘజీవులు చాలామంది ఉన్నారంటారు. ప్రాణమంటే మనిషికి అత్యంతప్రీతి. దాన్ని నిలబెట్టుకునేందుకు పడరాని పాట్లెన్నో పడతాడు. ప్రాణంమీదనే దేహం ఆధారపడి ఉంటుంది. ఆ దేహరక్షణే ప్రాణ సమంగా భావిస్తాడు మనిషి.

దేహం ఎంత అందంగా, దృఢంగా ఉన్నా, ప్రాణం ఉన్నంతవరకే దానికి గుర్తింపు. లేకపోతే 'పార్థివదేహం'గా మారిపోతుంది. ప్రాణ రక్షణలో ప్రాణాయామానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. మనిషి ఆయుష్షు శ్వాసల సంఖ్యగా నిర్ణయించి ఉంటుందని చెబుతారు. ప్రాణాయామంలో శ్వాసల నియంత్రణ కీలకం. దాన్ని సొంతం చేసుకోగలిగితే శ్వాసల సంఖ్య తగ్గిపోతుంది. అంటే ఆయువు పెరుగుతుంది. నిదానంగా శ్వాసపీల్చేవారు సాధారణంగా సత్వగుణం కలవారై ఉంటారు. రజో, తమో గుణాలవారు స్వభావరీత్యా ఆవేశకావేషాలు కలవారు కనుక వేగంగా శ్వాసక్రియ జరుపుతారు. అది ఆయువును తగ్గిస్తుంది.

ప్రాణ రక్షణకేగాక పరమాత్మతో అనుబంధానికీ యోగం అవసరం. పరమాత్మను మనప్రాణంకన్నా అధికంగా ఆరాధిస్తే అదే 'ప్రాణయోగ'మవుతుంది.

# ఉచితానుచితాలు తెలియాలి!

## తాయిలాలతో ఆర్థిక వ్యవస్థకు చేటు

దేశవ్యాప్తంగా రాజకీయ పక్షాలు అరచేతిలో స్వర్గం చూపిస్తూ ఓటర్లను బుట్టలో వేసుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. అనేక పథకాల పేరిట వివిధ వర్గాలకు తాయిలాలు ప్రకటిస్తున్నాయి. దాదాపు అన్ని పార్టీలూ అదే బాటలో నడుస్తున్నాయి. పేదలను అన్ని విధాలుగా ఆదుకొని, వారిని స్వావలంబన బాట పట్టించడమే సంక్షేమ రాజ్య భావన అన్న విషయంలో అనుమానం లేదు. అయితే అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాలుగా సాగాల్సిన తరుణంలో అందరికీ అన్నీ ఉచితంగా అమర్చి పెట్టడం ఎంతవరకు ఆచరణ సాధ్యం, దేశాభివృద్ధికి ఏమేరకు ఉపయుక్తకరం అన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రకృతి విపత్తులు విరుచుకుపడి కకావికలమైన ప్రజా సమూహానికో, అంగ వైకల్యంవల్ల నిస్సహాయ స్థితిలో ఉన్నవారికో ఉదారంగా, ఉచితంగా ఎంత సాయం చేసినా తప్పులేదు. అలా కాకుండా సమాజంలోని ఏ వర్గాన్నీ వదలకుండా ప్రతి ఒక్కరికీ 'ఉచితాన్ని' అలవాటు చేస్తే దానివల్ల దేశ ఉత్పాదకత తగ్గిపోయే ప్రమాదం ఉంది. అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణ, అంతూపొంతూ లేని అవినీతి, అపరిమిత జనాకర్షక పథకాల బారినపడి వెనెజువెలా నేడు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఫలితంగా ఆ దేశం నుంచి దాదాపు 34 లక్షల (దేశ జనాభాలో సుమారు పదింట ఒకవంతు) మంది ఇతర దేశాలకు వలసపోయారు. ఈ తరహా అవ్యవస్థ ఏ దేశానికీ మంచిది కాదు. ఉచితానుచితాలు మరచి జనాకర్షక పథకాల యావలో పడితే దేశ ఆర్థికమే మొత్తానికి పుట్టిమునిగే ప్రమాదాన్ని వెనెజువెలా ఉదాహరణ సూచిస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా మనుషుల సగటు జీవన కాల పరిమితి క్రమంగా పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో వృద్ధాప్య పింఛన్లు అందుకునే అర్హత వయసును తగ్గించడం తిరోగమన చర్యే అవుతుంది. మరోవంక ఉపాధి సమస్యను పరిష్కరించి, యువతను జీవితంలో నిలదొక్కుకొనేలా చేయడానికి బదులు నిరుద్యోగ భృతిని ఇస్తామనడమన్నది నిర్మాణాత్మక పరిష్కారం కాదు. చదువులు ముగించుకొని ఇప్పుడిప్పుడే ఉపాధి అన్వేషణలో పడుతున్న కొత్తతరం యువతకు ఈ ధోరణి సరైన సంకేతాలు పంపదు. పేదరికం ప్రపంచ శాంతికి పెనుముప్పుగా పరిణమించిన మాట కొట్టిపారేయలేనిది. అయితే పేదరిక నిర్మూలనకు ఉచిత పథకాలు మాత్రం మార్గం కాదు. భిన్నవర్గాలు, ప్రాంతాలున్న వైవిధ్యభరిత భారతావనిలో సంపదను సృష్టించకుండా, ప్రజలను స్వావలంబనకు చేరువ చేయకుండా– ఉచిత పథకాలు ప్రకటిస్తూ పోవడం సరైన పద్ధతి కాదు.

ఉచిత పథకాలు ప్రజలకు తాత్కాలిక ఊరట కలిగిస్తాయనడంలో సందేహం లేదు. అయితే దానివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలంలో గతి తప్పుతుంది. చైనా జనాభా 142 కోట్లు, కాగా భారత్ జనసంఖ్య దాదాపు 135 కోట్లు. అయితే చైనా విదేశ మారక నిల్వలు (3210 బిలియన్ డాలర్లు)– భారత్‌తో పోలిస్తే (4.03 బిలియన్ డాలర్లు) ఎనిమిది రెట్లు ఎక్కువగా ఉండటం గమనించాల్సిన విషయం. జనాకర్షక పథకాల ఉచ్చులో పడకుండా, కట్టుదిట్టమైన ఆర్థిక విధానాలతో 'బీజింగ్' అమలు



చేస్తున్న కార్యక్రమాలే ఆ దేశాన్ని ప్రపంచంలో దుర్భేద్య శక్తిగా తీర్చిదిద్దాయి. భారత్ పాలకుల్లోనూ ఆ తరహా ప్రాప్తకాలజ్ఞత మొగ్గతొడగాలి. అన్ని స్థాయుల్లోనూ ఆర్థిక క్రమశిక్షణను అమలు చేయాల్సిన అవసరాన్ని ఉద్బోధిస్తున్న పరిణామమిది.

సంక్షేమ కార్యక్రమాల ప్రాతిపదికలను పునఃనిర్వచించుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపుగా దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. జాతి జనుల ఆకలి తీర్చే అన్నదాతలను మౌలిక సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వాలు శ్రద్ధపెట్టాలి. అందుకోసం రైతన్నలకు బహుళకోణాల్లో అక్కరకొచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఒక కార్యక్రమానికి రూపకల్పన చేయవచ్చు. పండించిన పంటకు గిట్టుబాట ధర చేతికందక అన్నదాతలు విలవిలలాడుతున్నారు. గిట్టుబాటు ధరకు సంబంధించి గట్టి హామీనివ్వడం ప్రభుత్వాల ప్రాథమిక విధి. ఈ సమస్య పరిష్కారం దిశగా ఇప్పటికే దశాబ్దాల కృషి సాగిస్తున్న మేధావులు, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో రైతుల కోసం ఒక ఆచరణాత్మక విధానానికి రూపకల్పన చేయాలి.

ప్రాథమిక, మాధ్యమిక స్థాయి విద్యను ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉచితంగా అందించాలి. వృత్తి, ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో ఫీజుల పరంగా రాయితీ ఇస్తూ అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. ఆ రకంగా 'మేధో వలస'లకు అడ్డుకట్టవేయాలి. కొత్త ఆలోచనలు, నవకల్పనలను పరీక్షించుకునే వేదికలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేయాలి. సృజనాత్మక ఆలోచనలతో అక్కడికి వెళ్ళే ప్రతి విద్యార్థీ సరికొత్త మేధతో బయటికొచ్చే ఆచరణాత్మక వేదికలుగా వాటిని మలచాలి. మధ్య, చిన్నతరహా పరిశ్రమలకు విస్తృత ప్రోత్సాహం కల్పించాలి. ఏక గవాక్ష అనుమతి విధానం ద్వారా ఈ పరిశ్రమలకు సరికొత్త ఊపిరిపొయ్యాలి. దేశంలోని పౌరులందరికీ వైద్య ఆరోగ్య సదుపాయాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలి. అందుకోసం దేశంలో ఆరోగ్య రంగాన్ని దాదాపుగా ప్రభుత్వ అజమయిషీలోనే ఉంచాలి. ఈ క్రమంలో ప్రైవేటు ఆరోగ్య వ్యవస్థలను కొన్ని పరిమితులతో సంపన్న వర్గాలకు అందుబాటులో ఉంచవచ్చు. విద్య, ఆరోగ్య అవసరాలను ప్రభుత్వం సంపూర్ణంగా నెరవేర్చగలిగితే దేశం సహజంగానే అభివృద్ధి బాట పడుతుంది. చక్కటి విజ్ఞానం, సంపూర్ణ ఆరోగ్యంతో కళకళలాడే మానవవనరులు ఏ దేశానికైనా తరగని సిరులు! ప్రజల విద్యాభివృద్ధి, వారి ఆరోగ్య పరిరక్షణపై పూర్తి శ్రద్ధపెడితే– మరే రకమైన తాయిలాలతోనూ అవసరం లేకుండానే అద్భుతమైన అభివృద్ధి కళ్లముందు సాక్షాత్కరిస్తుందనడంలో సందేహం లేదు!

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.